# నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | బుధవారం | 18-09-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 205 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## ఢిల్లీ రాజకీయాల్లో పరిచయం అక్కర్లేని పేరు

న్యూఢిల్లీ,సెప్టెంబర్17నిజం చెపుతాం
ఆతిశీ మార్లీనా సింగ్..పేరు ఢిల్లీ రాజకీయాల్లో పెద్దగా పరిచయం అక్కర్లేదు. కేజీవ్రాల్ తర్వాత పార్టీలోని ఉద్దండులను పక్కనపెట్టి మరీ ముఖ్యమంత్రి పీఠాన్ని కట్టబెట్టింది.

## రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా రాణి కుముదిని

హైదరాబాద్,సెప్టెంబర్17( నిజం చెపుతాం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాణి కుముదిని నియమితులయ్యారు. ప్రస్తుత కమిషనర్ పార్థసారధి పదవీకాలం ఈ నెల ఎనిమిదో తేదీతో ముగియడంతో ఆయన స్థానంలో రాణి కుముదిని నియమిస్తూ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆదేశాలు జారీ చేశారు.

# ఢిల్లీ పెద్దల మెప్పుకోసమే రాజీవ్ విగ్రహావిష్కరణ

- చేతనైతే ఇచ్చిన హామీలు అమలు చేయండి
- రైతుబంధు వెంటనే ఇచ్చి నిజాయితీ చూపండి
- తెలంగాణ భవన్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ
- తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన కెటిఆర్



హైదరాబాద్,సెప్టెంబర్17నిజం చెపుతాం
ఢిల్లీ పెద్దల మెప్పు కోసమే సచివాలయం ఎదుట దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని స్థాపించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. మంగళవారం నాడు తెలంగాణ భవన్‌లో జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను మాజీ మంత్రి ఆవిష్కరించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. గతంలో సోనియాగాంధీని బలిదేవత అని, రాహుల్ గాంధీని ముద్దపప్పు అని తిట్టారని.. ఇప్పుడు వాటిని కవర్ చేసుకోవడానికి రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజీవ్ గాంధీ కంప్యూటర్ కనిపెట్టాడని రేవంత్ రెడ్డి చెప్తున్నారని... కంప్యూటర్ కనిపెట్టిన ఛార్లెస్ బాబేజ్ ఆత్మ ఎక్కడున్నా బాధపడుతుందంటూ ఎద్దేవా చేశారు. మీకు చేతనైతే హామీలు అమలు చేయండి.. 420 అడ్డగోలు హామీలు అమలు చేయండి. చేతనైతే రైతుబంధు ఇవ్వండి వానాకాలంకు 14 రోజులే మిగిలింది. చేతనైతే కరెంటు సరిగా ఇవ్వండి. చేతనైతే పింఛన్లు, మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి. రేవంత్ రెడ్డి చేతనైతే మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చండి అంటూ హితవుపలికారు. పోలీస్ బండ్లల్లో డీజిల్ పోయ డానికి నిధులు ఇవ్వడంలేదని విమర్శించారు. రామగుండంలో రూ.2 కోట్లు డీజిల్ బిల్లులు పెండింగ్ ఉన్నాయన్నారు.



# అక్టోబర్1 నుంచి కొత్త మద్యం పాలసీ

- కొత్త మద్య విధానంపై కమిటీ కసరత్తు
- వివిధ రాష్ట్రాల పాలసీల వివరాలు సేకరణ
- సిఎంతో చర్చించిన కేబినేట్ కమిటీ
- గతంలో జె బ్రాండ్‌తో రాష్ట్ర ఆదాయం దోపిడీ
- నేడు కేబినేట్ ముందుకు మద్యం విధానం
- వివరాలు వెల్లడించిన మంత్రుల కమిటీ

అమరావతి,సెప్టెంబర్17(( నిజం చెపుతాం
ఆంధ్రప్రదేశ్‌లో అక్టోబర్ 1 నుంచి ఏపీలో కొత్త మద్యం విధానం అమల్లోకి రానుంది. కొత్త మద్యం విధానంపై కీలక విషయాలను మంత్రివర్గ ఉపసంఘం మీడియా సమావేశంలో వెల్లడించింది. కేబినెట్ సబ్ కమిటీలో సభ్యులైన మంత్రులు కొల్లురవీంద్ర, నాదెండ్ల మనోహర్ ,సత్య కుమార్, కొండపల్లి శ్రీనివాస్‌లు సంయుక్త మీడియా సమావేశంలో మాట్లాడారు. 6 రాష్ట్రాల్లో మద్యం అమ్మకాలను పరిశీలించామని వారు తెలిపారు. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులు కేటాయిస్తామన్నారు. కొత్త మద్యం పాలసీని బినెట్ ముందుపెడతామన్నారు. గత ప్రభుత్వంలో మద్యం ధరలను విపరీతంగా పెంచారని విమర్శించారు. మద్యం రేట్ పెరగడంతో పేదలు గంజాయికి అలవాటుపడ్డారన్నారు. తక్కువ ధరకే నాణ్యమైన మద్యం ఇస్తామని మంత్రివర్గ ఉపసంఘం పేర్కొంది.ఏపీలో మద్యం విధానం పై ఏర్పాటైన సబ్ కమిటీ అయిదుగురు మంత్రులతో సీఎం ఏర్పాటు చేశారని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# నియంత పాలనలో మగ్గిన తెలంగాణ

- పదేళ్ల నియంతృత్వ సంకెళ్లు తెంచాం
- మాది ఫామ్‌హౌజ్ పాలన కాదు
- ప్రజాపాలనోత్సవంలో సిఎం రేవంతరెడ్డి
- అమరుల స్థూపం వద్ద నివాళి..
- పరేడ్ గ్రౌండ్స్‌లో జెండా ఆవిష్కరణ



హైదరాబాద్,సెప్టెంబర్17( నిజం చెపుతాం
గడిచిన పదేళ్ల నియంత పాలనలో తెలంగాణ మగ్గిపోయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ అస్థిత్వం అంటే.. కుటుంబ పాలన కాదన్న రేవంత్ రెడ్డి, తెలంగాణలో పాలన బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. కాలు కదపకుండా ఇంట్లో సేదదీరడానికి తాను ఫాంహౌస్ సీఎంను కాదు.. పనిచేసే ముఖ్యమంత్రిని అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఐక్యత, సమైక్యతను దెబ్బతీసేందుకు కొంతమంది ప్రయత్నం చేస్తున్నారని విరుచుకుపడ్డారు. లోతైన ఆలోచన చేసి సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా జరపాలని నిర్వహించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందులో రాజకీయం లేదని, ఇందులో రాజకీయ ప్రయోజన కోణంలో సెప్టెంబర్ 17ను చూడటం అవివేకమవుతుందని తెలిపారు. ఇక తన ఢిల్లీ పర్యటనపై విమర్శలు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. తన స్వార్థం కోసమో, వ్యక్తిగత పనుల కోసమో ఢిల్లీ వెళ్లడం లేదని తెలిపారు. తెలంగాణ హక్కుల సాధన కోసం ఎన్నిసార్లయినా ఢిల్లీ వెళ్తానని రేవంత్ ప్రకటించారు. ఢిల్లీ భారతదేశంలోనే ఉందని, మరో దేశంలో లేదన్నారు. కేంద్రం నుంచి రావలసిన ప్రతి పైసా తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తూనే ఉంటానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన ప్రజాపాలనదిన వేడుకల్లో సీఎం రేవంత్ పాల్గొన్నారు. అక్షరవీరులు ఒకవైపు, సాయుధ యోధులు మరో వైపు సాగించిన పోరాటంలో 76 ఏళ్ల క్రితం హైదరాబాద్ రాజ్యం స్వేచ్ఛ పొందిందని సీఎం రేవంత్ గుర్తు చేసుకున్నారు. ఒక ప్రాంతానికో.. ఒక కులానికో, ఒక మతానికో వ్యతిరేకంగా జరిగిన పోరాటం కాదన్న సీఎం.. సెప్టెంబర్ 17 ను కొంతమంది వివాదాస్పదం చేస్తున్నారన్నారు. లేక్‌సిటీగా ఉన్న హైదరాబాద్ ఫ్లడ్ సిటీగా దిగజారడానికి గత పాలకుల నిర్లక్ష్యమే కారణమని సీఎం రేవంత్ ఆరోపించారు. కేరళలాంటి దుస్థితి హైదరాబాద్‌కు రాకుండా చూసేందుకు హైడ్రా ఏర్పాటు చేశామని ప్రకటించారు.

# గంగమ్మ ఒడిలోకి మహాగణపతి



- కన్నుల పండువగా గణేశ్ నిమజ్జనం
- భక్తుల కోలాహలంతో సందడిగా సాగరతీరం
- భారీగా తరలివచ్చి నిమజ్జనాన్ని వీక్షించిన జనం
- పోలీసుల ప్రత్యేక చర్యలతో సమయానికే నిమజ్జనోత్సవం



హైదరాబాద్,సెప్టెంబర్17(( నిజం చెపుతాం
కోలాటాలు..భజనలు..తీన్మార్ స్టెప్పులు.. భాజాభజంత్రీలు...గణపతి బొప్పా మోరియా అంటూ భక్తుల నినాదాల మధ్యగణెళిశ్ నిమజ్జనం సందడిగా సాగింది. హుస్సేన్ సాగర్ పరిసరాలు పులకించాయి. ప్రజలు తండోపతండాలుగా తరలి వచ్చి వేడుకలను ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ క్రమంలో అనుకున్న సమయానికే ఖైరతాబాద్ మహా గణెళిశుడి విగ్రహ నిమజ్జనం అంగరంగా వైభవంగా జరిగింది. జయజయధ్వానాల మధ్య అంతిమ పూజలు అందుకున్న ఖైరతాబాద్ మహా గణనాథుడు గంగమ్మ ఒడికి చేరాడు. ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం మంగళవారం ఒంటిగంటన్నరకు పూర్తయ్యింది. ట్యాంకుబండ్‌పై నాలుగో నెంబర్ క్రేన్ ద్వారా బడా గణపతిని హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేశారు. ఖైరతాబాద్ మహా గణపతి కోసం హైదరాబాద్ నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. హుస్సేన్ సాగర్ పరిసర ప్రాంతాలు గణపతి బప్పా మోరియా నినాదాలతో హోరెత్తాయి. మహా గణపతి నిమజ్జనాన్ని చూసి భక్తులు పులకించిపోయారు. ఖైరతాబాద్ గణపతి నిమజ్జనం వేడుకలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పాల్గొన్నారు. బడా గణపతికి భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిమజ్జనం పూర్తి చేశారు.మంగళవారం ఉదయం నుంచి ఖైరతాబాద్ గణెళిషుడి శోభాయాత్ర అట్టహాసంగా, కన్నుల పండుగలా జరిగింది. గత సంవత్సరం నుంచి ఖైరతా బాద్ నిమజ్జన కార్యక్రమం ముందుగానే జరుపుతున్నారు. ఖైరతాబాద్ బాద్ నుంచి ఉదయం 7 గంటలకు ప్రారంభమైన సప్తముఖ మహాగణపతి శోభాయాత్ర ప్రారంభమైంది. టెలిఫోన్ భవన్, సెక్రటేరియట్, ఎన్టీఆర్ మార్గ్ మీదుగా ట్యాంక్‌బండ్ చేరుకున్నాడు. అనంతరం వెల్డింగ్ పనులు పూర్తయిన తర్వాత.. మహాగణపతికి నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేశారు. నాలుగో నంబర్ క్రేన్ వద్ద లంబోధరుడిని నిమజ్జనం చేశారు. మహాగణపతి నిమజ్జనాన్ని తిలకించేందుకు భారీగా భక్తులు తరలివచ్చారు. దీంతో ట్యాంక్‌బండ్ జనసంద్రంగా మారిపోయింది. భాగ్యనగరమే కాదు దేశవ్యాప్తంగా ఖైరతాబాద్ గణెళిషుడికి ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నది. ఉత్సవాలను ప్రారంభించి 70 ఏండ్లు పూర్తయిన సందర్భంగా ఈసారి రికార్డు స్థాయిలో 70 అడుగుల ఎత్తయిన విగ్రహాన్ని ప్రతిష్టించారు. శిల్పి చిన్నస్వామి రాజేందర్ ఆధ్వర్యంలో లంబోధరుడుని రూపొందించారు. 200 మంది కార్మికులు ఒకటిన్నర రోజులు శ్రమించి గణెళిషుడిని అలంకరించారు. 11రోజులపాటు మహాగణపతిని లక్షలాది మంది భక్తులు, సందర్శకులు దర్శించుకున్నారు. ఈసారి రూ.కోటి 10 లక్షల ఆదాయం సమకూరిందని నిర్వాహకులు వెల్లడించారు. హుండీ ద్వారా రూ.70 లక్షలు రాగా, ప్రకటనలు, హోర్డింగుల ద్వారా మరో రూ.40 లక్షలు సమకూరాయి. గణెళిష్ నిమజ్జనంలో పాల్గొన్న తొలి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి నిలిచారు. పబ్లిక్ గా÷-డ్గ÷న్స్‌లో జరిగిన ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రేవంత్ రెడ్డి.. అటు నుంచి నేరుగా ట్యాంక్‌బండ్ ఎన్టీఆర్ మార్గ్‌కు చేరుకున్నారు. మహాగణపతి నిమజ్జనం జరిగే క్రేన్ నంబర్ 4 వద్ద పరిశీలన జరిపారు. అక్కడి నుంచే హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జన కార్యక్రమాలను వీక్షించారు. ఇక ఉదయం నుంచే పలు ప్రాంతాల నుండి గణెళిశ్ విగ్రహాలు ట్యాంక్‌బండ్‌కు చేరుకున్నాయి. భక్తుల జయ జయ ధ్వానాల మధ్య గౌరీపుత్రుని తనయుడు గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. సూపర్ క్రేన్ ద్వారా 70 అడుగుల మహాశక్తి గణపతిని నిమజ్జనం చేశారు. అంతకుముందు ఉత్సవ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

# లడ్డూ కోటికి పైగా..

- బాలపూర్‌ను మించిన రిచ్‌మండ్ విల్లా
- కోటి రూపాయలకు పైగా లడ్డూ వేలం
- బాలాపూర్ లడ్డూ రికార్డు..అత్యధికంగా 30లక్షల ఒకవేయికి వేలం
- పోటీపడి దక్కించుకున్న బిజెపి నేత కొలను శంకర్ రెడ్డి



నిజం చెపుతాం.. గణేష్ ఉత్సవాలు దేశవ్యాప్తంగా ఎంతో వైభవంగా జరుగుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో వేడుకలు జరిగే తీరు మాత్రం చాలా ప్రత్యేకం ఇక్కడ విగ్రహాల ఏర్పాటు నుంచి నిమజ్జనం, లడ్డూ వేలం ఇలా ప్రతి ఒక్క ఘట్టానికి ఎంతో ప్రాముఖ్యత ఉంటుంది. అందుకే దేశవ్యాప్తంగా ఎన్నెన్ని విగ్రహాలు పెడుతున్నా... అందరి చూపు తెలుగు రాష్ట్రాల వైపు ఉంటుంది. వైవిధ్యమైన విగ్రహాలు ఏర్పాటులోనే కాకుండా లడ్డూ వేలం పాటలో కూడా సరికొత్త రికార్డులు సృష్టిస్తూ టాక్‌ఆఫ్‌ది కంట్రీగా నిలుస్తున్నాయి. అలాంటి వాటిలో టాప్ ప్లేస్‌లోనే నిలిచటింది కీర్తి రిచ్‌మండ్ విల్లాస్ గణెళిషుడు. హైదరాబాద్‌లోని బండ్లగూడ జాగీర్‌లో ఉంది కీర్తి రిచ్‌మండ్ విల్లా. అక్కడ ఏటా భారీ ధరకు లడ్డూ వేలం పాట నిర్వహిస్తుంటారు. ఇక్కడ ఉన్న వాళ్లంతా ధనవంతులు కావడంతో లడ్డూ వేలం కూడా ఆ స్థాయిలోనే ఉంటుంది. బాలాపూర్ గణపతి లడ్డూ మరోసారి రికార్డు ధర పలికింది. ప్రతి సంవత్సరం కొత్త రికార్డులు సృష్టించుకొని బాలాపూర్ గణెళిష్ లడ్డూ పైపైకి వెళ్తోంది. ఈసారి కూడా అందరి అంచనాలకు తగ్గట్టుగానే పోటాపోటీగా వేలం సాగింది. గతేడాది ఆక్షన్‌లో పాల్గొన్న దయానందరెడ్డి కూడా ఈసారి 27 లక్షలు చెల్లించి వేలంలో పాల్గొన్నారు.బాలాపూర్ గణెళిశ్ లడ్డూ వేలంపాటలో ఈసారి రికార్డు స్థాయి ధర పలికింది. 30లక్షల 1000 రూపాయలకు కొలను శంకర్‌రెడ్డి దక్కించుకున్నారు.

# సకాలంలో నిమజ్జనం జరిగేలా చర్యలు

- పక్కా ప్రణాళికతో పోలీసుల ఏర్పాట్లు
- సీపీ సీవీ ఆనంద్ వెల్లడి

హైదరాబాద్,సెప్టెంబర్17((( నిజం చెపుతాం
భాగ్యనగరంలో వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరుగుతోందని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది సౌత్ ఈస్ట్, సౌత్ వెస్ట్‌లో ఉన్న విగ్రహాలు త్వరగా నిమజ్జనం అయ్యేలా చూస్తున్నామన్నారు. గత ఏడాది లాగా ఆలస్యం కాకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. మండప నిర్వాహకులతో మాట్లాడి నిమజ్జనం జరిగేలా చూస్తున్నామన్నారు. బాలాపూర్ వినాయకుడు కూడా త్వరగా నిమజ్జనం అయ్యేలా చూస్తున్నామని చెప్పారు. ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.షిఫ్ట్ వారిగా 25 వేల మంది పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

## ప్రజా పాలన దినోత్సవ వేడుకలు నిర్వహణ



మిర్యాలగూడ సెప్టెంబర్ 17 (నిజం న్యూస్)
తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా, మిర్యాలగూడ శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. అనంతరం, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, "మన దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం లభించినప్పటికీ, తెలంగాణకు మాత్రం 1948 సెప్టెంబర్ 17న విమోచన కలిగింది. ఆ రోజున కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్రాన్ని విముక్తి చేయడం జరిగింది. ఇప్పుడు, మన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రజా పాలన జరుగుతోంది" అని తెలియజేశారు. ఈ వేడుకలు ప్రజల్లో దేశభక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని భావిస్తున్నారు.

## మున్సిపల్ ఆఫీస్‌లో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



మిర్యాలగూడ సెప్టెంబర్ 17(నిజం న్యూస్).
తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా తిరునగరు భార్గవ్ మాట్లాడుతూ, "మన దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం లభించినప్పటికీ, తెలంగాణకు మాత్రం 1948 సెప్టెంబర్ 17న విమోచన కలిగింది. ఆ రోజున కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్రాన్ని విముక్తి చేయడం జరిగింది. ఇప్పుడు, మన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రజా పాలన కొనసాగుతోంది" అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు, తెలంగాణ రాష్ట్రం అంతటా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ వేడుకలు ప్రజల్లో దేశభక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని భావిస్తున్నారు.

## మిర్యాలగూడ డివిజనల్ విద్యుత్ శాఖ ఆవరణలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



మిర్యాలగూడ సెప్టెంబర్ 17(నిజం న్యూస్ ).
మిర్యాలగూడ డివిజనల్ విద్యుత్ శాఖ ఆవరణలో ప్రజా పాలన దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు, ఉద్యోగులు, కార్మికులు జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశానికి సేవలందిస్తున్న ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. బీసీ ఉద్యోగుల జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్ మాట్లాడుతూ, "విద్యుత్ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులు దేశ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారు. వారి కృషి వల్ల ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా జరుగుతోంది" అని అన్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం అధికారులు, ఉద్యోగులు, కార్మికుల మధ్య స్నేహభావాన్ని పెంపొందించేందుకు స్వీట్లు పంచిపెట్టారు.

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవ సభ



మిర్యాలగూడ సెప్టెంబర్ 17 (నిజం న్యూస్)
మిర్యాలగూడలో ఎం సి పి ఐ(యు) ఆధ్వర్యంలో వీర తెలంగాణ సాయుధ పోరాట సభ పోతుగంటి కాశి అధ్యక్షతన జరిగింది. కాశి మాట్లాడుతూ, ఈ పోరాటం రైతులు భూమి హక్కుల కోసం నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేసిన సాహసపోరాటమని, ఇది సామాజిక సమానత్వానికి మార్గం సుగమం చేసిందని తెలిపారు. ఉద్యమ ఉత్కర్షతలుభూమి హక్కుల కోసం నైజాం, జమీందార్లపై రైతుల సాయుధ పోరాటం.
అణగారిన వర్గాలకు చైతన్యం. రాజాకార్ల అన్యాయంపై గట్టి ఎదురు. ఎం సి పి ఐ(యు) నేతలు గోనె కుమారస్వామి, వరికుప్పల వెంకన్న, ఎస్.కె నజీర్, వస్కుల మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో బి ఆర్ ఎస్ నేతల నిరసన



మిర్యాలగూడ సెప్టెంబర్ 17 (నిజం న్యూస్)
మిర్యాలగూడ %దీ=ా% పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నేతలతో కలిసి మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహా రెడ్డి తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమం బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, తాజా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు సూచనతో జరిగింది. తెలంగాణ సచివాలయం ఎదుట రాష్ట్ర సాధన, ఉద్యమానికి సంబంధం లేని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ప్రతిష్ఠించడంపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ, "తెలంగాణ తల్లి మన ఆత్మగౌరవం. ఆమెకు అవమానం జరుగుతోంది" అని మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి వ్యాఖ్యానించారు. అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ వైస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, నల్లగొండ జిల్లా మాజీ రైతుబంధు అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, మాజీ ఏఎంసీ ఛైర్మన్‌లు %ు% వైస్ ఛైర్మన్‌లు ధనావత్ చిట్టిబాబు నాయక్, బైరం సంపత్, యడవెల్లి శ్రీనివాస రెడ్డి, కుందూరు వీరకోటి రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అంగోతు లలిత హాతీరామ్ నాయక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి. ఇలియాస్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదయ్య యాదవ్, నాయకులు చౌగాని బిక్షం గౌడ్, సోము సైది రెడ్డి, బాల సత్యనారాయణ, వీర, తీరాందాసు విష్ణు, నల్లగంతుల నాగభూషణం, జక్క నాగేశ్వర రావు, మహిళా నాయకురాళ్ళు పెండ్యాల పద్మ, కోదాటి రమా, స్వర్ణలత, చిట్టిపోలు వెంకటేశ్వర్లు, పందిరి వేణు, దోనేటి సైదులు, షేక్ మస్తాన్, గౌస్, ఖాజా, సాయన్న, కొండారపు నాగేశ్వర రావు,నకయ్య, కాశయ్య, కె. సైదులు, లింగ నాయక్, గౌతం పాల్గొన్నారు.

## బీజేపీ నల్లగొండ పట్టణ కన్వీనర్‌గా మిర్యాల వెంకటేశం నియామకం



మిర్యాలగూడ సెప్టెంబర్ 17 (నిజం న్యూస్)
నల్లగొండ పట్టణంలో బీజేపీ పట్టణ కన్వీనర్‌గా మిర్యాల వెంకటేశం నియమితులయ్యారు. ఈ రోజు బీజేపీ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి మిర్యాల వెంకటేశం ని పట్టణ కన్వీనర్‌గా నియమించారు. పట్టణంలో 40 వేల సభ్యత్వాల లక్ష్యంతో ముందుకు సాగాలని, ప్రతి వారంలో కనీసం 300 మంది కొత్త సభ్యులను చేరవేయాలని ఆయన సూచించారు. బీజేపీని ప్రతి ఇంట్లోకి తీసుకెళ్లి ప్రతి ఇంటి వారిని సభ్యులుగా మార్చేలా కృషి చేయాలని పేర్కొన్నారు. పట్టణ కన్వీనర్‌గా నియామకమైన మిర్యాల వెంకటేశం మాట్లాడుతూ, పార్టీ ఆదేశాల మేరకు నిర్ధారించిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా, తమ నియామకానికి సహకరించిన పార్టీ అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాధగాని శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్, గోలి మధుసూదన్ రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు రాములు, పొతేపాక లింగస్వామి, జిల్లా సభ్యత్వ ప్రముఖ్ విద్యాసాగర్ రెడ్డి, పొతేపాక సాంబయ్య, చింత ముత్యాల్ రావు, పట్టణ కౌన్సిలర్లు, ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకం బీజేపీ సభ్యత్వాలను విస్తృతం చేయడానికి కీలకమైన అడుగు అని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

తిరుమలగిరి (సాగర్) సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం)
సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రస్థానంలో అత్యంత కీలకమైన రోజు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లోతైన ఆలోచన చేసి ఈ శుభ దినానికి ప్రజా కోణాన్ని జోడిస్తూ "ప్రజా పాలన దినోత్సవం" గా జరపాలని నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి చెప్పారు. ??ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలందరికీ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. "ప్రజా పాలన దినోత్సవం.. ఈ నిర్ణయం నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష. వారి ఆలోచన. నాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి. ఈ నిర్ణయాన్ని ఎవరైనా తప్పుపడితే వారిది స్వార్థ ప్రయోజనమే అవుతుంది తప్ప ప్రజాహితం కాబోదు" అని అన్నారు. "తెలంగాణ భౌగోళిక స్వరూపం బిగించిన పిడికిలి మాదిరిగా ఉంటుంది. ఆ పిడికిలి పోరాటానికి సంకేతం. తెలంగాణలో అన్ని జాతులు, కులాలు, మతాలు కలిసికట్టుగా ఉంటాయన్న సందేశం అందులో ఇమిడి ఉంది. ఈ ఐక్యతను, ఈ సమైక్యతను దెబ్బతీసే విధంగా సెప్టెంబర్ 17 ను కొందరు వివాదాస్పదం చేయడం మంచిది కాదు" అని ముఖ్యమంత్రిగారు హితవు పలికారు.
"ఎందరో మహనీయుల త్యాగఫలం మన తెలంగాణ. పరిపాలనలో, ప్రతి నిర్ణయం సందర్భంలో వారి త్యాగాలు మాకు గుర్తుంటాయి. నాలుగు కోట్ల ప్రజల సంక్షేమమే గీటురాయిగా పాలన ఉంటుంది. తెలంగాణ ప్రజలే ఈ రాష్ట్ర ప్రస్థానానికి నావికులు. వారి ఆలోచనలే మా ఆచరణ. వారి ఆకాంక్షలే. మా కార్యాచరణ" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## లైసెన్స్ లేకుండా కల్లు గీస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



ఆలేరు సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం)
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో మంగళవారం నాడు కల్లుగీత వృత్తిని దెబ్బతీసే విధంగా ఎలాంటి లైసెన్సులు లేకుండా ఇతరులు కల్లు గీస్తున్నందున గౌడ జన హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో స్థానిక ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ కల్లుగీత వృత్తిపై ఆధారపడిన గీత కుటుంబాలను పోషించుకుంటూ జీవనాధారమైన వృత్తి అయిన కల్లు గీతను దెబ్బతీస్తున్నారని అన్నారు. ఇతరులు కల్లు గీతను దెబ్బతీసే విధంగా కల్లుగిస్తున్న వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇన్స్పెక్టర్ దీపికను వివరణ కోరగా లైసెన్సు లేకుండా కల్లు గీస్తే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దూడల సిద్ధయ్య గౌడ్,దూడల లచ్చయ్య గౌడ్,కోల శ్రీశైలం గౌడ్,దూడల వీరస్వామి గౌడ్,మొరిగాడి ఉప్పలయ్య,దూడల బిక్షపతి గౌడ్,వెంకటేష్ గౌడ్,లింగయ్య గౌడ్,అంజయ్య గౌడ్,ప్రభాకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్ గౌడ్,శ్రావణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు పట్టణ డివైఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక



ఆలేరు సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం)
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రజాసంఘాల భవనంలో డివైఎఫ్ఐ ఆలేరు పట్టణ రెండవ మహాసభ ఎన్నిక కావడం జరిగింది. ఈ ఎన్నికలో అధ్యక్షుడిగా వద్దేమాన్ విప్లవ్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా బోనగిరి గణేష్ కుమార్,కోశాధికారిగా ఎండీ అఖిల్,ఉపాధ్యక్షులుగా మాదాని నవీన్,మొరిగాడి మౌర్య సహాయ కార్యదర్శులుగా ఆలేటి రాము,యాట సందీప్,యసరపు ప్రసాద్,ప్రశాంత్ కమిటీ సభ్యులుగా దండు నాగరాజు,మంగలపల్లి శివ కుమార్,ఎండి బాబా నూరుద్దీన్ వినయ్ ఏక్కలిదేవి భాస్కర్ ఈ%ఎ%కమిటీ ఎన్నుకున్నారని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ జిల్లా సహాయ కార్యదర్శి చేన్న రాజేష్ తదితరులు తెలిపారు.

## ప్రపంచ ఓజోన్ పర్యదక్షణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహణ




ఆలేరు సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం)
ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నాడు నేషనల్ గ్రీన్ కోర్ (ఎన్ జీ సి) మరియు ఎన్ సి సి ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన మరియు చిత్రలేఖన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల మాట్లాడుతూ మనకు తెలిసో,తెలియకో మనం చేస్తున్న కొన్ని పనులు,ఓజోన్ పొరను దెబ్బతీస్తున్నాయని,ఎండ వేడి పెరిగినా,వానలు కురవకపోయినా,అడవులు తగ్గిపోయినా,కాలుష్యం ఎక్కువైనా%ౌ% ఇలాంటి అనర్థాలన్నీ ఓజోన్ పొరను దెబ్బతీస్తాయని. పాలపై మీగడలా ఈ ఓజోన్ అనే వాయువు.. భూమి చుట్టూ ఓ పొరలా అల్లుకొని ఉంటుందని అన్నారు. సూర్యుడి నుంచీ వచ్చే అతి నీలలోహిత కిరణాలు (%బశ్రీతీు జఱశీశ్రీవ్ తీుం%) డైరెక్టుగా భూమిపై పడనివ్వకుండా ఓజోన్ పొర అడ్డుకుంటోందని అన్నారు. ఆ పొరే గనక లేకపోతే ఆ కిరణాలు డైరెక్టుగా భూమిపై పడి మొత్తం ప్రాణికోటి చనిపోతుందని,పెరుగుతున్న భూతాపం (వేడి) వల్ల నానాటికీ ఓజోన్ వాయువు తగ్గిపోతోందని అంటూ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం మరియు దాని ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ జి సి ఇంచార్జి రెడ్డిపల్లి సైదులు,ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్,ఉపాధ్యాయులు నరేంద్ర స్వామి,స్వర్ణలత,సత్యనారాయణ,పోరెడ్డి రంగయ్య,సత్యనారాయణ రెడ్డి,జె సైదులు, పూల నాగయ్య, పరమేశ్, శంకర్ రెడ్డి, సుజారాణి,రోహిణి,రాధిక, జ్ఞానప్రసూన, హేమలత లు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల నూతన కమిటీ ఎన్నిక



ఆలేరు సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం)
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఆటో డ్రైవర్ల యూనియన్ ను మంగళవారం నాడు నూతన కమిటీ నీ అన్ని పోవడం ఈ నూతన కమిటీకి అధ్యక్షులు గా నమిలే స్వామి,కార్యదర్శి గా వరదాస్ రాజు,సహాయ కార్యదర్శి దండు నర్సింలు,కమిటీ సభ్యులు రవి చంద్రయ్య,వీరితో ఆలేరు మండలానికి నూతన కమిటీ వేయడం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మరియు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే బీర్ల



ఆలేరు సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం)
ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద మరియు ఇందిరా కాంగ్రెస్ భవనం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గూడపాటి మధుసూదన్ రెడ్డి,టీపిసిసి సెక్రటరీ జనగామ ఉపేందర్ రెడ్డి,ఆలేరు పట్టణ అధ్యక్షులు ఎంఏ.ఎజాస్,ఆలేరు మండల పార్టీ అధ్యక్షులు కొండరాజు వెంకటేశ్వరరాజు,జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ,ఆలేరు మాజీ ఎంపీపీ గంధమల అశోక్,రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నీలం వెంకటస్వామి,ఆరే ప్రశాంత్,ఎమ్ఎస్.విజయకుమార్,శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గిడి యాదగిరి,సముద్రాల సత్యం,చిలుకు కిష్టయ్య,గుట్ట మండల పార్టీ అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్,యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భరత్ గౌడ్,కుళ్ళ నరసింహులు,వల్లేపు ఉప్పలయ్య,మల్లెల శ్రీకాంత్, కూళ్ళ సిద్ధులు,అంగిడి ఆంజనేయులు,జట్ట సిద్ధులు,బీజని భాస్కర్, కర్రే అజయ్,బర్రె రమేష్,ఉట్కూరి సురేష్, ప్రకాశ్ రెడ్డి,సుంకరి విక్రమ్,బీస కిరణ్ ,కాసుల భాస్కర్,మెరుగు శ్రీధర్,దశరథ,తుంగ కుమార్,శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## భూమి భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కై పోరాడింది కమ్యూనిస్టులే



జిల్లాకార్యదర్శి ఎండి జహంగీర్

ఆలేరు సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం)

వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అమరులైన వీరులకు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మండల పరిధిలోని గుండ్లగూడెం,పటేల్ గూడెం,శ్రీనివాస్ పురం గ్రామాల్లో మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సభలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ రైతంగా పోరాటంలో ఆలేరు ప్రాంతం కీలక భూమిక పోషించిందని,ఆలేరు ప్రాంతంలోని గుండ్ల గూడెం,పటేల్ గూడెం,కొలనుపాక,శ్రీనివాసపురం గ్రామాలకు చెందినటువంటి పోరాట యోధులను,సాయుధ పోరాటాలు వారోత్సవాల్లో భాగంగా వారిని స్మరించుకుంటూ,ఈ ప్రాంత ప్రజల బానిసత్వం వెట్టి చాకిరి విముక్తి కోసం, బాంచన్ దొర నీ కాల్మొ క్తా అన్న బడుగు జనం చే బంధూకులు పట్టించి నిజాం నవాబు పీచ్ మనిపించిన గడ్డ ఆలేరు గడ్డ అని అన్నారు.ఈ సందర్భంగా పటేల్ గూడెం ,శ్రీనివాసపురం గ్రామాలకు చెందిన వీర తెలంగాణ సాయుధ పోరాట వీరు లైన కామ్రేడ్ ఏసీరెడ్డి నరసింహారెడ్డి ,బొమ్మ కంటి లక్ష్మీ నరసయ్య, గ్యార బాలయ్య,ఎంటిక రాములు కొండం నర్సిరెడ్డి, గ్యార సిద్దయ్య, దూసరి సత్తయ్య వాళ్ళ స్థూపాలకు పూల మాల వేసి,పుష్పాంజలి ఘటించారు.ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భట్టు పల్లి అనురాధ, మంగ నర్సింహులు,మాటురి బాలరాజు , దాసరి పాండు,జిల్లాకమిటీ సభ్యులు,ఇక్బాలు, మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ సూదగాని సత్య రాజయ్య, గడ్డం వెంకటేష్, జూకంటి పౌల్, నల్లమాస తులసయ్య,మాజీ సింగిల్ విండో చైర్మన్ చంద్ర శేఖర్, పిక్కగణేష్ మండల సీఐటీయూ కన్వీనర్ మోరిగాడి రమేష్,మిట్ట శంకరయ్య ,చౌడబోయిన యాదగిరి, నర్సయ్య, గణగని మల్లేష్ , పారుపల్లి సత్తయ్య, సుధాకర్ , మహేందర్, శ్రీరాములు, చెన్న రాజేష్, విప్లవ్ కుమార్, అశోక్, అంజయ్య ఉపేంద్ర, మల్లమ్మ, పోచమ్మ, లక్ష్మి, ఎల్లమ్మ, ఉప్పలమ్మ, ,బండ శ్రీనివాస్, ఎల్లయ్య, మల్లయ్య,యాదగిరి, రమేష్ , మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో యాదగిరిగుట్టలో తెలంగాణ విమోచన దినం

యాదగిరిగుట్ట,సెప్టెంబర్17(నిజంచెపుతాం)



తెలంగాణ విమోచన దినం పురస్కరించుకొని యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో బీజేపీ పార్టీ కార్యాలయం వద్ద పట్టణ అధ్యక్షుడు కర్రే ప్రవీణ్ జాతీయ జెండా ఎగురవేసి మిఠాయిలు పంచారు.ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ దేశం మొత్తానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వస్తే తెలంగాణకు మాత్రం 1948 సెప్టెంబర్ 17న వచ్చిందని హైదరాబాద్ సంస్థానాన్ని పరిపాలిస్తున్నటువంటి నిజాం రాజు పాకిస్తాన్ లో కలపడానికి ప్రయత్నించగా అప్పటి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో ద్వారానిజాం ని ఎదిరించి సంస్థానానికి విముక్తి కల్పించి భారతదేశంలో అంతర్భాగం చేశారు. కానీ ఇప్పుడు ఉన్నటువంటి పాలకులు కేవలం ఒక మత రాజకీయ పార్టీకి భయపడి తెలంగాణ విమోచన దినాన్ని ఘనంగా నిర్వహించడం లేదన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి జెల్లా భానుచందర్,దొమ్మట ప్రభాకర్,మహిళా మోర్చా బొడ్డు సుజాత,మందోజి నరేష్, సుడుగు రాజిరెడ్డి, భువనగిరి శ్యాంసుందర్, బొమ్మగాని రాజమణి,పలుగుల సురేష్,ఆకుల దేవేందర్, ఆలేటి కర్ణ, ఆవుల సత్యనారాయణ, వెంకటేష్,గాద వంశీ, బొజ్జ శివ, ఆలేటి శ్రీను,కర్రే శ్యామ్,శివరాత్రి శ్రీశైలం,వంశీ పాల్గొన్నారు.

## నిడమనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి.



తిరుమలగిరి( సాగర్) సెప్టెంబర్ 17 కాన్స్టెన్సీ ఇంచార్జ్ (నిజం చెప్తాం న్యూస్)

వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డిఎంహెచ్వో పుట్ల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం నిడమనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది తో సమావేశం ఏర్పాటు చేసి,సమయపాలన పాటిస్తూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. సిబ్బంది విదులపట్ల నిర్లక్ష్యం వహించరాదని అన్నారు. సిబ్బంది పనితీరు పట్ల సంతృప్త వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు పట్టిక, ఓపి రిజిస్టర్ ను, పరిసరాలను పరిశీలించారు. అనంతరం నూతన భవన నిర్మాణ పనుల పురోగతిని ఆయన పరిశీలించారు. భవన నిర్మాణ పనులను కాంట్రాక్టర్ తో మాట్లాడి పనులు త్వరగా పూర్తి చేయించాలని డాక్టర్ రఫీకి ఆదేశించారు . ఆయన వెంట జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ గీతా వాణి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శంకర్, డాక్టర్ రఫీ, సిహెచ్వోలు రమేష్, మోతిలాల్, పిహెచ్ఎన్ రజిని ,హెల్త్ సూపర్వైజర్ మేరీ స్టెల్లా, సోమయ్య వెంకటరమణ ,జలీల్ పాషా ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్ పీలు ఆశాలు పాల్గొన్నారు..

## పిఎసిఎస్ సంఘ ఆవరణలో జాతీయ పతాక ఆవిష్కరణ



చౌటుప్పల్,సెప్టెంబర్ 17(నిజం చెపుతాం):

తెలంగాణ ప్రజా పాలన సందర్భంగా చౌటుప్పల్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ కార్యాలయ ఆవరణలో సంఘ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. సంఘ సభ్యులకు మరియు రైతు సోదరులకు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రామన్నపేట ఫీల్డ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ కే.సురేష్,సంఘ ఉపాధ్యక్షులు చెన్నగొని అంజయ్య గౌడ్,డైరెక్టర్లు దొడ్డి శ్రీశైలం,దొడీ బాలరాజు,మాజీ డైరెక్టర్ దుబ్బాక శ్రీనివాస్ రెడ్డి, మల్లేశం,దుబ్బాక ఆకాష్ రెడ్డి,సంఘ సిబ్బంది వై.రమేష్, ఎం.మహేష్,ఏ.మీన తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకాల ప్రాముఖ్యతను వాడవాడలా తెలుపుతున్న సంచార పుస్తకాలయాన్ని అభినందించిన ట్రినిటీ పాఠశాలల ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల



నవ చేతన సంచార పుస్తకాలయము పుస్తక ప్రపంచాన్ని మర్చిపోతున్న ఈ కంప్యూటర్ యుగములో పుస్తకముతోనే విద్యాభ్యాసం బాగా జరుగుతుందని పుస్తకాల ప్రాముఖ్యతను వాడవాడలా తెలుపుతూ,సంచార పుస్తకాలయం చౌటుప్పల్ ట్రినిటీ విద్యాసంస్థ ముందు ప్రదర్శనకు ఉంచడాన్ని గ్రహించిన పాఠశాల ప్రిన్సిపల్ మరియు డైరెక్టర్ డా.ఉజ్జిని మంజుల పాఠశాల విద్యార్థినీ విద్యార్థులను పుస్తకం విలువ తెలపడానికి వారిని వెంబడి తీసుకెళ్లి ఒక్కొక్క పుస్తకం యొక్క వాల్యూస్ ను తెలుపుతూ ఆ పుస్తకంలో రాసిన కవి రైటర్ యొక్క గొప్పతనాన్ని తెలుపుతూ,పుస్తక పఠనం వలన జరిగే లాభాలను విద్యార్థిని విద్యార్థులకు తెలుపుతూ సంచార పుస్తకాలయాన్ని సందర్శించారు.ఈ సంచార పుస్తకాలయంలో వివిధ కవుల యొక్క మరియు స్వతంత్ర సమరయోధుల యొక్క జీవిత చరిత్రలను తెలుపుతున్న పుస్తకాలను చూపెడుతూ,వాటి ప్రాముఖ్యతను తెలుపుతూ వారు జీవితంలో మన కోసం చేసిన త్యాగాలను తెలుపుతూ,జీవిత సత్యాలు అన్ని పుస్తకాల్లో ఉంటాయని చూపెట్టారు.ఈ సంగ్రహాలయంలో ఆధ్యాత్మిక ప్రబోధాలు వివిధ కవుల భాష, రచనలు అవి చదవడం వల్ల ఆ భాష పై ప్రత్యక్ష పట్టుదల పట్టు వస్తాయని తెలిపారు.అదేవిధంగా సంగ్రహాలయంలో పెద్ద బాలశిక్ష చూపెడుతూ పూర్తిగా ప్రాథమిక నుంచి పదవ తరగతి వరకు ఆ పుస్తకంలో లేనిది ఏదీ లేదని ఆ పుస్తకం యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు.పుస్తక పఠనం వల్ల భాషపై పట్టు వస్తుందని వస్తుందని ఏకాగ్రత పెరుగుతుందని రోజూ పుస్తకం పఠనం వలన ఒత్తిడి తగ్గి ప్రశాంత నిద్రను అనుభవించగలరని సవివరంగా విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమములో ట్రినిటి విద్యాసంస్థల చైర్మన్ కేవీబి కృష్ణారావు, సమన్వయకర్తలు ఎం.శివరాణి,ఎం.మహేష్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాటు పై బీఆర్ఎస్ నిరసన

రాజాపేట,సెప్టెంబర్17(నిజంచెపుతాం)



తెలంగాణ విగ్రహం పెట్టాల్సిన చోట కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుచేసి తెలంగాణ అస్తిత్వాన్ని తాకట్టు పెట్టిందని బీఆర్ఎస్ రాజపేట మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ అన్నారు. తెలంగాణ విమోచన దినం పురస్కరించుకొని, మంగళవారం రాష్ట్రంలోనే తొలి తెలంగాణ తల్లి విగ్రహం రాజాపేట మండలం బేగంపేట వద్ద, సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహ ప్రతిష్టాపనకు నిరసనగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుడు తిరుమలేష్ నాయకత్వంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి,మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, సంధిలా భాస్కర్,భోగ హరినాథ్,మాజీ సర్పంచులు గుంటి మధుసూదన్ రెడ్డి,రామిళ్ల నరేందర్,నాగిర్తి గోపాల్ రెడ్డి, పంబ కరుణాకర్,బూరుగు భాగ్యలక్ష్మి,ఎర్ర గోకుల జస్వంత్, పల్లె సంతోష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ లేగల శ్రీలత,అంబ బాయి,పల్లెపాటి సంతోష్,నీల బాలకృష్ణ,రాజపేట పట్టణ అధ్యక్షులు బెడిద వీరేశం,మంత్రాల సుమన్, సిగ్గుల గణేష్, కొతఎడ్ల నరేందర్ రెడ్డి, గడ్డమీది మహేష్ తదితరులు ఉన్నారు.

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా విశ్వకర్మ జయంతి దినోత్సవం

చౌటుప్పల్,సెప్టెంబర్ 17(నిజం చెపుతాం):



భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ కేంద్రంలో విశ్వకర్మ జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించారు.

తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ

రజాకార్ల రాక్షస పాలన అంతమై,తెలంగాణ ప్రజలు స్వేచ్ఛ వాయువులు తీసుకున్న రోజు అయిన సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ నాయకులు చౌటుప్పల్ లోని తంగడపల్లి చౌరస్తా దగ్గర జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు.మరియు అభినవ సర్దార్,యావత్ ప్రపంచ జనహృదయనేత, దేశోద్ధారకుడు భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని చౌటుప్పల్ లోని అమ్మానాన్న అనాధల పుణ్యక్షేత్రంలో పూజ,హోమ కార్యక్రమం నిర్వహించి,అనాధలకు అన్నదానం నిర్వహించారు. చౌటుప్పల్ బస్ స్టేషన్ ప్రాంతంలో స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్,యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకర్,స్థానిక కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్ బాబు,ఆలె నాగరాజు, జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్,ఆలె చిరంజీవి,ముత్యాల భూపాల్ రెడ్డి,దాసోజు బిక్షమాచారి,చౌటుప్పల్ మండల అధ్యక్షులు చినుకుని మల్లేష్ యాదవ్,ఉబ్బు బిక్షపతి, ఎసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,ఉడుగు వెంకటేశం గౌడ్,కాసుల వెంకటేశం గౌడ్,కట్ట కృష్ణ,దిండు భాస్కర్,గోశిక పురుషోత్తం,బత్తుల జనార్ధన్,ఉప్పు అంజనేయులు,పర్ని శ్రీనివాసరెడ్డి,కడవేరు పాండు,వనం ధనుంజయ,కడారి ఐలయ్య,లగోని పాండు, పబ్బు వంశి,ఛీకూరి వెంకటేశం,పర్ని శేఖర్ రెడ్డి,బత్తుల రాజశేఖర్, గుండెబోయిన వేణు, కొండూరు దుర్గయ్య, గోశిక నరహరి,బడుగు ధనుంజయ,బింగి వంశీనాథ్, ఇటికాల దామోదర్ రెడ్డి,బాతరాజు ప్రవీణ్,ఏబీవీపీ సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## చరిత్ర వక్రీకరిస్తున్న బీజేపీ ... సాయిధ పోరాట వారోత్సవాల్లో సీపీఐ నేతలు

రాజాపేట,సెప్టెంబర్ 17(నిజంచెపుతాం)



బీజేపీ చరిత్రను వక్రీకరిస్తున్నదని సిపిఐ నేతలు ఆరోపించారు. మంగళవారం మండలంలోని రేణిగుంట గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు చింతలపూరి రాంరెడ్డి విగ్రహానికి పూలమాలలువేసినివాళులర్పించారు.సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు చింతలపూరి రాంరెడ్డి ఆశయాలను కొనసాగించాలని సిపిఐ పార్టీ నాయకులు కోరారు.తెలంగాణ సాయిధ పోరాట వారోత్సవాలు సెప్టెంబర్ 11 నుండి 17 వరకు వారోత్సవాలు జరుపుకోవడం జరిగింది అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధులు చింతలపూరి రాంరెడ్డి ఆశయాలను కొనసాగించాలని కోరుతూ చింతలపూరి రాంరెడ్డి స్థూపానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. . 1946 డిసెంబరులో ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో చంద్ర రాజేశ్వరరావు, పుచ్చలపల్లి సుందరయ్యల నేతృత్వంలో తమ్మారెడ్డి సత్యనారాయణ, కొండేపూడి లక్ష్మీనారాయణలు సైనిక శిక్షకులుగా కృష్ణాజిల్లాలోని కొండపల్లి వద్ద జరిగిన సైనిక శిక్షణ కార్యక్రమంలో ఆరుట్ల రామచంద్రారెడ్డి, భీమిరెడ్డి నర్సింహారెడ్డి, కోదండరామిరెడ్డి మొదలైనవారితోపాటు చింతలపూరి రాంరెడ్డి కూడా శిక్షణ పొందాడు. చింతలపూరి రాంరెడ్డి గెరిల్లా దళాలను రూపొందించి స్వయంగా శిక్షణలు ఇచ్చాడు, నాటుతుపాకులుఉపయోగించాడు. దళాలతో కలిసి తన పోరాట కాలంలో మొత్తం 21 (రాజాకార్ల స్థావరాల మీద 19 దాడులు) దాడులు నిర్వహించాడు. వాసాలమర్రి దగ్గర తహసీల్దార్ మీద దాడిచేసి 303 రైఫిల్ ను,వంగపల్లి రైల్వే పోలీసు స్టేషన్ మీద దాడిచేసి రెండు రైఫిళ్లుసంపాదించుకున్నాడు. తన వివిధ దాడుల్లో వందమంది రజాకార్లను చంపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు కొల్లూరు రాజయ్య,మండల కార్యదర్శి చిగుళ్ల లింగం,దయ్యాల సిద్దులు, నర్సింలు, గొడుగు నరసింహులు, జంగా అంజయ్య,గంధ మల్ల రాజయ్య, ఒగ్గు కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా రాణీ రుద్రమ వినాయక ఉత్సవ కమిటీ గణేశుని శోభాయాత్ర



చౌటుప్పల్,సెప్టెంబర్ 17(నిజం చెపుతాం):

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని రాణి రుద్రమ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విద్యానగర్ చందన స్కూల్ పక్కన చౌటుప్పల్ గణనాధుని 9వ రోజు పూజ అధ్యక్షురాలు పోలోజు శ్రీలత శ్రీనివాస్ చారి మరియు కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. తదనంతరం భక్తుల సమక్షంలో లడ్డు వేలం పాట వేశారు.లడ్డు వేలంపాటలో పాక చిరంజీవి-పద్మ 43 వేల రూపాయలకు తొమ్మిది రోజులు పూజలు అందుకున్న లడ్డుని వారు కైవసం చేసుకున్నారు.అందోజు నాగభూషణం చారి,ఉమా మేడం,రాణి రుద్రమదేవి ఉత్సవ కమిటీ అధ్యక్షురాలు పోలోజు శ్రీలత, గుత్తికొండ కృష్ణారెడ్డి, ఉషారాణి,సొల్లేటి నరసింహ చారి,పద్మ, పుట్టా సైదులు, రమణ,రజిని,బొమ్మ లింగస్వామి, రమ్య,నరసింహ,అరుణ, ముటుకుల్లోజు శమంతకమణి, దేవరకొండ అరుణ, రాణి,రాజపేట శ్రీలత, నవ్య,విశ్వనాధులు అలివేలు, నీరజ, పోలోజు వాణి, ప్రశాంతి,దుర్గాప్రసాద్, సౌజన్య,సంతోషి హారిక తదితరులు పాల్గొన్నారు.

## మాంటిసోరి హైస్కూల్లో ఘనంగా సపరిపాలన దినోత్సవ వేడుకలు



రాజాపేట,సెప్టెంబర్ 17 (నిజంచెపుతాం) రాజాపేట మండల కేంద్రంలోని మాంటిసోరి హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం లో మంగళవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా, వివిధ హోదాలలో వ్యవహరిస్తూ స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. పాఠశాల కరస్పాండెంట్ దశరథ గౌడ్,కౌసల్య లు అందుకు ఏర్పాట్లు చేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లలితా దేవి పర్యవేక్షణలో కార్యక్రమం అద్భుతంగా జరిగింది. ఉపాధ్యాయులు సిద్ధులు, నగేష్, బిబిన్, రాజేశ్వరి, రంజన, విజయలక్ష్మిలు పర్యవేక్షణ నిర్వహించి మాట్లాడుతూ తరగతిగదిలో విద్యార్థి దశ నుండి స్ఫూర్తిదాయక జీవితం కు నాంది పలుకుతుందని అన్నారు.విద్యాశాఖ మంత్రిగా ఉప్పల మనస్విని,కలెక్టర్ గా జి. దుర్గా ప్రణీత్, డిప్యూటీ కలెక్టర్ గా ఎన్. యశ్వంత్, డీఈవోగా ఈ. తేజ,ఎంఈఓ గా ఎండీ. జాహిద్, తాసిల్దారుగా సిహెచ్. జెస్సి, వైస్ ప్రిన్సిపాల్ గా సిహెచ్ ఊర్మిల,పాఠశాల కరస్పాండెంట్ గా చలివేదుల శ్రీహర్ష లు చక్కగా వ్యవహరించారు.పాఠశాల విద్యా స్థాయిలో సపరిపాలన దినోత్సవం విద్యలో ఒక భాగమని కార్యక్రమ విజయవంతంలో తోడ్పడిన వారందరికీ దశరథ కౌసల్య దంపతులు కృతజ్ఞతలు చెప్పారు. సహకరించిన పేరెంట్స్ కు ధన్యవాదాలు చెప్పారు.

## చౌటుప్పల్ మండల స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా విశ్వకర్మ జయంతి ఉత్సవం

చౌటుప్పల్,సెప్టెంబర్ 17(నిజంచెపుతాం):



చౌటుప్పల్ మండల స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సంఘ భవనం వద్ద విశ్వకర్మ భగవానుని జయంతి ఉత్సవం మరియు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విశ్వకర్మ స్వర్ణకారుల సంఘం ప్రధాన కార్యదర్శి ముట్టుకుల్లోజు శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ సృష్టికర్త అయిన విశ్వకర్మ జగతికి సృష్టి స్థితిలయది,సర్వ కర్మలను సృష్టించిన రోజని కావున ఈరోజు ప్రతి కార్మికుడు విశ్వకర్మ జయంతి ఉత్సవంలో పాల్గొని,ఆ విశ్వకర్మను స్మరించుకోవాలని కోరుకుంటూ ఆయనకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్వర్ణకారుల సంఘం ఆర్గనైజేషన్ సెక్రటరీ దాసోజు బిక్షమాచారి, జిల్లా స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి కొండోజు సంతోష్ కుమార్ చారి,కమిటీ సభ్యులు చోల్లేటి లక్ష్మీనారాయణ చారి,పర్వతం వెంకటేశ్వర్లు,చేపూరి బిక్షమాచారి,ముమ్మడి శ్రీనివాసచారి,కొండపర్తి శివ,చేపూరి వెంకటేశ్వర్లు,పెరికిటి నగేష్,గోవర్ధనా చారి, కొండపర్తి నరసింహ చారి,దాసోజు రాంప్రసాద్, ముట్టుకుల్లోజు నరసింహ చారి,కట్ట వెంకటేశ్వర్లు,ప్రదీప్ చారి తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు తహసిల్దార్ కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ



మునుగోడు సెప్టెంబర్ 17 (నిజం న్యూస్): తెలంగాణ ప్రజా పాలన సందర్భంగా మునుగోడు తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ నరేందర్ జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ప్రజలందరికీ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పూజా, అధికారులు తదితరులు పాల్గొన్నారు...

## గణేష్ నిమజ్జనానికి వెళ్తున్న ట్రాక్టర్ ను వెనుక నుంచి ఢీకొట్టిన టిప్పర్

చౌటుప్పల్,సెప్టెంబర్ 17(నిజం చెపుతాం):

చౌటుప్పల్ పట్టణానికి చెందిన గణపతిని నిమర్జనం కోసం వెళ్తున్న ట్రాక్టర్ ను వెనుక నుండి టిప్పర్ ఢీ కొట్టిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. చౌటుప్పల్ సిఐ జి.మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం చౌటుప్పల్ పట్టణం లోని వినాయకుడిని నిమజ్జనం కోసం చౌటుప్పల్ నుండి అబ్దుల్లాపూర్ మెట్ చెరువుకు తీసుకొని వెళుతుండగా మార్గ మధ్యలోని తూప్రాన్ పెట్ గ్రామ సమీపంలో వినాయకుని నిమజ్జనం కోసం వెళ్తున్న ట్రాక్టర్ ను వెనుక బొగ్గు లోడ్ తో వస్తున్న టీఎస్ 05 యుఎఫ్ 6119 నెంబర్ గల టిప్పర్ డ్రైవర్ వీరేందర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి,ట్రాక్టర్ ను వెనుక నుండి ఢీకొట్టాడు.అట్టి ట్రాక్టర్ పల్టి కొట్టగా అందులో ఉన్న ముగ్గురికి రక్తా గాయాలు అయినాయి.వారిని వెంటనే అంబులెన్స్ లో వనస్థలిపురం ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు.ఈ విషయములో లారి డ్రైవర్ పై చౌటుప్పల్ ఎస్సై యాదవ రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# తుంగతుర్తిలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు..




జెండా ఆవిష్కరణ చేసిన అధికారులు, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు

తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 17 నిజం చెపుతాం

ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అమరవీరులకు ఘనంగా నివాళు లర్పించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శేషు కుమార్, తహసిల్దార్ కార్యాలయంలో దయానంద్, స్థానిక పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్, రైతు సేవ సహకార సొసైటీ కార్యాలయంలో సింగిల్విండో చైర్మన్ గుడిపాటి సైదులు, ప్రభుత్వ దవాఖానా లో సూపరిండెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్ పంచాయతీ రాజ్ కార్యాలయంలో డి ఈ లింగయ్య నాయక్, విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ బోయిని లింగయ్య, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో బాలకృష్ణ,ఉపాధి హామీ కార్యాలయంలో ఏపీవో కృష్ణ, మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం నరసయ్య, వెటర్నరీ కార్యాలయంలో రవి ప్రసాద్, , ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ రజిత జాతీయ జెండా ఆవిష్కరించగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి, సిపిఎం రాజకీయ పార్టీల కార్యాలయంలో ఆయా పార్టీల మండల అధ్యక్షులు జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... అమరవీరుల పోరాటాలు వారి త్యాగాలను స్మరించుకున్నారు..

## పెన్షనర్స్ భవనంలో ప్రజా పాలన వేడుకలు



తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 17 నిజం చెపుతాం

తుంగతుర్తి పెన్షినర్స్ భవనం లో మంగళవారం ప్రజాపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి, జాతీయ పతాకాన్ని అధ్యక్షులు పాలవరపు సంతోష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలనలో పెన్షనర్ల సమస్యలను కృషి చేయుటకు దోహదపడాలని కోరారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ వివిధ శాఖల రిటైర్డ్ పెన్షనర్లు పాల్గొన్నారు

## సనా కళాశాల యూత్ గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో మహా అన్నదానం



దైవ కార్యకలాపాల్లో, సమాజ సేవలో యువత భాగస్వాములు కావాలి-మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్-

కోదాడ,సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం)

కోదాడ పట్టణంలోని అశోక్ నగర్ సనా ఇంజనీరింగ్ విద్యాసంస్థల యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.గణేష్ నవరాత్రులలో భాగంగా మంగళవారం నాడు మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తధానంతరం అన్నదాన కార్యక్రమాన్ని మల్లయ్య యాదవ్ ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రతిరోజు భక్తులు ఉదయం, సాయంత్రం భక్తి శ్రద్ధలతో చేసిన పూజలు ఫలించాలని, సమస్త ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని, అష్ట ఐశ్వర్యాలు కలిగించాలని , విఘ్నాలు తొలగాలని ఆ విగ్నేశ్వరుని వేడుకుంటున్నానని అన్నారు. ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలని, గణేష్ శోభయాత్ర ఎటువంటి ఆటంకాలు లేకుండా, ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నయీమ్, ఆబీదర్ నాయుడు, కర్ల సుందర బాబు, ఆరిఫ్, అబ్బు ,కమాన్, కిమ శ్రీను, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దినోత్సవం కార్యక్రమం.



ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ.

ప్రజా ప్రతినిధులు ,ప్రభుత్వ ఉద్యోగస్తులు.

నేరేడుచర్ల, 17 (నిజం చెపుతాం న్యూస్):

తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలతో పాటు మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. నేరేడుచర్ల రెవెన్యూ కార్యాలయంలో తాసీల్దార్ సురగి సైదులు గౌడ్ మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి రాజేష్, మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రవిందర్ నాయక్ మండల వ్యవసాయకార్యాలయంలో ఏ.ఓ. జావిద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో చైర్మన్ దొండపాటి అప్పిరెడ్డి డైరెక్టర్లు పోరెడ్డి పద్మ రాంరెడ్డిదేవులపల్లి శంకరాచారి కట్టా సత్యనారాయణ రెడ్డి వేముల జయమ్మ ఫ్రాన్సిస్ సీఈఓ శ్రీనివాస్ గౌడ్ తో పాటు వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ అలక సరిత, ఎంపీడీఓ సోమసుందర్ రెడ్డి, డిప్యూటీ తాసీల్దార్ మౌనిక, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ నరసయ్య మున్సిపల్ కమీషనర్ అశోక్ రెడ్డి, వ్యవసాయమార్కెట్ కార్యదర్శి సన్నీ. కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొణతం చిన్నవెంకటరెడ్డి, కౌన్సిలర్లు నాగయ్య. బాషా, సరిత, నాగవేణి, మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణ రెడ్డి, నాయకులు కొదమగుండ్ల నగేష్, నరసింహారావు, కృష్ణారావు, వెంకటరమణా రెడ్డి, రాకేష్, బాల్ రెడ్డి, వేమూరి నారాయణ, జెట్టి వెంకన్న, కొణతంచిన్న లచ్చిరెడ్డి, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది ఉన్నారు.

## గణపవరంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం



కోదాడ, సెప్టెంబర్ 17(నిజం చెపుతాం)

కోదాడ నియోజకవర్గం లోని గణపవరం గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయితీ సెక్రటరీ జీవిత జాతీయ జెండా పతాకావిష్కరణ చేశారు.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఇర్ల సీతారాం రెడ్డి,సింగారెడ్డి సుమన్ రెడ్డి,వట్టికూటి వెంకటేశ్వర్లు గ్రంథాలయ చైర్మన్,కాసాని శ్రీనివాసరావు,కాసాని సత్యం,కొండా నరసింహారావు,పోశం ఏడుకొండలు,దండాల శ్రీనివాస్ రెడ్డి,కత్తి శ్రీనివాస్ రావు డీలర్, గ్రామపంచాయతీ సిబ్బంది,ఇంటి రామారావు, పిడమర్తి అంకుల్,పిడమర్తి నరేష్,గ్రామ పెద్దలు,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## టెస్లా స్కూల్ ఫెరియర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నియోజకవర్గనాయకుడు రాపోలు నవీన్ కుమార్



నేరేడుచర్ల17, /నిజం చెపుతాం న్యూస్: అణిచివేత అనేది ఏ స్థాయిలో ఉన్నా అది నాశత్రువు అని నినాదించిన పెరియర్ రామస్వామి నాయకర్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక టెస్లా స్కూల్ ఆయన చిత్రపాటానికి బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టెస్లా స్కూల్ ప్రిన్సిపాల్ దాసరి సతీష్ కుమార్, తక్కెళ్ల నాగార్జున, కర్రీ సతీష్ రెడ్డి, చిలకరాజు శ్రీను, కత్తి అనీల్కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నారు.

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొన్న వీరులకు విప్లవ జోహార్లు..



నేరేడుచర్ల 17(నిజం చెపుతాం న్యూస్):

వీర తెలంగాణ సాయుధ రైతంగా విప్లవ పోరాటంలో పాల్గొన్న వీరులకు నేరేడుచర్ల మండలం పెంచికలదిన్నె గ్రామంలో పార్టీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా విప్లవ జోహార్లు అర్పించడం జరిగినది ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోరాట వారోత్సవ జరుపుకుంటుందని అన్నారు 1946 నుండి 1951 వరకు జరిగిన తెలంగాణ సాయుధ పోరాటం వెట్టి చాకిరికి వ్యతిరేకంగా ప్రారంభమైన పోరాటం రజాకార్లకు భూస్వాములకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఆంధ్ర మహాసభ స్థాపించి భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం పోరాటంగా సాగిందని అన్నారు స్వతంత్ర పోరాటం తర్వాత చెప్పుకోదగ్గ పోరాటంగా తెలంగాణ సాయుధ పోరాటం సాగిందని అన్నారు ఈ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య దగ్గరనుంచి సుమారు తెలంగాణ ప్రాంతంలో 4500 మంది కామ్రేడ్స్ మరణించారని అన్నారు పది లక్షల ఎకరాల భూమిని కమ్యూనిస్టులు నాయకత్వంలో పేద ప్రజలకు పంచిన చరిత్ర కలిగిన పోరాటం అని ఆయన అన్నారు ఈ పోరాటంలో తెలంగాణ ప్రాంతంలో ఎక్కడ లేని బీజేపీ ఈరోజు అది రెండు మతాలకు మధ్య జరిగిన పోరాటంగా విమోచన దినంగా జరుపుకునేందుకు కుట్రపూరితమైన మోసం చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సిరికొండ శ్రీను సిపిఎం మండల నాయకులు మర్రి నాగేశ్వరరావు పెంచికలదిన్నె గ్రామ కార్యదర్శి అల్వాల శ్రీధర్ బొప్పని రాణమ్మ పాలకూరి రాములమ్మ నందమూరి బాబురావు సుంకరి వెంకటేశ్వరరావు రేబిల్లి బిక్షం ధూబాసి శీను నగిరి శీను జీడిమెట్ల రవి కడెం సైదమ్మ కొదమగుండ్ల సైదమ్మ మడ్డి సైదులు చంచల సత్యం తదితరులు పాల్గొన్నారు.

## నాటి తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటానికి వారసులు, కమ్యూనిస్టులే..



సిపిఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్

తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 17 నిజం చెపుతాం

దొరల గడీలముందు బాంచెన్ దొర, నీ కాళ్ళు మొక్త, అన్న మట్టి మనుషులను, మహామనుషులుగా మలచి, వారిచేత బందుకులు పట్టించి, భూమి కోసం, బుక్తి కోసం, వెట్టిచాకిరి, విముక్తి కై సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా, తుంగతుర్తి మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులను సన్మానించి మాట్లాడారు. అదేవిధంగా మండల పరిధిలోని అన్నారం గ్రామంలోని అమరవీరుల స్థూపం వద్ద జెండా ఎగురవేసి,నివాళులు అర్పించటం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ.... నైజాం రాచరిక పాలనలో ఉన్న తెలంగాణా ప్రాంతాన్ని, స్వాతంత్ర భారత దేశంలో విలీనం చెయ్యాలని, సాగిన మహత్తర పోరాటంలో, 4500 మంది ప్రాణాలు అర్పించారని, మూడు వేల గ్రామాలలో, బానిసత్వం నుండి విముక్తి కల్పించి, 10 లక్షల ఎకరాల భూమి, భూమి లేని పేదలకు పంచిన చరిత్ర, ఎర్ర జెండాకు ఉందని, కమ్యూనిస్టుల నాయకత్వంలో భూమికోసం, బుక్తి కోసం, జరిగిన రైతాంగ సాయుధ పోరాటంలో ఎందరో నాయకులు, అమరులు అయ్యారని అన్నారు. ఆ పోరాటంలో అమరులైన వారి ఆనవాళ్లు, గ్రామాలలో ఎర్ర జెండా స్థూపాలుగా మనకు దర్శనం ఇస్తున్నాయని, వారి ఆశయాలను కొనసాగించ వలసిన బాధ్యత, భావితరాలపై ఉందని అన్నారు. ఈ పోరాటంలో స్థానమే లేని బీజేపీ, ఆర్ఎస్ఎస్, లు చరిత్రను వక్రీకరిస్తూ, భూమి కోసం, బుక్తి కోసం, రాచరిక పాలన, విముక్తి కోసం జరిగిన పోరాటాన్ని, హిందూ, ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా, మార్చే, ప్రయత్నలు చేస్తున్నారని, ఈ ప్రయత్నలను ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకురాలు తాటి విజయమ్మ నూతనకల్ మండల కార్యదర్శి శంకర్ రెడ్డి పల్లా సుదర్శన్ ఓరుగంటి అంతయ్య మేడే ప్రభాకర్ ఎల్లయ్య మల్లయ్య లింగయ్య సోమయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు...

## ఓటర్ జాబితాపై అఖిలపక్షసమావేశం

మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించబడును

మండల పరిషత్ అధికారి సోమ సుందర్ రెడ్డి సమావేశంలో తెలిపారు.

నేరేడుచర్ల, 17( నిజం చెపుతాం న్యూస్): ఈనెల 19న నేరేడుచర్ల మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఓటర్ జాబితాపై చర్చిండానికి అఖిల పక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సోమసుందర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు నిర్వహించే ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సమయానికి హాజరై ఏదైన సమస్య ఉంటే దృష్టికి తీసుకరావాలని కోరారు.

## పెన్ పహాడ్ మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా ప్రజా పాలన దినోత్సవం



పెన్ పహాడ్, సెప్టెంబర్ 17( నిజం చెపుతాం )

పెన్ పహాడ్ మండలంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ.. హైదరా బాద్ సంస్థానం మాత్రం మరో 13 నెలల పాటు నిజాం నిరంకుశత్వ పాలనలో మగ్గింది.

చివరికి 1948 సెప్టెంబర్ 17న భారత ప్రభుత్వ 'ఆపరేషన్ పోలో' సైనిక చర్య ద్వారా హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైంది. అయితే దీన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా' జరుపుకోవా లని ఆదేశించింది..ఈ నేపథ్యం లోనే సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ జరిపారు. పెన్ పహాడ్ పోలీస్టేషన్లో రూరల్ సీఐ సురేందర్ రెడ్డి, ఏ ఎస్సై జానకి రాములు,తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ లాలు, ఎంపీడీవో కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్,జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రసాద్, ఎంపీడీవో జంజన వెంకటేశ్వర్లు, సెర్ఫు కార్యాలయంలో అధ్యక్షురాలు మంజుల, ఏపీఎం అజయ్ నాయక్, ఏపీవో రవి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ స్రవంతి తదితరులు జెండావిష్కరణ జరిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## అన్ని దానముల కన్నా అన్నదానం మహా గొప్పది అన్నదానంతో ఆత్మసంతృప్తి



విగ్రహా అన్నప్రసాద వితరణ దాత తాళ్లపల్లి మధు

పెన్ పహాడ్ ప్రతినిధి సెప్టెంబర్ 17 నిజం చెప్తాం

అన్నదానంతో ఆత్మసంతృప్తి లభిస్తుందని విగ్రహా, అన్నప్రసాద వితరణ దాత తాళ్లపల్లి మధు అన్నారు. మండల పరిధిలోని లింగాల గ్రామంలో విఘ్నేశ్వర యూత్ సభ్యుల ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తన సహకారంతో ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన అన్నదానానికి రూ.5 వేలు విరాళం అందించిన వీర వెంకన్న, రమణ లను ఆయన అభినందించారు. అనంతరం యూత్ సభ్యులు ముందుకు వచ్చి ఇంత పెద్ద అన్నదాన కార్యక్రమం ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ రణపంగ దుర్గయ్య, దాచేపల్లి సుధాకర్, గార్లపాటి సుధాకర్ రెడ్డి, రణపంగ పుల్లయ్య, రణపంగ దుర్గయ్య, రణపంగ సైదులు, కేసిరెడ్డి శోభారెడ్డి, మాజీ సర్పంచ్ మామిడి సోమయ్య, రణపంగ కాశయ్య, రణపంగ సాలయ్య, ఇంజమూరి వెంకన్న, రణపంగ శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట ఘనత కమ్యూనిస్టులదే

-సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణ

పెన్ పహాడ్ ప్రతినిధి సెప్టెంబర్ 17 నిజం చెబుతాం

తెలంగాణ సాయుధ పోరాట ఘనత కమ్యూనిస్టులదేనని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణ అన్నారు. మండలంలోని దూపహాడ్ గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా సోమవారం అమర వీరుల చిత్రపటాల దగ్గర కొవ్వొత్తులు వెలిగించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాట చరిత్రను బీజేపీ వక్రీకరిస్తుందని ఆరోపించారు. భూమి కొరకు, భుక్తి కొరకు నైజాం నవాబుల నుండి విముక్తి కొరకు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సామాన్యులు, రైతులు ఆయుధం పట్టి పోరాడి లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచి దొరల ఏలుబడిలో నాలుగు వేల గ్రామాలను, గ్రామ స్వరాజ్యాలను నిర్మించి ఎందరో అమరులు ప్రాణత్యాగాలు చేశారన్నారు. ఆ పోరాటంలో హిందువులు, ముస్లింలు అనే బేధంలేకుండా కుల, మతాలకు అతీతంగా ప్రజలు కలసి కట్టుగా పోరాడి తెలంగాణ విముక్తి చేశారన్నారు. ఆ పోరాటానికి సంబంధం లేని బీజేపీ వాళ్ళు హిందువులు కలసి ముస్లిం రాజుకు వ్యతిరేకంగా పోరాడారని అందువల్ల అది ముస్లిముల మీదా హిందువులు సాధించిన విజయమని బీజేపీ తప్పుడు ప్రచారం చేయడం సిగ్గు చేటని అన్నారు. దూపాడు గ్రామంలో నల్లపాటి లక్ష్మీనరసయ్య, ఆనంద సోమయ్య, గుగ్గిల గురవయ్య, ఆర్తి లింగమ్మ, బాదే వెంకయ్య లు పోరాటంలో ఉన్నారని పోరాట అనంతరం నెహ్రూ సైన్యాలు గ్రామాలపై కమ్యూనిష్టు కార్యకర్తలను పట్టుకొని చెట్లకు కట్టేసి కాల్సి చంపారన్నారు. అనాటి నుండీ ఈనాటి వరకు దూపాడు ఎర్రజెండా పేదల కోసం పోరాడుతుందన్నారు. అనంతరం సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించి, కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల కమిటీ సభ్యుడు గుంజ వెంకటేశ్వర్లు, నాయకులు చింతమల మట్టయ్య, గ్రామ శాఖ కార్యదర్శి మాతంగి వెంకన్న, గుగ్గిళ్ళ చంద్రయ్య, గుగ్గిల జనార్ధన్, పిచ్చయ్య, గుంజ ఉదయశ్రీ, మేకల సరిత, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## మహా రుద్ర అభిషేక కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ

-మహా రుద్ర అభిషేక కార్యక్రమ స్థల పరిశీలన

హుజూర్నగర్ సెప్టెంబర్ 17 (నిజం చెబుతాం)

హుజూర్ నగర్ లోని ఎన్ ఎస్ పి క్యాంపు ఉన్నత పాఠశాల ప్రాంగణం లో అక్టోబర్ 27న నిర్వహించు మహా రుద్రాభిషేక కార్యక్రమకి ముఖ్య అతిథి బాబా శిష్యులు లక్ష్మి నారాయణా, రాజా వర్మ విచ్చేసి మహా రుద్రాభిషేక పోస్టర్లు ఆవిష్కరించి అనంతరం వారు మాట్లాడుతూ హుజూర్ నగర్ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా 8 అడుగుల మట్టి శివలింగానికి 200 కిలోల పసుపు 200 కిలోల కుంకుమ 300 కిలోల భస్మం 200 కిలోల గంధం 150 కిలోల గంధ సింధూరం ఆరు క్వింటాల పూలు 10 కేజీల నెయ్యి 10 కేజీల తేనె ద్రవ్యాలతో ఆ మహాదేవునికి అత్యంత భారీగా మహా రుద్రాభిషేకం నిర్వహించటం ఈ మహా కార్యానికి రూపుదిద్దుకున్నటువంటి చరిత్ర చిరస్థాయిలో మిగిలిపోతుందని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆదిదేవుడు ఆశీస్సులు ఎప్పుడూ నిరంతరం ప్రజల పట్ల ఉండాలని వారు అన్నారు .

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# యర్రగొండపాలెంలో ఘనంగా స్వచ్ఛతా నే సేవ - 2024 కార్యక్రమం




నిజం న్యూస్ సెప్టెంబర్ 16(ఎర్రగొండపాలెం ప్రతినిధి)ముఖ్యమంత్రి చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు యర్రగొండపాలెం పట్టణంలో స్వచ్ఛత నే సేవ -2024 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న . డి ఎల్ డి ఓ సాయికుమార్ కార్మికులు ఎన్సిసి విద్యార్థులు మానవహారంగా ఏర్పడి ప్రజలతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అధికారులు, నాయకులు స్వచ్ఛత శ్రమదానం చేశారు. కార్యక్రమంలో ఎస్సై చౌడయ్య , పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి. ఎంఈఓ ఆంజనేయులు సర్పంచ్ అరుణాబాయి టీడీపీ పట్టణ అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి.(మ్యాక్స్) మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్ వేగినాటి శ్రీను తోట మహేష్ నాయుడు. త్రిపురాంతకం బాలా త్రిపుర సుందరి దేవి టెంపుల్ చైర్మన్ గోళ్ళ సుబ్బారావు .ఒంగోలు ఆదిరెడ్డి గారు, మూడో వార్డు మెంబర్ చేదూరి కిషోర్ , నక్క రాములు , ఆతుకూరి కిష్టయ్య తెలుగు యువత నాయకులు వలలి , ఆదినారాయ నా ఎన్సిసి సత్యనారాయణ , ఇతర కూటమి నాయకులు, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీలు, అధికారులు, వార్డు మెంబర్లు, . ఎన్సిసి విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు...

## ఎస్కేయును గ్రీన్ యూనివర్సిటీగా రూపుదిద్దుతాం: ఇంచార్జ్ వీసీ



నిజం చెపుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 17: శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీని గ్రీన్ యూనివర్సిటీగా రూపుదిద్దుతామని ఎస్కేయూ ఇన్చార్జ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అనిత పేర్కొన్నారు. మంగళవారం శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల వద్ద 2000 మొక్కలు నాటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రెక్టార్ ప్రొఫెసర్ వెంకటనాయుడు, రిజిస్టర్ డాక్టర్ రమేష్ బాబు తో కలిసి వీసీ మొక్కలు నాటారు.

## పర్యాటక అవార్డుల కోసం దరఖాస్తుల ఆహ్వానం



నిజం చెప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 17: ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా పర్యాటక అవార్డుల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పర్యాటక శాఖ అధికారి విజయకుమార్ బాబు పేర్కొన్నారు.పర్యటక సంబంధిత 38 రకాల విభాగాల్లో 41 అవార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. ఏపీ టూరిజం.గవర్నమెంట్. ఇన్ వెబ్సైట్లో అప్లికేషన్ డౌన్లోడ్ చేసుకొని ఏపీ టూరిజం అథారిటీ విజయవాడకు ఈనెల 22వ తేదీలోపు పంపాలన్నారు.

## కొనసాగుతున్న పాఠశాల విద్యార్థులకు నేత్ర పరీక్షలు



విద్యార్థులందరూ నేత్ర పరీక్షలు చేయించుకోవాలి ....జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ డా సుకుమార్ బాబు

పార్వతీపురం సెప్టెంబరు 17(నిజం చెపుతాం ప్రతినిధి) : రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 1 వ తేదీ నుండి అక్టోబర్ 31 వరకు జరగనున్న పాఠశాల విద్యార్థుల కంటి పరీక్షలు కార్యక్రమం లో భాగంగా జిల్లాలో వున్న ప్రభుత్వ మరియు ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆదేశాల మేరకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి డా జీరు నగేష్ రెడ్డి పర్యవేక్షణలో జిల్లాలో పనిచేస్తున్న నేత్ర వైద్య అధికారులు, నేత్ర వైద్య సహాయకులు ద్వారా నేత్ర పరీక్షలు నిర్వహిస్తున్నట్లు, ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 34550 మంది విద్యార్థులకు నేత్ర పరీక్షలు చేసి 1022 మంది కి దృష్టి దోషం వున్నట్లు గుర్తించారు. ఈ విద్యార్థులకు ప్రభుత్వం త్వరలో ఉచితంగా కళ్ళజోళ్లు పంపిణీ చేస్తామని అలాగే నేత్రాలకు సంబంధించి ఎటువంటి శస్త్ర చికిత్సలు అవసరమైతే వారికి ఉచితంగా ప్రభుత్వ మరియు కార్పొరేట్ ఆసుపత్రులలో చికిత్సలు చేయనున్నట్లు దృష్టి దోషం వుండి కళ్లజోళ్ళు వాడుతున్న విద్యార్థులకు మరల నేత్ర పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. మెల్లకన్ను మరియు గాయాల వలన వచ్చే కేటరాక్ట్ శస్త్ర చికిత్సలు కోసం పలు సూచనలు చేశారు.

# స్వచ్ఛ భారతదేశం జిల్లా నుండే మొదలు కావాలి




పార్వతీపురం, సెప్టెంబర్ 17(నిజం చెపుతాం ప్రతినిధి) : భారతదేశం స్వచ్ఛత వైపు అడుగులు వేస్తోందని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. మంగళవారం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక ఆర్.టి.సి కాంప్లెక్స్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అక్టోబర్ 2 వరకు జిల్లాలో పలు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో సంపూర్ణ స్వచ్ఛ గ్రామం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు.

చెత్త రహిత సమాజాన్ని తీర్చిదిద్దాలని కలెక్టర్ అన్నారు. స్వచ్ఛత కార్యకలాపాల స్ఫూర్తి స్వచ్ఛందత, శ్రమదాన్ లో భాగంగా బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, కంటోన్మెంట్ బోర్డులు, బీచ్‌లు, పర్యాటక ప్రదేశాలు, జంతు ప్రదర్శనశాలలు, జాతీయ పార్కులు, అభయారణ్యాలు, చారిత్రక స్మారక చిహ్నాలు, వారసత్వ ప్రదేశాలు, రివర్ ఫ్రంట్‌లు, ఘాట్‌లు, డ్రెయిన్‌లు, నల్లాలు మొదలైన జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాలపై స్వచ్ఛతా సేవా కార్యక్రమం దృష్టి సారించాలన్నారు.

పరిసరాలను పరిశుభ్రం చేసుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం ద్వారా ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చున్నారు. డెంగీ, మలేరియా వంటి వ్యాధుల నుంచి పరిరక్షించుకోవచ్చని తెలిపారు. నీటి కాలుష్యాన్ని నియంత్రించవచ్చని పేర్కొన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.స్వచ్ఛ భారత్ నిర్మించాలనే బాపు కలను నెరవేర్చాలని జిల్లా వాసులకు కలెక్టర్ పిలుపునిచ్చారు.

గ్రామాల్లో పరిశుభ్ర వాతావరణం కోసం రోజుకో కార్యక్రమం చొప్పున నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ మేరకు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని, వాటిని అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా సమస్యలకు పరిష్కారం చూపాలని కలెక్టర్ అన్నారు. ఈ 14 రోజులు పాటు చేపట్టే కార్యక్రమాలు విజయవంతం కావాలన్నారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువతీ యువకులు, స్వచ్ఛంద సంస్థలు, సీనియర్ సిటిజన్స్, వ్యాపారవేత్తలు కార్యక్రమములో భాగస్వామ్యులు కావాలని కలెక్టర్ కోరారు. స్వచ్ఛ మన్యం జిల్లాగా తీర్చిదిద్దాల్సిన భాద్యత అందరిపైనా ఉందన్నారు. స్వచ్ఛ జిల్లా, మండలాలు, గ్రామాలుగా రూపుదిద్దుటకు సహకారాన్ని అందించాలని కోరారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగస్తులు కలిసికట్టుగా పాల్గొని స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె శ్రీనివాస్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డా. టి జగన్మోహన రావు, ఎన్ జి ఓ సంఘం అధ్యక్షుడు జీవి ఆర్ ఎస్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# పార్వతీపురంలో పారిశుద్ధ్యన్ని పట్టించుకోండి



24/7 పారిశుద్ధ్య పనులకు శ్రీకారం చుట్టాలి

జీ. ఓ. నెం.279 ప్రకారం సిబ్బందిని నియమించాలి

కాలం చెల్లిన వాహనాలు స్థానంలో కొత్త వాహనాలు కొనుగోలు చేయాలి

జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుడు

పార్వతీపురం సెప్టెంబరు 17(నిజం చెపుతాం ప్రతినిధి) : పార్వతీపురంలో పారిశుధ్యాన్ని పట్టించుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుడు కోరారు. మంగళవారం ఆయన పార్వతీపురంలో విలేకరులతో మాట్లాడుతూ పార్వతీపురంలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందన్నారు. జిల్లా కేంద్రం అయ్యాక పారిశుద్ధ్య సిబ్బందిపై పని ఒత్తిడి పెరిగిందన్నారు. మున్సిపాలిటీకి సరిపడా పారిశుధ్య సిబ్బంది లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో... కొత్తగా జిల్లా ఏర్పడటం, జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు పలు జిల్లా అధికారుల కార్యాలయాలు రావడంతో ఇక్కడ సిబ్బంది అక్కడ కూడా సేవలు అందించాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో సిబ్బంది సరిపడక పట్టణంలో పారిశుధ్య నిర్వహణ లోపించిందన్నారు . ముఖ్యంగా జీవో నెంబర్ 279 ప్రకారం అయినా సిబ్బందిని నియమించాలన్నారు. ప్రతిరోజు పార్వతీపురంలో తయారయ్యే 25 మెట్రిక్ టన్నుల చెత్తను తరలించేందుకు ఉన్న సుమారు 122 మంది సిబ్బంది సరిపడక పారిశుధ్య నిర్వహణ ఇబ్బందులు తప్పడం లేదన్నారు. 279 జీవో ప్రకారం 2018లో 65 మంది పారిశుద్ధ్య సిబ్బంది అదనంగా అవసరం ఉందని అప్పట్లో అధికారులు ప్రభుత్వానికి నివేదిక సమర్పించారన్నారు. ఇప్పుడు జిల్లా ఏర్పడ్డాక కనీసం వందమంది అయినా అదనపు పారిశుధ్య పనివారిని నియమించాల్సి ఉందన్నారు. ఇదిలా ఉండగా ఐదు కాలం చెల్లిన ట్రాక్టర్లతో కాలం వెళ్ళబుచుతున్నారన్నారు. వాటి స్థానంలో కొత్తవి కొనుగోలు చేసి, అవసరానికి తగ్గట్టు మరికొన్ని సమకూర్చాలన్నారు. ప్రతిరోజు జిల్లా అధికారుల పర్యటనలు, రాజకీయ నాయకుల సమావేశాలు తదితర వాటికి ఉన్న సిబ్బందినే వినియోగించడం వలన వీధుల్లో పారిశుధ్య పనులు అటకెక్కుతున్నాయన్నారు. మున్సిపాలిటీలో మెయిన్ రోడ్డుతో పాటు గుడ్ షెడ్ రోడ్డు, చర్చ్ వీధి, జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఐటీడీఏ కార్యాలయం, పాత బస్టాండు, కొత్తవలస, జిల్లా ఆసుపత్రి రోడ్లు తదితర ప్రాంతాలలో 24/7 పారిశుద్ధ్య సేవలు ప్రారంభించాలన్నారు. రోజుకు మూడుసార్లు స్వీపింగ్, బ్రెస్సింగ్, లిఫ్టింగ్ కార్యక్రమాలను చేపట్టాలన్నారు వీటితోపాటు క్లోరినేషన్ పనులు, కాలువలో మురుగు తీత పనులు, ఫాగింగ్ తరచూ చేయాలన్నారు. మలేరియా, డెంగ్యూ దోమలు విజృంభిస్తున్న తరుణంలో మున్సిపాలిటీలో 24/7 పారిశుద్ధ్య పనులు అత్యవసరమన్నారు. ఇక ఉన్న రెండు కంపెక్టర్స్ లో ఒకటి మరమ్మతుకు గురికావడంతో ఇబ్బందులు తప్పడం లేదన్నారు. 5 టన్నుల వాటికి బదులుగా 12 టన్నుల కంపక్టర్స్ కొనుగోలు చేయాలన్నారు. కంపెక్టర్లు సరిపడా లేకపోవడంతో సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారన్నారు పెరిగిన పట్టణ జనాభా కు అనుకూలంగా సిబ్బందిని నియమించి, పార్వతీపురం లో చక్కని పారిశుద్ధ్యన్ని అందించేందుకు ఉన్నతాధికారులు పాలకులు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## పుట్టిన గ్రామానికి రుణం తీసుకున్న గ్రామస్తుడు.





నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)17- సెప్టెంబర్ గుంటూరు జిల్లా,పొన్నూరు మండలం తాళ్లపాలెం గ్రామంలో పురాతన బ్రిడ్జి శిథిలావస్థకు చేరింది. గ్రామస్తులు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన సమస్యను పరిష్కరించకపోవడంతో గ్రామానికి చెందిన పోకల ధర్మయ్య చిన్న కుమారుడు హైకోర్టు న్యాయవాది పోకల సుబ్బారావు బ్రిడ్జి శిథిలావస్థను గుర్తించి సొంత ఖర్చులతో మరమ్మతులు చేసి అందంగా రంగులు వేయించాడు. ఈ బ్రిడ్జి దండమూడి ఆరమండ- కట్టెంపూడి ఆలూరు గ్రామాలకు ప్రధాన రహదారిగా ఉండటం గమనార్హం.

## స్వచ్ఛభారత్ అందరి లక్ష్యం: ఆర్టీసీ డిఎం అజిత కుమారి.





నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)17- సెప్టెంబర్ గుంటూరు జిల్లా,పొన్నూరు పట్టణం లోని ఆర్టీసీ డిపోలో మంగళవారం రాష్ట్ర ప్రజా రవాణా విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛతే సేవ పక్షోత్సవాల కార్యక్రమం జరిగింది. ఆర్టీసీ డిఎం అజిత కుమారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వచ్ఛభారత్ కు కృషి చేయాలని పిలుపునిచ్చారు. డిపో సిబ్బందితో కలిసి స్వచ్ఛతే సేవ పక్షోత్సవాల ప్రమాణం చేశారు. ప్రతి ఒక్కరు వారానికి రెండు గంటలు స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ పిలుపును నెరవేర్చాలన్నారు.

## భారత్ ఐటిఐ నందు జాబ్ మేళా.. 47 మంది ఎంపిక..






నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)17- సెప్టెంబర్ గుంటూరు జిల్లా,నిడుబ్రోలు భారత్ ఐటిఐ కళాశాలలో మంగళవారం జాబ్ మేళా నిర్వహించారు. 2022-23 ఐటిఐ పూర్తి చేసిన 60 మంది విద్యార్థులు పైగా ఈ జాబ్ మేళాలో పాల్గొన్నట్లు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ వై. బాబ్జి ప్రసన్న కుమార్ తెలిపారు. ముఖ్య అతిథిగా జిల్లా సెలక్షన్ కమిటీ కన్వీనర్ రావి చిన్న వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. కోల్గేట్ మహీంద్రా, ఫైబర్ నెట్ ,పామోలి ,టి హెచ్ కె ,యూనిజం కంపెనీల తరఫున ప్రతినిధులు పాల్గొని 47 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. గూడవల్లి ప్రభుత్వ ఐటిఐ కాలేజ్ ప్రిన్సిపల్ రావి శ్యాంప్రసాద్, కళాశాల సిబ్బంది ఎంపికైన విద్యార్థులను అభినందించారు. అనంతరం ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన 4.0 నందు శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.

# పొన్నూరు ప్రభుత్వ వైన్ షాపులో చోరీ నిందితుడు అరెస్ట్...



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)17- సెప్టెంబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు పట్టణం బాపట్ల బస్టాండ్ వద్ద మద్యం దుకాణంలో జరిగిన చోరీ కేసును పోలీసులు ఛేదించారు. దుకాణంలో పనిచేసే సందీప్ అనే వ్యక్తి దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించి అతన్ని అరెస్టు చేశారు. మంగళవారం ఎస్పీ సతీష్ కుమార్ గుంటూరు కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. రూ.9,51, 460 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు తెనాలి డిఎస్పీ జనార్ధన్ రావు పొన్నూరు అర్బన్ సీఐ రవి కిరణ్ పాల్గొన్నారు.

# వరద బాధితులకు సంగం డెయిరీ రూ.50 లక్షల విరాళం.



నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)17- సెప్టెంబర్

గుంటూరు జిల్లా,విజయవాడ వరద బాధితుల సహాయార్థం చేబ్రోలు వడ్లమూడి సంగం డెయిరీ నిధుల నుండి రూ. 50 లక్షల విరాళాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేశారు. మంగళవారం సీఎం క్యాంపు కార్యాలయంలో ఈ విరాళాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు పాలకవర్గ%శీ% సభ్యులతో పాటు పొన్నూరు ఎమ్మెల్యే, సంగం డేయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అందించారు.

## టిడిపిలోకి ఆళ్ల నాని ..?



ఏలూరు సెప్టెంబర్ 17 (నిజం పత్రిక ప్రతినిధి) వైకాపా మాజీ డిప్యూటీ సీఎం, ఏలూరు మాజీ ఎమ్మెల్యే టిడిపిలో చేరనున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ మేరకు నారా లోకేష్ తో మంటనాలు సాధిస్తున్నట్లు సమాచారం. 2024లో ఏలూరు నియోజకవర్గం నుండి వైకాపా ఎమ్మెల్యేగా పోటీ చేసి కూటమి అభ్యర్థుల చేతిలో ఓటమి చెందారు. అనంతరం ఆయన వైకాపా సభ్యత్వానికి, పార్టీకి రాజీనామా చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత నియోజకవర్గంలో మారుతున్న సమీకరణాల నేపథ్యంలో ఆయన తెదేపా తీర్థం తీసుకోవడానికి ఆసక్తి కనబరుస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. ఈ మేరకు ఈనెల 27న ముహూర్తం నిర్ణయించినట్లు తెలుస్తోంది. కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్సీ, లేదా రాజ్యసభ లో సముచిత స్థానం కోరినట్లు దీనికి తెదేపా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు అనుచర వర్గాల్లో ప్రచారం అందుకుంది. ఆళ్ల నాని మొదటి నుంచి వివాద రహితడని నియోజకవర్గంలో పేరు ఉంది. వైకాపా ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం గా కరోనా సమయంలో ఆయన ఆరోగ్యశాఖ మంత్రిగా పనిచేశారు. ఇటీవల కార్యకర్తలు, క్యాడర్ కోరిక మేరకు కోటమీ ప్రభుత్వంలో చేరేందుకు ఆసక్తి కనబరుస్తున్నట్లు తెలిసింది. ఆయనతోపాటు ఏలూరు నగరపాలక సంస్థ నుండి సుమారు పదిమంది వైకాపా కార్పొరేటర్లు కూడా వైకాపాల్లో చేరేందుకు ఆసక్తి కనబరుస్తున్నట్లు చెబుతున్నారు.

# ముఖ్యమంత్రి డిప్యూటీ సీఎం చిత్రపటాలు అందజేత.





నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)17- సెప్టెంబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు టౌన్ 31 వార్డులో ఉన్న ప్రభుత్వ వైద్యశాల నందు మరియు మండల పరిషత్ కార్యాలయం నందు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటాలను అధికారులు అందజేసి ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శిలు తాళ్లూరి అప్పారావు, దేశంశెట్టి సూర్య, మరియు ఆకుల గోపి, సొంగ సత్యనారాయణ, చెక్క శ్రీనివాసరావు, పత్తి సుధీర్, పల్లచోళ్ళ చక్రధర్, తెలుగుదేశం నాయకులు బండ్లమూడి చింపిరి, మరియు వైద్య సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు

# డిప్యూటీ మేయర్ పదవి రేసులో 5 గురు కార్పొరేటర్లు



ఏలూరు సెప్టెంబర్ 17( నిజం పత్రిక ప్రతినిధి) : ఏలూరు నగరపాలక సంస్థలో రసవత్తర రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. నగర మేయర్ దంపతులు నూర్జహాన్ పెదబాబు ఇప్పటికే ఎమ్మెల్యే బడేటి చంటి సారధ్యంలో తెదేపా తీర్థం తీసుకున్నారు. 2013లో జరిగిన నగరపాలక సంస్థ ఎన్నికలలో అప్పటి ఎమ్మెల్యే బడేటి బుజ్జి ఎస్ఎన్ఆర్ నూర్జహాన్ దంపతులను తెదేపాలో చేర్చుకొని ఎస్ఎన్ఆర్ పెదబాబు ఆయన సతీమణిని మేయర్ అభ్యర్థిగా ప్రకటించారు. తదుపరి జరిగిన రాజకీయ పరిణామాల్లో 2019 సాధారణ ఎన్నికలకు ముందు ఎస్ఎంఆర్ దంపతులు వైకాపాలో చేరారు. అప్పటి నగరపాలక సంస్థ ఎన్నికల్లో 47 మంది కార్పొరేటర్లతో మేయర్ పీఠాన్ని దక్కించుకున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మేయర్ దంపతులు తిరిగి సొంతగూటికి చేరుకున్నారు. వీరితో పాటు కొంతమంది వైకాపా కార్పొరేటర్లు వైకాపాకు గుడ్ బై చెప్పి తెదేపాలో చేరారు. ఈనెల 27న మరో ముప్పై మంది కార్పొరేటర్లు నారా లోకేష్ సమక్షంలో తెదేపా తీర్థం పుచ్చుకోవడానికి ముహూర్తం నిర్ణయించారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ మేయర్లుగా గుడిదేసి శ్రీనివాస్, నూకపెయ్యి సుధీర్ బాబు డిప్యూటీ మేయర్ల పదవులకు రాజీనామా చేశారు. ఖాళీ అయిన డిప్యూటీ మేయర్ల స్థానాలకు ఐదు గురు కార్పొరేటర్లు రేసులో ఉన్నారు. వారిలో టిడిపి నుంచి 28వ డివిజన్ కార్పొరేటర్ తంగిరాల అరుణ, 47వ డివిజన్ నుంచి వందనాల దుర్గ భవాని, వైకాపా నుండి పోటీ చేసి గెలుపొందిన 31 డివిజన్ కార్పొరేటర్ పప్పు ఉమామహేశ్వరరావు, 12వ డివిజన్ నుంచి కర్రీ శ్రీనివాసరావు, 15వ డివిజన్ నుంచి తంగెళ్ల రామ్మోహన్ రావు డిప్యూటీ మేయర్ పదవిని ఆశిస్తున్నారు. అయితే ఖాళీ ఏర్పడిన రెండు డిప్యూటీ మేయర్ స్థానాలను బిసి, ఎస్సీ సామాజిక వర్గాలకు చెందినవారు రేసులో ఉన్నారు. సామాజిక వర్గాల వారీగా చూస్తే ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన 28వ డివిజన్ కార్పొరేటర్ ఎక్కువ మెజారిటీతో గెలుపొందారు అనే విషయం తెరపైకి వచ్చింది. అయితే ఖాళీ ఏర్పడిన డిప్యూటీ మేయర్ స్థానాలకు సామాజిక వర్గాల కు సమన్యాయం చేస్తారా? పార్టీలకు ప్రాధాన్యత ఇస్తారా? లేదా అభ్యర్థులకు ప్రాధాన్యత ఇస్తారా అనే విషయం వేచి చూడాల్సి ఉంది.

# గత ప్రభుత్వంలో వైసిపి నాయకులు అండదండలతో తహసిల్దా రెవిన్యూ అధికారులు చట్ట వ్యతిరేక విధానాలు



పుల్లలచెరువు మండలం సిద్దెనపాలెంలో విచారణ చేపట్టిన మార్కాపురం సబ్ కలెక్టర్ . బి సహదిత్ వెంకట త్రివి నాగ్

పుల్లలచెరువు మండలం సిద్దినిపాలెం లో మార్కాపురం సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తున్న గ్రామస్తులు ఊరిని తాకట్టు పెట్టిన వైసీపీ నాయకుడు పై విచారణ.

సిద్దిన్నపాలెంలో రికార్డులు పరిశీలించిన మార్కాపురం సబ్ కలెక్టర్ .బి సాహిత్ వెంకట త్రివినాగ్.

నిజం న్యూస్ సెప్టెంబర్ .17. (ఎర్రగొండపాలెం ప్రతినిధి) ప్రకాశం జిల్లా .పుల్లలచెరువు మండలం సిద్ధినిపాలెం గ్రామాన్ని .తాకట్టు పెట్టిన వైసీపీ నాయకుడు పై. మార్కాపురం సబ్ కలెక్టర్ విచారణ చేపట్టారు .మంగళవారం .ఐటీవరం పంచాయతీలో నీ .సిద్దినపాలెంలో అధికారులతో కలిసి ఆయన రికార్డులు పరిశీలించారు . ఈ సందర్భంగా సిద్దినపాలెం గ్రామస్తుడు మాట్లాడుతూ సిద్దినపాలెం గ్రామంలో. యు.4.32. సెంట్లు భూమిని గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు గడ్డం సుబ్బయ్య అనే వ్యక్తి ముటుకుల సొసైటీలో తాకట్టు పెట్టారని అన్నారు .ఇదేమని ప్రశ్నించిన గ్రామస్తులపై .దాడులు చేశారని అన్నారు .గ్రామస్తులు బోర్లను పు చ్చి వేశారని అన్నారు .ప్రశ్నించిన వారిని.10 .లక్షలు ఇస్తేనే ఊర్లో ఉండండి లేదంటే వెళ్లిపోండి అని.12. ఓసి కుటుంబాలను ఊరి నుంచి తరిమి వేశారని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామంలోని ప్రభుత్వ భూమిలో దర్జాగా చాపల చెరువు వేసి సాగు చేస్తున్న అధికారులు వత్తాసు పలికారని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు .సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఐటీవరం రెవిన్యూ సర్వేనెంబర్.296. సిద్ధన పాలెం గ్రామంలో.యు.4.32. సెంట్లు భూమిని ఆన్లైన్ చేసుకున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. ఆన్లైన్ చేసుకున్న భూమిని ముటుకుల సొసైటీలో.దస్త నెంబర్.2510/2020. తనక. దస్తావేజుగా రిజిస్టర్ చేసి. రూ.3 లక్షలు లోన్ తీసుకున్నట్లు ఫిర్యాదు అందిందని అన్నారు. రికార్డులు పరిశీలించి ప్రజలకు తగు న్యాయం చేస్తా నాని తెలిపారు ఆయన వెంట తాసిల్దార్ మహమ్మద్ నయీమ్ అహ్మద్ ఉన్నారు.

# మాజీ సర్పంచ్ ధనావత్ హేమానాయక్ మృతి.. ప్రముఖులు నివాళులు

మిర్యాలగూడ సెప్టెంబర్ 17 (నిజం న్యూస్)

సీనియర్ బంజారా ముద్దుబిడ్డ, మిర్యాలగూడ మండలం భల్లు నాయక్ తండకు చెందిన మాజీ సర్పంచ్ ధనావత్ హేమానాయక్ గారు ఈరోజు అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ వార్త తెలియగానే పలువురు ప్రముఖులు హేమానాయక్ గారి నివాసానికి చేరుకుని, ఆయన పార్ధివదేహానికి పూలమాల వేసి తమ గౌరవాన్ని తెలిపారు.మాజీ శాసనసభ్యులు తిప్పన విజయసింహారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, దామరచర్ల మాజీ జెడ్పిటిసి ఆంగోతు లలితా హాజరాం నాయక్, ఇంజం శ్రీధర్, మాజీ సర్పంచులు ధనావత్ సూర్య నాయక్, జటావత్ వినోద్ నాయక్ తదితరులు హేమానాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి బాధను పంచుకున్నారు.ఈ సందర్భంలో నాయకులు ధనావత్ డాకు నాయక్, ధనావత్ నాగు నాయక్, వాంకుడోత్ అఖిల్ నాయక్ వంటి వారు కూడా హాజరై, హేమానాయక్ గారి సేవలను స్మరించుకున్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ విశ్వకర్మ భగవాన్ జయంతి

విశ్వకర్మ సంఘం సభ్యులు...

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 17(నిజం చెపుతాం)

శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి కార్యక్రమాన్ని శుభ మంగళవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని విశ్వకర్మ హాస్టల్ సంఘ భవనంలో వడ్రంగి సహకార సంఘ కార్యాలయంలో విశ్వకర్మ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విశ్వకర్మ భగవానుని చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ సంఘం నాయకులు మాట్లాడుతూ..విశ్వకర్మల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం 1000 కోట్లతో ప్రత్యేక విశ్వకర్మ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. బ్రహ్మం గారి గుడి పంతులు బ్రహ్మచారి ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం ట్రస్ట్ శాశ్వత సభ్యులు కుందారపు కృష్ణాచారి, కేమోజు అంజయ్య సార్, కార్యదర్శిలు వెల్దుర్తి రఘునాథ్,సొల్లేటి గోవర్ధన చారి, మనుమయ సంఘం జిల్లా అధ్యక్షుడు ఒడ్లోజు ఉపేంద్ర చారి,వడ్రంగి సహకార సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటాచారి, స్వర్ణకార సంఘం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి తంగేళ్లపల్లి శ్రీనివాస్ చారి,కటిక మూజు ప్రతాప్,బ్రహ్మాచారి, నరేందర్,కుందారపు ప్రవీణ్,ఆంజనేయులు, నాగార్జున చారి అంజనేయులు గోపాల్ జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో ఎన్ హెచ్ ఏ ఐ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసిన మున్సిపల్ చైర్మన్



ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూచనల మేరకు ఎన్ హెచ్ ఏ ఐ అధికారులతో ఊర చెరువు గురించి చర్చించిన చైర్మన్ వెన్ రెడ్డి రాజు

చౌటుప్పల్,సెప్టెంబర్ 17(నిజం చెపుతాం):

చౌటుప్పల్ పట్టణంలో జాతీయ రహదారికి ఆనుకొని ఊర చెరువు నుండి దిగువ భాగానికి వరద కాల్వ నిర్మాణం విషయం పై మంగళవారం రోజున ఎన్ హెచ్ ఎ ఐ అధికారులతో మున్సిపల్ చైర్ పర్సన్ వెన్ రెడ్డి రాజు సమావేశం అయ్యారు.ప్రజల నుంచి వెళ్ళువెత్తుచున్న అనుమానాలు, అపోహలు వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూచనల మేరకు ఎన్ హెచ్ ఏ ఐ అధికారులతో చర్చించారు. భవిష్యత్తులో పొంచివున్న ముప్పు నుండి ఊరచెరువు లోకి వచ్చే నీటిని నేరుగా కాల్వ ద్వారా సర్వీస్ రోడ్డు గుండా క్రింది భాగానికి సులువుగా వెళ్ళే విధంగా డిజైన్ చేయాల్సిన ఆవశ్యకత ను ఎన్ హెచ్ ఎ ఐ ఇంజనీరింగ్ టీం కు మున్సిపల్ చైర్ పర్సన్ వెన్ రెడ్డి రాజు వివరించారు.ప్రస్థుతం నిర్మిస్తున్న డిజైన్ లో కేవలం 2 మీటర్ల వెడెల్పు 1.5మీటర్ల లోతుతో వచ్చే వరద కాల్వకు సరిపడదని దానిని మార్చి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా డిజైన్ చేయాలని కోరారు. అనంతరం ఊర చెరువు ప్రాంతాన్ని సందర్శించి క్షేత్ర స్థాయిలో పరిస్థితిని అధికారులకు వివరించారు.నీటి పారుదల అధికారులతో ఫోన్ లో మాట్లాడించి వాస్తవ వివరాలను తెలియజేశారు.ఇందుకు సంబంధించి ఎగువ భాగం నుండి వచ్చే నీటి ప్రవాహం వివరాలను లిఖిత పూర్వకంగా అందించాలని మున్సిపల్ చైర్ పర్సన్ కోరారు.ఇట్టి విషయము పై ఎన్ హెచ్ ఎ ఐ సాంకేతిక బృందం తప్పకుండా వాస్తవ పరిస్థితులకు అనుగుణంగానే ఉన్నతాధికారులకు వివరించి చర్యలు తీసుకుంటామన్నారుకాగా చౌటుప్పల్ ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు చేపడతామని తెలియజేశారు.ఈ కార్యక్రమములో ఎన్ హెచ్ ఎ ఐ టీం నిపుణులు శ్రీ రాధే శ్యాం,రవి రాజ్,ఇతర అధికారులతో పాటు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బత్తుల శ్రీశైల,బొడిగే బాలక్రిష్ణ ,11 వార్డు కౌన్సిలర్ శ్రీ పోలోజు శ్రీధర్ బాబు,ఎండి బాబా షరీఫ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వియోచన దినోత్సవం

,సెప్టెంబర్ 17(నిజం చెపుతాం):

తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బిజెపి మునుగోడు మండల అధ్యక్షులు పెంబళ్ళ జానయ్య గారి ఆధ్వర్యంలో జాతీయ పతాక జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. అనంతరం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భూ జన్మదిన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దర్శన వేణు కుమార్, జిల్లా కార్యదర్శి బుడిగేఅశోక్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి మాదగొని నరేందర్ గౌడ్, అసెంబ్లీ కో కన్వీనర్ కాసాల జనార్దన్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు కర్నాటి లింగయ్య, మండల ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి సతీష్, మోగిదాల శంభు, మండల దళిత మోర్చా అధ్యక్షుడు పందుల యాదయ్య, ప్రధాన కార్యదర్శులు వడ్డేపల్లి శంకర్, పందుల నరేష్, ఓ బి సి మోర్చా మండల ప్రధాన కార్యదర్శి నెల్లికంటిరమేష్ యాదవ్, వేముల శ్రీరంగం, బొజ్జ రాములు, దొడ్డి నరసింహ తదితరులు పాల్గొన్నారు...

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పై జాతీయ పతాకాన్ని ఎగరవేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 17 వనపర్తి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగరవేయడం జరిగింది.తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి గారి ప్రీతం, వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణకు వనపర్తి జిల్లాకు వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి గారి ప్రీతం కి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి బొకే ఇచ్చి శాలువా కప్పి ఘనంగా సన్మానం చేయడం జరిగింది.వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందిల్స్ లో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నంది హిల్స్ దగ్గర జాతీయ పతాకాన్ని ఎగరవేయడం జరిగిందిఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షులు మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ మున్సిపల్ కౌన్సిలర్స్ వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళ వికలాంగుల మత్స్యకార సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ ఉద్యమకారులు సేవాదళ్ ఐ ఎన్ టి యు సి కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## - ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
## - హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్
## - ముగ్గురికి కారుణ్య నియామక పత్రాల అందజేత
## -టి. ప్రైడ్ ద్వారా లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ





సిరిసిల్ల, సెప్టెంబర్ 17(నిజం చెపుతాం)ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో తెలంగాణ అమరవీరులకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్, ఎస్పీ నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. సెప్టెంబర్ 17, 1948లో తెలంగాణ నాటి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో ఐక్యమై 76 సంవత్సరాలు పూర్తి చేసుకుని 77 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ రోజును తెలంగాణ ప్రజా పాలన వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకుంటున్నమన్నారు.1948 సెప్టెంబర్ 17న సువిశాల భారత దేశంలో తెలంగాణ అంతర్భాగమైన రోజు స్వతంత్ర్య భారతావనిలో 60 ఏండ్ల స్వీయ అస్తిత్వం కోసం ఉద్యమించి స్వరాష్ట్రంగా అవతరించిన తెలంగాణ నేడు అభివృద్ధి పథంలో ముందంజలో ఉన్నదని చెప్పడానికి చాలా సంతోషంగా ఉంది. ప్రజల ఆకాంక్షల అనుగుణంగా రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరిందన్నారుగౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం సెప్టెంబర్ 17 వ తేదీని తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తోంది. ఈ ప్రజాప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయహస్తం హామీలను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచే అమలుచేయడం ప్రారంభించిందన్నారు.

### మహాలక్ష్మి పథకం అమలు...

హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను ప్రభుత్వం ఏర్పాటైన 48 గంటల్లోనే అమలు ప్రారంభించి చరిత్ర సృష్టించింది. ఆడబిడ్డలకు తొలి ప్రాధాన్యత ఇస్తూ... ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాం. ఈ పథకం ద్వారా ఇప్పటి వరకూ రాష్ట్రంలో 87 కోట్ల 12 లక్షల ఉచిత ప్రయాణాలు మహిళలు చేశారు. తద్వారా మహిళలకు 2 వేల 958 కోట్ల రూపాయలు ఆదా చేయగలిగాం.ఈ పథకం కింద జిల్లాలో ఇప్పటి వరకూ 1 కోటి 30 లక్షల 67 వేల మంది మహిళలు ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. దీనిద్వారా మహిళలకు రూ.51 కోట్ల 80 లక్షల లబ్ధి చేకూరింది.

### రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపు....

రాష్ట్రంలో నిరుపేదలు సైతం కార్పోరేట్ ఆసుపత్రికి వెళ్లి ఖరీదైన వైద్యాన్ని పొందాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా అందించే వైద్య చికిత్సల పరిమితిని 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచింది. కొత్తగా 163 చికిత్సలను ఈ పథకంలో చేర్చింది. మొత్తం 1 వేయి 835 చికిత్సలకు 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందుతోంది. దీని ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 10 వేల 622 మంది లబ్ది పొందారు.

### రూ. 500 కే వంటగ్యాస్ సిలిండర్....

ఆడబిడ్డల కన్నీళ్లు తుడవాలన్న లక్ష్యంతో ప్రారంభించిందే మహాలక్ష్మీ పథకంలోని మరో పథకం 500 రూపాయలకే వంట గ్యాస్ ఇవ్వాలన్న ఆలోచన. ఈ కార్యక్రమాన్ని ఈ ఏడాది ఫిబ్రవరి 27వ తేదీన ప్రారంభించాం. 40 లక్షల మంది లబ్ధిదారులతో మొదలైన ఈ పథకం, ప్రస్తుతం రాష్ట్రంలో 42 లక్షల 90 వేల మంది లబ్ధి పొందుతున్నారు. ఈ పథకం కింద జిల్లాలో ఇప్పటిదాకా 95 వేల 146 మందికి లబ్ధి చేకూరుతోంది. దీనికి గాను ప్రభుత్వం రూ. 5 కోట్ల సబ్సిడీ అందజేసింది.

### గృహ జ్యోతితో పేదల ఇంట వెలుగులు....

అల్పాదాయ వర్గాలవారికి విద్యుత్ బిల్లుల భారం తగ్గించి, వారి గృహాలలో చీకట్లను పారదోలి, విద్యుత్ కాంతులను నింపేందుకు గృహజ్యోతి పథకం అమలు చేస్తున్నాం. 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వాడే ప్రతి ఇంటికి ఉచిత వెలుగులు పంచుతున్నాం. ఈ పథకాన్ని 2024 మార్చిలో ప్రారంభించాం. ప్రస్తుతం రాష్ట్రంలో 48 లక్షల 62 వేల 682 మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు. జిల్లాలో ఇప్పటివరకు 5 లక్షల 41 వేల 520 జీరో బిల్లులు జారీచేయడం జరిగింది. ప్రభుత్వం విద్యుత్ పంపిణీ సంస్థలకు 20 కోట్ల 74 లక్షల 46 వేల 569 రూపాయలను గృహజ్యోతి క్రింద చెల్లించడం జరిగింది.

### ఇందిరమ్మ ఇళ్ళు...

పేద, బడుగు వర్గాల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్లు పేరుతో నూతన గృహనిర్మాణ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. భద్రాద్రిలో పరమ పవిత్రమైన శ్రీరాముని సన్నిధిలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ఈ పథకం ద్వారా ప్రతీ నియోజకవర్గంలో కనీసం 3 వేల 500 ఇళ్ళ చొప్పున రాష్ట్రంలో ఈ ఆర్థిక సంవత్సరంలో 4 లక్షల 50 వేల ఇళ్ళ నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నాం.

రైతన్నలకు రూ. 2 లక్షల వరకూ రుణమాఫీ...

మా ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు రెండు లక్షల రూపాయల వరకూ రైతుల రుణాలను మాఫీ చేశాం. రుణమాఫీతో తెలంగాణలో రైతులు రుణ విముక్తులై స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నారు. ఈ రెండు లక్షల రూపాయల లోపు రుణ మాఫీ కి గాను రాష్ట్రంలో 22 లక్షల 22 వేల 67 మంది రైతుల లోన్ అకౌంట్లలో 17 వేల 869 కోట్ల 21 లక్షల రూపాయలను జమ చేయడం జరిగింది. జిల్లాలో 43 వేల 892 మంది రైతుల ఖాతాలలో రుణమాఫీ కింద రూ. 346 కోట్ల 85 లక్షలు జమ చేయడం జరిగింది.

### రైతు భరోసా...

అర్హులైన రైతులందరికీ రైతు భరోసా పథకాన్ని ఎకరానికి 15 వేల రూపాయల చొప్పున అందించాలన్నది మా ప్రభుత్వ సంకల్పం. గతంలో అమలు జరిగిన రైతు బంధు పథకం కింద ఎకరాకు సంవత్సరానికి 10 వేల రూపాయలు మాత్రమే చెల్లించారు. మా ప్రభుత్వం విధి విధానాలు రూపొందించి త్వరలో రైతు భరోసా పథకం అమలు చేయబోతోంది.

### సన్న వడ్లకి రూ.500 బోనస్...

మన రాష్ట్రంలో వరి సాగు చాలా విస్తారంగా జరుగుతోంది. కానీ, పండిన పంటకు సరైన గిట్టు బాటు ధర రాక రైతన్నలు తీవ్రంగా నష్టపోతున్నారు. రాష్ట్రంలో సన్నరకం వరి ధాన్యం సాగును ప్రోత్సహించేందుకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

### పంటల బీమా పథకం...

రైతులకు పంటల బీమా పథకం వర్తింపచేయడానికి ఈ సంవత్సరం నుంచి ఫసల్ బీమా యోజన పథకంలో చేరాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం కింద రైతుల తరపున బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుంది. అంతే కాకుండా వ్యవసాయ మరియు రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం తెలంగాణ వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ ను ఏర్పాటు చేసింది.విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెలంగాణలో విద్యా వ్యవస్థను మెరుగుపరచడానికి "తెలంగాణ విద్యా కమిషన్" ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అంగన్వాడీలను ప్రీ ప్రైమరీ స్కూళ్లుగా మార్చబోతున్నాం. ప్రాథమిక పాఠశాలలు మొదలు విశ్వవిద్యాలయాల వరకూ నాణ్యమైన విద్యాబోధన, నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పనకు ఒక మిషన్ మోడ్ లో చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. పాఠశాలలు తెరిచిన రోజునే పిల్లలందరికీ యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు అందజేశాం. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా మౌలిక వసతులు కల్పిస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం ప్రతి నియోజకవర్గంలో ఒకే ఆవరణలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్లను నిర్మించబోతున్నాం. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మీ అందరికీ మరోసారి శుభాకాంక్షలు తెలుపుతూ ముగిస్తున్నాను.

### ముగ్గురికి కారుణ్య నియామక పత్రాల అందజేత...

మహమ్మద్ మైమిన్, నజీం సుల్తానా, గుమ్మడి అభయ్ పటేల్ కు కారుణ్య నియామక పత్రాలను ప్రభుత్వ విప్ అందజేశారు.

### లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ...

పరిశ్రమల శాఖ నుంచి టీ ప్రైడ్ కింద ఎస్టీలు 17 మందికి, ఎస్సీ లు 36 మందికి, , ఇద్దరు దివ్యాంగులకు మంజూరు పత్రాలు ప్రభుత్వ విప్ పంపిణీ చేశారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, సిరిసిల్ల ఆర్డీవో రమేష్, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిరిసిల్ల తహసిల్దార్ మొహినోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగుర వేసిన జిల్లా అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్




(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 17 ఈ సంద్భంగా అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ గారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం (తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం) తెలంగాణ రాష్ట్రంలో ప్రజల పాలన మరియు గౌరవానికి సంబంధించిన వేడుకగా జరుపుకుంటారు. ఈ దినోత్సవం ప్రతీ సంవత్సరం సెప్టెంబర్ 17న జరుపుతారు. ఈ రోజు 1948లో తెలంగాణ ప్రాంతం హైదరాబాదు సంస్థానాన్ని స్వతంత్ర భారతదేశంలో కలిపిన సందర్భంగా గుర్తుగా జరుపుకుంటారు అని అన్నారు. అదేవిధంగా రాచరిక పాలన,దొరల దాష్టీకం అంతమైన సందర్భం భారతావనిలో విలీనంతో మొదలైన ప్రజాస్వామిక ప్రస్థానం ప్రజాపాలనలో జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం.. ప్రజలందరికీ, వనపర్తి జిల్లా పోలీసు సిబ్బందికి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి జై వెంకటేశ్వరరావు వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణం సి సి ఎస్ సి ఐ శ్రీ రవి పాల్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు కొత్తకోట సిఐ శ్రీరాం బాబు, ఎస్ బి ఎస్ఐ శివ కుమార్,అంజద్ ఎస్సై, పానగల్ ఎస్సై శ్రీనివాసులు గారు, %=ా×% లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## స్వార్థ రాజకీయాల కోసం గోపాల సముద్రం చెరువుని ధ్వంసం చేశారు:- ఎమ్మెల్యే మెగా రెడ్డి



(నిజం న్యూస్) పెద్దమందడి మండలం సెప్టెంబర్ 17చెరువు ఫుల్ ట్యాంక్ లెవల్ను ఆక్రమించిన వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలి అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే ఆయకట్టుదారులకు రెండు పంటకు సైతం నీళ్లంద చేస్తామన్న వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డిగత ప్రభుత్వంలో కొందరు ప్రజా ప్రతినిధుల స్వార్థ రాజకీయాల కోసం నియోజకవర్గ పరిధిలోని పలు చెరువులను అభివృద్ధి పేరుతో ధ్వంసం చేశారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామ గోపాల సముద్రం చెరువును ఆయన రైతులతో అధికారులతో కలిసి సందర్శించి పరిశీలించారు కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగరవేసిన స్పెషల్ ఆఫీసర్ - ఎంపిఓ రఘు






కల్వకుర్తి తలకొండపల్లి సెప్టెంబర్ 17 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ): కల్వకుర్తి నియోజకవర్గం లోని తలకొండపల్లి మండలం పరిధిలోని వెల్జాల్ గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు జాతీయ జెండా ఎగరవేసిన స్పెషల్ ఆఫీసర్ ఎం పి ఓ, ఎస్. రఘు.%డ% రైతు వేదిక, వెటర్నరీ హాస్పిటల్ లో జెండావిష్కరణ చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ మాజీ ఎంపీటీసీ ఎం అంబాజీ మాజీ ఉపసర్పంచ్ అజీజ్ గ్రామపంచాయతీ సెక్రెటరీ ఎం శరత్, వెటర్నరీ హాస్పిటల్ డాక్టర్ హరీష్ రెడ్డి, అగ్రికల్చర్ ఏఈవో శిరీష, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఏ నరేందర్ గౌడ్, ఎస్ శ్రీనివాస్ రెడ్డి, జర్నలిస్టు సిహెచ్ విష్ణు వర్ధన్ యాదవ్, మండల కాంగ్రెస్ మైనార్టీ చాలా అధ్యక్షులు ఎండి ఆరిఫ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుఎం.డి అబ్బాస్, వి శేఖర్ రెడ్డి, సి లింగ యాదవ్, ఏ పెంటయ్య గౌడ్, ఏ రవీందర్ గౌడ్ ,అంగన్వాడీ టీచర్లు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, బుక్ కీపర్స్,, ఆశ వర్కర్లు, గ్రామ పంచాయతీ కారోబార్ లు , గ్రామపంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజల పోరాటం,త్యాగాల ఫలితమే నిజాం ప్రభుత్వం భారత యూనియన్ నందు విలీనం.సెప్టెంబర్ 17ను జాతీయ సమైక్య దినంగా జరుపుకోవాలి.తెలంగాణ ఆత్మగౌరవం అస్థిత్వంతో పెట్టుకుంటే రాజకీయ సమాదే.తెలంగాణ ఆత్మ డిల్లీకి తాకట్టు.రాజీవ్ గాంధీకి, తెలంగాణకు ఏం సంబంధం?రాజీవ్ గాంధీ బ్రతికి ఉన్నా ఈ దుర్మార్గాన్ని సహించేవారు కాదేమో. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యములో రాష్ట్ర బి.ఆర్.ఎస్ పార్టీ పిలుపు మేరకు సచివాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టీ తెలంగాణ తల్లిని అవమానపరిచే విధంగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా పట్టణములో జమ్మి చెట్టు చౌరస్తా నుండి భారీ సంఖ్యలో నాయకులతో మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించి గోపాల్ పేట మండల కేంద్రము చేరుకొని తెలంగాణ తల్లి విగ్రహాన్నికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ నిజాం ప్రభుత్వం భారత యూనియన్ నందు విలీనము తర్వాత స్వయం ప్రతిపత్తి కలిగిన హైదరాబాద్ రాష్ట్రాన్ని నెహ్రూ గారి ప్రభుత్వం కుట్రతో ఆంధ్ర,తెలంగాణ ప్రాంతాలను కలిపి సమైక్య రాష్ట్రం చేయడంతో ఆనాటి నుండి స్వరాష్ట్ర కాంక్ష కొరకు ప్రజలు ఉద్యమించి 1969 ప్రారంభమైన ఉద్యమం 1972వరకు పోరాటం చేసి 369 మంది అమరులైనారు.30ఏండ్ల సమైక్య రాష్ట్ర ప్రభుత్వలా నిర్లక్ష్యం వల్ల తెలంగాణ ప్రజలు అన్ని విధాలుగా నష్టపోతున్న తరుణంలో కె.సి.ఆర్ నాయకత్వములో ప్రజాస్వామ్యయుతంగా జరిగిన ఉద్యమం ప్రబంజనమై తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగింది.10ఏండ్లుగా కె.సి.ఆర్ ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రన్నీ అగ్రభాగాన నిలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారింటీలు,అమలు కాని 420హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 10నెలల కాలంలో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా విధ్వంసం చేశారు అని ఆరోపించారు.ఉచిత బస్సు తప్ప ఒక్క గ్యారంటీ అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ప్రభుత్వాన్ని శాపనార్థాలు పెట్టే పరిస్థితి దాపురించింది అని ఆరోపించారు.కేవలం డిల్లీ నాయకులను సంతృప్తి పరచడానికి తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవం,ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించాలని నిర్ణయించిన స్థలములో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ పట్ల మాకు అపారమైన గౌరవం ఉంది అని దేశం కోసం ఉగ్రవాదుల దాడిలో మరణించిన మాకు సానుభూతి ఉన్నదని అన్నారు. రాజీవ్ గాంధీ మీద అంత ప్రేమ ఉంటే 30ఏండ్లుగా గాంధీ భవన్ నందు విగ్రహాన్ని ఎందుకు పెట్టలేదని పి.సి.సి అధ్యక్షులు సమాధానం చెప్పాలి అని అన్నారు. అంబేద్కర్ సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం ఇష్టం లేకనే సోనియా గాంధీ,రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ ఆవిష్కరణ రాలేదని అన్నారు.అంబేద్కర్ సచివాలయం,అమరవీరుల స్థూపం మధ్యలో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలని గత కె.సి.ఆర్ ప్రభుత్వం నిర్ణయించిందని ఎన్నికలు రావడంతో సాధ్యం కాలేదని ఇట్టి స్థలములో ప్రజల మనోభావాలను గౌరవిస్తూ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే సముచితంగా ఉండేదని అన్నారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వం రావడం ఖాయమని సగౌరవంగా రాజీవ్ గాంధీ విగ్రహాన్ని గాంధీ భవన్ కు తరలించి అక్కడ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా ఐడిఓసి కార్యాలయంలో ఘనంగా ప్రజా పాలన వేడుకలు

(నిజం న్యూస్) వనపర్తి మండలం సెప్టెంబర్ 17 తివర్ణ పతకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర షెడ్యూల్ కులాల కో-ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవివనపర్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే తుడి మేగా రెడ్డిప్రజా పాలన దినోత్సవంను వనపర్తి జిల్లా కేంద్రంలో ఐ డి ఓ సి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి గారి ప్రీతం ముఖ్య అతిథులుగా హాజరై తివర్ణ పతకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ నాటి నిజం పాల నుండి జవహర్ లాల్ నెహ్రూ గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం విముక్తి కల్పిస్తే గత ప్రభుత్వ నిజాం పాలన నుండి రాహుల్ గాంధీ గారి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్పించారాని అన్నారు.తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17కు ప్రత్యేకత ఉందని, ఎంతో మంది పోరాటాలు,త్యాగాల ఫలితంగా నిజం నియంతృత్వ పాలన నుండి విముక్తి లభించిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ చైర్మన్ కొంకి వెంకటేష్,ఉమ్మడి గోపాల్ పేట్ మండల ఇంచార్జ్ మందా సత్య శీల రెడ్డి, రేవెల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగశేషు,గోపాల్ పేట్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్,మెడికల్ రాజు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో... పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే



రామగుండం సెప్టెంబర్ 17, నిజం న్యూస్. రామగుండం నగరాన్ని ఉత్తర తెలంగాణ లోని ఇతర పెద్ద నగరాలకు ధీటుగా అభివృద్ధి చేస్తామని రామగుండం శాసన సభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. మంగళవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మేయర్ బంగి అనిల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకలో ఆయన పాల్గొని జాతీయ పతాకం వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రామగుండం నగరానికి పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా అలాగే ప్రముఖ పారిశ్రామిక,వ్యాపార, విద్య ,వైద్య కేంద్రంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని అన్నారు.మూత పడిన జెన్ కో విద్యుత్ సంస్థను అప్ గ్రేడ్ చేయించి సుమారు 8,000 కోట్ల వ్యయంతో 800 మెగా వాట్ల ప్రాజెక్ట్ ను మంజూరు చేయించుకోవడంలో రామగుండం నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా నిలిచిందని అన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,స్థానిక నాయకులు ఎంతో సహకరించారని అన్నారు.తాము అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే సుమారు రూ 250 కోట్లతో రామగుండం నగరంలో అభివృద్ధి పనులు ప్రారంభం అయ్యాయని మరో రూ 100 కోట్లతో వివిధ రకాల పనులు ప్రారంభం కానున్నాయని అన్నారు.అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు రామగుండం నగరంలో జరుగుతున్న వివిధ వేడుకల నిర్వహణా ఏర్పాట్లలో ప్రభుత్వ అధికారులు,ప్రభుత్వ రంగ సంస్థలైన ఎన్ టి పి సి, సింగరేణి,ఆర్ ఎఫ్ సి ఎల్ ,ఎన్ పి డి సి ఎల్ తదితర సంస్థల అధికారులు పాలు పంచుకొని విజయవంతం చేస్తుండడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. సర్దార్ వల్లభ భాయ్ పటేల్ కృషితో నిజాం నవాబుల పాలన అంతమై తెలంగాణ లో ప్రజాస్వామ్య పాలన ఆరంభమైందని అన్నారు.ఎందరో అమర వీరుల త్యాగం,ప్రజల ఉద్యమాల ఫలితంగా తెలంగాణ సాధించుకున్నామని అన్నారు.తమ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలో ఐదు అమలవుతున్నాయని అన్నారు.మరొకటి త్వరలోనే అమలు కానుందని అన్నారు.ప్రజా పాలనలో భాగంగా వచ్చే నెలలో రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.ఇతర రాష్ట్రాల రైతులు ఈర్ష్య పది విధంగా తెలంగాణలో ఋణ మాఫీ జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సి. హెచ్ ,శ్రీకాంత్,కార్పొరేటర్లు మహంకాళి స్వామి,బాల రాజ్ కుమార్,ముస్తఫా నాయకులు పాతపెల్లి ఎల్లయ్య,అడ్డాల రామస్వామి,నగర పాలక సంస్థ ఇ ఇ రామన్,ఎగ్జామినర్ వేణు మాధవ రెడ్డి, వివిధ విభాగాల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## రామగుండం కమీషనరేట్ లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



రామగుండం సెప్టెంబర్ 17,నిజం న్యూస్. ప్రజాపాలన దినోత్సవ వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఈరోజు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భముగా రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్,ఐపిఎస్,(ఐజి) మొదట పోలీస్ గౌరవ వందనం స్వీకరించి పోలీస్ కమిషనరేట్ కార్యాలయం భవనం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం అధికారులకు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ ప్రజాపాలన దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు,ఏఆర్ ఏసీపీ సురేంద్ర,ఆర్ఐ దామోదర్,ఆర్ఎస్ఐ శ్రావణి,వెంకట్,సీపీఓ సిబ్బంది,వివిధ వింగ్స్ సిబ్బంది,ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ జి -1 ఏరియాలో అంతర్ విభాగాల వార్షిక క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమం






రామగుండం సెప్టెంబర్ 17, నిజం న్యూస్. జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం నందు,ఆ జీ - వన్ ఏరియా..వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ (డబ్ల్యూ పి ఎస్ అండ్ జి ఏ) ఆధ్వర్యంలో.. అంతర్విభాగాల వార్షిక క్రీడా పోటీలు 2024-2025 సంవత్సరంకు గాను,ప్రారంభించడం జరిగింది.ఇట్టి పోటీలను ఆ జీ - వన్ ఏరియా జిఎం,డీ. లలిత్ కుమార్ ఆదేశాల మేరకు ఈ పోటీలను ప్రారంభించడం జరిగింది.ఇందులో భాగంగా ఈరోజు వాలీబాల్ పోటీలను ప్రారంభోత్సవ కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది.ఏజెంట్ జీడీకే 11 గ్రూప్ చిలుక శ్రీనివాస్,డబ్ల్యు పి ఎస్ మరియు జిఏ చీఫ్, కోఆర్డినేటర్ మరియు పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు,హాజరై వాలీబాల్ పోటీలను ప్రారంభించిన జరిగినది.ఇట్టి పోటీలను జీడి 1 గ్రూప్ మరియు జీడికే లెవెన్ గ్రూప్ మరియు పలు డిపార్ట్మెంట్ల ఉద్యోగులకు నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులు మాట్లాడుతూ... పోటీలలో ఉత్తమ ప్రతిభ కనపర్చాలని,ఆటలు ఆడటం వలన ప్రతి ఒక్కరికి మానసిక ఉల్లాసం కలిగి,శారీరక శ్రమను మర్చిపోవడానికి ఇది ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు.క్రీడల వలన జీవితంలో సాధించాలనే తపన పట్టుదల పెరగడమే కాకుండా..వివిధ క్రీడల లో ఆసక్తి కనపరిచి,ప్రతి ఒక్కరిలో గెలుపొంద వలసిన పోటీ తత్వం వలన,క్రమశిక్షణ అలవర్చుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ జీ వన్ ఏరియా,స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కార్యదర్శి,బంగారు సారంగపాణి,ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ,ఆర్ ఎల్ ఈ పోషం,సిఎంఓఐ ప్రతినిధి క్రాంతి కుమార్,ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వరరావు, ఏటీఎంఐ,ఈ డి ఆంజనేయులు, ఎన్విరాన్మెంట్ సూపర్వైజర్ రమేష్,స్పోర్ట్స్ కోఆర్డినేటర్ సంతోష్ రెడ్డి,స్పోర్ట్స్ కోచులు మరియు అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ ఏ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

### - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ రామచంద్రనాయక్ కు ఎస్ ఎస్ ఏ ఉద్యోగులు విజ్ఞాపన పత్రం ఇచ్చారు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17,( నిజం న్యూస్)ప్రభుత్వ విప్ , డోర్నకల్ ఎమ్మెల్యే, డాక్టర్, రామచంద్రు నాయక్ ని కలిసిన ఎస్ ఎస్ ఏ కాంట్రాక్టు ఉద్యోగులు తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని కోరుతూ వినతి ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లి రేపు జరగబోయే కేబినెట్ మీటింగ్ లో చర్చించి మాకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. అందుకు ప్రభుత్వ విప్ స్పందించి ఖచ్చితంగా నావంతు ప్రయత్నం చేస్తానని చెప్పి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు మహంకాళి వీరన్న, ఎస్ ఎస్ ఏ ఉద్యోగులు. డి ఎల్ ఎన్ టి రమేష్, రాజశ్రీ, హసీనా కేజీబీవీ ఇంచార్జ్ జ్యోతి మేడం తదితరులు పాల్గొన్నారు.

## కోతుల దాడిలో గాయపడ్డ అబ్బాయికి ఆర్థిక సహాయం



ఏటూరునాగారం సెప్టెంబర్17 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: కాజీపేట మండలంలోని మడికొండ గ్రామానికి చెందిన కొలిపాక మనోభిరాం అనే అబ్బాయి ప్రస్తుతం కేంద్రీయ విద్యాలయంలో 5వ తరగతి చదువుతున్నాడు. అతని తండ్రి ఒక ప్రైవేట్ స్కూల్లో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు. కోతులు దాడి చేయడం వల్ల తప్పించుకునే క్రమంలో బిల్డింగ్ మీద నుంచి పడి గాయాలపాలయ్యాడు. హనుమకొండ లోని ఒక హాస్పిటల్లో చూపించగా, పరీక్షించిన డాక్టర్లు సీరియస్ గా ఉందని చెప్పారు. హైదరాబాద్కు తీసుకొని వెళ్ళమన్నారు. ప్రస్తుతం హైదరాబాదులోని ఒక ప్రైవేటు హాస్పిటల్ లో ట్రీట్మెంట్ చేపించుకుంటున్నాడు. చాలా అప్పులు చేసి, ఉన్న ఆస్తులన్నీ అమ్మి ట్రీట్మెంట్ చేపిస్తున్నారు. అయినాఇంకాకోలుకోలేదు.చాలా ఖర్చు చేశారు. ఇంకా ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పారు. ఈ అబ్బాయి కోసం ఏటూరునాగారంకు చెందిన హనుమకొండలో ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న, సామాజిక సేవకుడు మరియు యువ నేతాజీ ఫౌండేషన్ ప్రధాన సభ్యుడు గజ్జెల సుమన్ దాతల నుండి వాట్సాప్ స్టేటస్ ద్వారా సేకరించిన 3000 రూపాయలను ఈరోజు అతని తండ్రి కొలిపాక కృష్ణ కి పంపించడం జరిగింది. ఈ సందర్భంగా అతని తల్లిదండ్రులు గజ్జెల సుమన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు.త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి సీతక్క



ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్17 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణం లో మంగళవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖా మంత్రి ధనసరి అనసూయ సీతక్క విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన మంత్రి, పుర ప్రముఖులకు, అధికార అనధికారులకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా ప్రగతిని, సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజనుద్దేశించి ప్రసంగించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పి షభరిష్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ఆర్డీఓ సత్యాపాల్ రెడ్డి, పుర ప్రముఖులు, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 20వ డివిజన్ రైల్వే స్టేషన్ సమీపంలో ఇటీవల ప్రారంభమైన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను స్వయంగా పర్యవేక్షించిన ఎమ్మెల్యే



రామగుండం సెప్టెంబర్ 17, నిజ%శీ% న్యూస్. ప్రభుత్వానికి సంబంధించిన స్థలాలలో నిరుపయోగమైన భవనాలు ఉన్నట్లయితే వాటిని తొలగించి,ఆ ప్రాంతంలో ప్రజలకు అవసరమైన నిర్మాణాలను చేపట్టడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయమని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు%డ% రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ వెల్లడించారు.ఈ మేరకు రామగుండం కార్పొరేషన్ 20వ,డివిజన్ రైల్వే స్టేషన్ సమీపంలో ఇటీవల ప్రారంభమైన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను ఆయన స్వయంగా పర్యవేక్షించారు.ఈ కాంప్లెక్స్ నిర్మాణానికి సమీపంలో అడ్డుగా ఉన్న నిరుపయోగమైన నిర్మాణాలను తొలగించాలని సంబంధిత అధికారులను సూచించారు.తద్వారా ఈ ప్రాంతంలో వర్తక,వాణిజ్య సంస్థలు మరింత అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు.అలాగే చిన్న చిన్న వ్యాపారులు ఆర్థికంగా ఎదుగుతారని అన్నారు.షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం స్థానిక ప్రజల ఎన్నో ఏళ్ల కల అని పేర్కొన్నారు.దానిని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక దృష్టి సారించి అధునాతన రీతిలో షాపింగ్ కాంప్లెక్స్ అందరికీ అవసరమయ్యే హంగులతో నిర్మిస్తామన్నారు.తద్వారా అన్ని వర్గాల వారికి అనుకూలంగా ఉంటుందన్నారు. అలాగే తక్కువ సమయంలో నాణ్యతతో కూడిన నిర్మాణపు పనులు చేస్తామని ఆయన అన్నారు.ఎమ్మెల్యే వెంట అధికారులు,కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్ వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

## కన్నతల్లి లేని చిన్నారులను చూసి చలించిపోయిన గంగరబోయిన రఘు



కురవి,నిజంచెపుతాం,సెప్టెంబర్ 17 కన్నతల్లి లేని నిరుపేద చిన్నారులను చూసి చలించిపోయిన ఇంస్టాగ్రామ్ ఫాలోవర్ అండదండలతో,ఆసరా లేని అనాధలకు దాతల సహాయముతో చేయూతనందిస్తున్న గంగనబోయిన రఘు.గత రెండు రోజుల క్రితం తన విధి నిర్వహణగా కురవి మండలంలో నేరడ చంద్రుతండ వెళ్లిన రఘు కి పక్కనే దినంగా ఉన్న చిన్న బాలుడు కనిపించాడు.,అది గమనించిన రఘు స్థానికులను అడగగా చిన్నారుల తల్లి కరోనా మహమ్మారి వలన చనిపోయింది గ్రామస్తులు తెలిపారు.వాళ్ళ అమ్మమ్మ వృద్ధురాలు కాలు విరిగి మంచం పట్టింది.,వెంటనే సాటి మనిషికి సహాయం చెయ్యాలి అనే సంకల్పం గల సామాన్య వ్యక్తి రఘు మనసు చలించి వెంటనే తన జేబులో కొంత డబ్బులతో చిన్నపిల్లలకు ఇచ్చాడు.మరియు ఇచ్చిన మాట ప్రకారం మాట తప్పకుండా గృహానికి వెళ్లి ఒకనెల రోజులకు సరిపడ 25,కేజీల బియ్యం కూరగాయలు,సరుకులు,దుప్పట్లు,బట్టలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో కల్లెపు పవన్,గూడూరు సంతోష్,కార్తీక్,శరత్ మరియు తండా వాసులు పాల్గొన్నారు.

## కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మెడికల్ ప్లాంట్ పై అవగాహన సదస్సు




వాజేడు మండల ప్రతినిధి సెప్టెంబర్ 17 నిజం న్యూస్ వాజేడు మండల కేంద్రంలో కొప్పుసూరు గ్రామంలో మెడికల్ ప్లాంటు పై అవగాహన సదస్సు కు ముఖ్య అతిథులు ఫారెస్ట్ బీటు ఆఫీసరు సతీష్ లలిత హాజరైనారు సతీష్ సార్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడాలని ప్రతి కుటుంబానికి పళ్ళ మొక్కలు గాని నీడ నిచ్చే మొక్కలు గాని నాటాలని తెలియజేసినారు అడవిలో దొరికే సీజన్ల పండ్లు చెట్లపై తెలియజేయడం జరిగింది అడవిలో దొరికే ఔషధ మొక్కల గురించి వాటి యొక్క ఉపయోగాలు గురించి తెలియజేసినారు అడివిలో ఉన్న ప్రతి చెట్టును కాపాడే బాధ్యత మనందరిపై ఉందని చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమానికి వెంకటాపురం మండల కోఆర్డినేటర్ హనుమంతు వాజేడుమండల కోఆర్డినేటర్ కామేష్ ఎనిమిటర్స్ రమాదేవి భాస్కర్ గ్రామస్తులు 70 మంది ఈ సదస్సు కుపాల్గొనడం జరిగింది

## విశ్వకర్మ భగవానుడి జయంతి



గూడూరు ప్రతినిధి సెప్టెంబర్ 17 (నిజం చెబుతాం) గూడూరు మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ సెంటర్లో విశ్వబ్రాహ్మణ కులస్తుల ఆధ్వర్యంలో సంఘం మండల అధ్యక్షులు అడ్డూరి బ్రహ్మాచారి అధ్యక్షతన పంచవర్ణ పతాకాన్ని ఎగురవేయడం జరిగింది.ముందుగా విశ్వకర్మ భగవానుని చిత్రపటాలకు పూలమాల సమర్పించి గౌరవ అతిథిలచే కొబ్బరికాయలు సమర్పిం చి పురోహితులచే అర్చన చేయ డం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా గూడూరు మండల మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ నూనెవత్ రమేష్ మా ట్లాడుతూ విశ్వబ్రాహ్మణులు అనగా సమాజ సృష్టికర్త సృష్టికర్త లేనిదే ఈ సమాజం లేదు అని ప్రపంచం లేదు అని వారి కనుసన్నల్లో ఉండబడిన విశ్వబ్రాహ్మణులు చాలా సమకూర్చి భక్తులపరంగా జీవనోపాధిని చేసుకొనే జీవిస్తున్న వారికి ఆర్థికంగా వెనుకబడి ఉండడం దురదృష్టకరమని వారికి పాలకులు తోడ్పాటు అందించడం, ఆదుకోవడం ఎంతో అవసరం అని అన్నారు.మరియు సంఘం మండల అధ్యక్షులు అడ్డూరి బ్రహ్మాచారి, కార్యదర్శి మోత్కూరు వేణు చారి మాట్లాడుతూ శ్రీ మద్విరాట్ విశ్వకర్మ భగవానుని గూర్చి ఋగ్వేదంలో అష్ట మాస్టంలో ప్రశంసి ంచబడి ఉన్నదని సృష్టికి మూలం విశ్వకర్మ భగవానుడు భగవానుడి యొక్క సర్వ కర్మలు సృష్టితో దేవుళ్లను సృష్టించబడిందని వారిని కొలువబడుతూ ఋగ్వేదాన్ని కొనియాడుతూ సృష్టించబడిన విశ్వకర్మ లను ప్రభుత్వ పాలకులు గుర్తించకపోవడం బాధాకరంగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పంచదారగా ఉన్న మేము స్వర్ణ ఇనుము కర్ర రాగి చిల్పిలుగా భక్తులతో జీవిస్తున్న మాకు పాలకుల నుండి హార్దిక సహకారాలు అందడం లేదని కనీసం గుర్తింపు కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు కావున ఇప్పటికైనా పాలకులు గుర్తించి విశ్వకర్మ కులాన్ని ఈ సెప్టెంబర్ 17 గుర్తించి సెలవు దినంగా పాటిస్తూ మా కనీసంవత్సరాల నిమిత్తం మండల కేంద్రాల్లో కమ్యూనిటీ హాల్లో నిర్మించి ఇవ్వాలని వారు కోరారు ఆ విధంగా విశ్వబ్రాహ్మణులు బతుకులు బాగుపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ దగ్గర వెంకటేశ్వర్లు చారి జనార్దరించాలి కందాల కృష్ణమూర్తి చారి టౌన్ అధ్యక్ష కార్యదర్శులు అడ్డూరి శ్రీనివాసచారి గుగ్గుల రమేష్ చారి లు మాట్లాడుతూ మా కనీస అవసరం నువ్వు గుర్తించి మాకు మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే గారు, అధికారులు మా సంఘముకు కమిటీ హాల్ నిర్మాణం కోసం స్థలమును కేటాయించి హాల్ నిర్మాణం చేయాలని , విశ్వకర్మల ఐక్యత వర్ధిల్లాలి జై విశ్వకర్మ జై జై విశ్వకర్మణి నినాదాలు చేశారు.. ఈ సందర్భంగా వివిధ గ్రామాల లో భాగంగా పొనుగోడు, మచ్చర్ల, తదితర గ్రామాల్లో భగవాన్ యొక్క వేడుకలు అంగరంగ వైభవంగా జరిపించారు. గ్రామాల కుల పెద్దలు వీరాచారి, భాస్కర్, సోలేటి ఏకాంతం, రామ్మూర్తి నాగరాజు తదితరకుల బంధువులు, అక్కనపెల్లి రామాచారి, వెంగళమోహన్, అక్కినపల్లి సదానంద చారి, సతీష్ లు, కేదారి, రమేష్ గోల్డ్ స్మిత్, పురోహితులు కందల వెంకటరమణ అక్కెనపల్లి రాజు తదితర కుల మహిళా మణులు,కులబంధువులందరూ పాల్గొన్నారు

## గూడూరు బిజేపి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం



గూడూరు ప్రతినిధి సెప్టెంబర్ 17 (నిజం చెబుతాం) గూడూరు మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో తెలంగాణ విమోచన సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు గుండవైన మల్లేష్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేశారు ఈ కార్యక్రమంలో మెరుగు మల్లయ్య బత్తుల లక్ష్మణ్ గడిల రాజు నల్లగొండ అనిల్ పుట్ట ఐలయ్య బుర్ర గాని శ్రీరామ్ బిస్మ చారి అడ్డూరి బ్రహ్మాచారి నాయకులు పాల్గొన్నారు

## కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17,( నిజ%శీ% న్యూస్)తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్. పాల్గొన్న జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్, ఎస్పి సుధీర్ ఆర్ కేకన్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, డిఎఫ్ఓ బి.విశాల్, జిల్లా అధికారులు, పుర ప్రముఖులు, పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

## వరదల కారణంగా దెబ్బతిన్న గృహాలకు నష్టపరిహారం

**- ఇంటింటి సర్వే నిర్వహణ ద్వారా1790 కుటుంబాలకు రెండు కోట్ల 18 లక్షల 65 వేల రూపాయలు మంజూరు.**

**- బాధిత కుటుంబ సభ్యులకు నేరుగా బ్యాంకు ఖాతాలలో ఆన్లైన్ విధానం ద్వారా జమ చేయడం జరుగుతుంది.**

**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17,( నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లాలో భారీ వర్షాలు,వరదల కారణంగా దెబ్బతిన్న గృహాలు బాధితుల వివరాలను క్షేత్రస్థాయిలో ప్రత్యేక అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి, వాటి ఆధారంగా జిల్లాలోని 1790, కుటుంబాలకు 2 కోట్ల, 18 లక్షల, 65 వేల, రూపాయల నష్టపరిహారం కింద నేరుగా బాధిత కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాలలో (డిబిటీ) ఆన్లైన్ విధానం ద్వారా జమ చేయడం జరుగుతుందని, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు,వరద బాధిత గ్రామాలలో ప్రతిరోజు సానిటేషన్, వైద్య శిబిరాలు, నిర్వహిస్తూ ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు, తడిసిన సర్టిఫికెట్స్ తదితర పత్రాల స్థానంలో కొత్తవి జారీ చేయుటకు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు,ప్రభుత్వ సహాయంతో పాటు అనేక స్వచ్ఛంద సంస్థలు, ఆర్గనైజేషన్స్, ఎన్జీవోస్, వివిధ సంఘాలు వరద బాధితుల కోసం నిత్యవసర వస్తువులు, ఫుడ్, దుప్పట్లు, తదితర సహాయాలు అందిస్తున్నాయన్నారు.ప్రతినిత్యం ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ గ్రామాలలో సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని తెలిపారు, వరద ప్రభావిత గ్రామాలలో విద్యుత్ స్తంభాల పునరుద్ధరణ, విద్యుత్ సరఫరా, త్రాగునీరు అందించడం, అంతర్గత రోడ్ల మరమ్మత్తులు, చేస్తూ బాధిత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు,

## బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినం -జాతీయ జెండావిష్కరణ



తొర్రూర్ సెప్టెంబర్ 17(నిజం న్యూస్) భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తొర్రూరు శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.స్థానిక వివేకానంద సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం మొత్తానికి ఆగస్టు 15,1947లో స్వాతంత్రం సిద్ధిస్తే నిజాం నవాబు పాలనలో ఉన్న తెలంగాణా ప్రాంతానికి మాత్రం సెప్టెంబర్ 17,1948లో స్వాతంత్రం వచ్చింది అని, నిజాం నవాబు పాలనలో నరకం చవిచూసిన తెలంగాణ ప్రజలకు భారత ప్రథమ హోం మంత్రి వర్యులు సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రత్యేక చొరవ చూపి ఆపరేషన్ పోలో ద్వారా నిజాం నవాబు మెడలు వంచి తెలంగాణ ప్రజలకు విముక్తి ప్రసాదించాడని తెలిపారు.సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజలకు చాలా ముఖ్యమైన రోజు అని, తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా జరుపాలని నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కేసిఆర్ పై శివాలెత్తిన రేవంత్ రెడ్డి నేడు ఎందుకు వెనుకడుగు వేస్తున్నారు అని ప్రశ్నించారు.కేవలం మజ్లిస్ నేతల ఒత్తిడి కి తలొగ్గి కాంగ్రెస్ ప్రభుత్వం విమోచనా ఉత్సవాలు జరుపకుండా,ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతోంది అని,గత రెండు సంవత్సరాలుగా నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం అధికారికంగా తెలంగాణా విమోచనా ఉత్సవాలు చేపడుతూ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని గౌరవిస్తుంది అని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తమ ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించిన అమరుల త్యాగం,వారు చేసిన వీరోచిత గాథలు కాలగర్భంలో కలిసి పోకుండా రాబోయే తరాలకు నాటి పోరాట స్ఫూర్తిని తెలియజేసేందుకు ఆనాటిపోరాట ఘట్టాలను,వీరుల చరిత్ర ను పాఠ్యాంశాలు గా చేర్చాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, బీజేపీ బీజేవైఎం నాయకులు రచ్చ కుమార్,పైండ్ల రాజేష్, గడల శేఖర్, కాగు నవీన్,గట్ల భరత్,చెన్నోజు విజయ్ కుమార్,నూకల నవీన్, పప్పు శెట్టి సంతోష్,కుమ్మరికుంట్ల శివ,నర్కుటి ఛలపతి రాజ్, భూక్యా నాగేష్, శివగణేష్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

**చెన్న రావు పేట్ రిపోర్టర్ సెప్టెంబర్ 17(నిజం న్యూస్** )తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ ఆదేశాల మేరకు నర్సంపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మండల యూత్ ప్రెసిడెంట్ మూడు రమేష్.ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఏదైతే గౌరవ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మరి ఒక అద్భుతమైనటువంటి ఆలోచనతోటి మరి సెక్రటేరియట్ని ప్రపంచంలోనే ఒక ఉన్నతమైన సెక్రటేరియట్ గా నిర్మించి అక్కడ తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టడానికి సంకల్పించిరో దాని ప్లేసులో ఈరోజు తెలంగాణ యావత్ తెలంగాణను కించపరిచే విధంగా నేడు తెలంగాణ ద్రోహి ఐ నటువంటి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ పార్టీ సెక్రటేరియట్ వద్ద ఈ యొక్క రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టడాన్ని నిరసిస్తూ ఈరోజు తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నమిందల సురేష్ . ఎంపిటిసి శ్రీను.మాజీ ఎంపిటిసి.కుమారస్వామి. బానోత్ గణేష్.సాంబయ్య .సాదు నర్సింగరావు.బీఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్బిగుగులోతు రాజేందర్.రాజు నాయక్. సోషల్ మీడియా ఇంచార్జ్ సుమన్ రాథోడ్.రాజశేఖర్.విజేందర్. సురేష్.తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత సేవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**- ఎంపీడీవో నర్సింగరావు.**

తొర్రూరు సెప్టెంబర్ 17(నిజం న్యూస్)అన్ని గ్రామ పంచాయతీలలో స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తొర్రూరు ఎంపీడీవో నర్సింగరావు అన్నారు స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాలలో భాగంగా నేడు నాంచారి మడూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటుచేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో నర్సింగరావు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా సెప్టెంబర్ 17 తెలంగాణ రాష్ట్ర ప్రజా పరిపాలన దినోత్సవం మొదలుకొని,అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు అన్ని గ్రామ పంచాయతీలలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని వారు తెలిపారు.గ్రామపంచాయతీ పరిసర ప్రాంతాలలో పిచ్చి మొక్కలను తొలగించడం, మురుగు కాలువలను శుభ్రం చేస్తూ,దోమలు ఎక్కువగా వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లుతూ దోమల మందులను పిచికారి చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమం అక్టోబర్ రెండు వరకు కొనసాగించాలని అందుకు అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శి గ్రామపంచాయతీ సిబ్బంది సహకరించి విజయవంతం చేయాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ పూర్ణచందర్,పంచాయతీ కార్యదర్శి బానోత్ సతీష్,ఫీల్డ్ అసిస్టెంట్ బంగారి రాము, గ్రామపంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాల వేసి పాలాభిషేకం చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు..



నర్సంపేట టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 17(నిజం న్యూస్ ) సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం ఉండాల్సిన స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహ ఆవిష్కరణని వ్యతిరేకిస్తూ.తెలంగాణ తల్లి ఆత్మగౌరవని కించపరిచే విధంగా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా.రాష్ట్ర ఐటీ శాఖ మాజీ మంత్రివర్యులు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట నియోజకవర్గంలోని తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలవేసి పాలాభిషేకం చేసిన నర్సంపేట నియోజకవర్గం, టిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు పార్టీ శ్రేణులు.నాలుగు కోట్ల ప్రజల గుండెచప్పుడైన,తెలంగాణ తల్లి విగ్రహం ఉండాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టి తెలంగాణ తల్లిని అవమానించారని పేర్కొన్నారు.తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన కాంగ్రెస్ పార్టీకి మరియు రేవంత్ రెడ్డికి రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజలు సరైన బుద్ధి చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ,మండల పార్టీ అధ్యక్షులు ,మాజీ ఎంపీపీలు మాజీ జెడ్పిటిసిలు ,పీఎస్ఎస్ చైర్మన్ లు, కౌన్సిలర్స్ ,నియోజకవర్గ నాయకులు ,క్లస్టర్ బాధ్యులు మరియు ఇతర నాయకులు,కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ సారు! ఎస్పీ సారు! మాకు న్యాయం చేయండి



స్టేట్ బ్యూరో, సెప్టెంబర్ 17, (నిజాం న్యూస్) మహబూబాబాద్ జిల్లా మాదాపురం గ్రామానికి చెందిన నూకల రేణుక తూర్పు తండా కు చెందిన అంగోతు రాములు యొక్క భూమిని వారికి అమ్మిన భూమి కంటే ఎక్కువ ఉన్న అంగోతూ రాములు భూమిని కూడా కలిపి పట్టా చేయించుకున్నారు.గత కొన్ని రోజుల నుండి మా భూమిని మాకు పట్టా చేయించండి అని ఆంగోత్ రాములు గ్రామ ప్రజలను పెద్దమనుషులను వేడుకున్న ఫలితం లేకుండా పోయింది.ఈరోజు నూకల రాజేందర్, నూకల రవి, పాపిరెడ్డి, వీరితోపాటు 20 మంది వచ్చి అంగోత్ రాములుతో ఘర్షణ పడగా రాములు పురుగుల మందు తాగడం జరిగిన.రాములు కుటుంబానికి న్యాయం జరగాలని జిల్లా కలెక్టర్ కి జిల్లా ఎస్పీకి వేడుకుంటున్న రాములు కూతురు .

# తెలంగాణకు నిజమైన వారసులు కమ్యూనిస్టులే

**- బీజేపీ ఆర్ఎస్ఎస్ లకు ఈ పోరాటంతో సంబంధంలేదు**

**- సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ అన్నారు.**

తొర్రూరు సెప్టెంబర్ 17 (నిజం న్యూస్)తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూస్వాముల భూమికోసం భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిందని, తెలంగాణకు నిజమైన వారసులు కమ్యూనిస్టులే అని సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ అన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా మంగళవారం తోరూర్ మండలంలో కంటయపాలెం గుర్తురు అమ్మపురం గోపాలగిరి గ్రామాలలో అమరవీరుల స్తూపాల కు పుష్పాంజలి ఘటించి సిపిఎం పార్టీ తోరూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ వారోత్సవాలను ముగింపు సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ సిపిఎం తోరూర్ మండల కార్యదర్శి ఎండి యాకుబ్ లు మాట్లాడుతూ, భూస్వాములు, రజాకార్ల వెట్టిచాకిరీ నీ ఎదిరించి సామాన్య ప్రజల్లో కమ్యూనిస్టు పార్టీ రగిలించిన చైతన్యం తో రైతులు నడిపిన నాటి పోరాటం చారిత్రాత్మకమైన దని అన్నారు. నాటి పోరాటం వల్ల 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టులదని వారికి సందర్భంగా గుర్తు చేశారు. ఈ పోరాటం ద్వారా 3 వేల గ్రామ ల లో గ్రామ స్వరాజ్యాలు ఏర్పాటయ్యాయి అని వారు తెలిపారు.ఆ పోరాటంలో,దొడ్డి కొమరయ్య షోయబుల్లాఖాన్, పి.సుందరయ్య,ముగ్ధుమ్ మోహిఉద్దీన్, మల్లు స్వరాజ్యం లాంటి వారు వీరోచిత పాత్ర పోషించారని గుర్తు చేశారు.ఆర్థిక అసమానతలకు వ్యతిరేకంగా సామాజిక,కులవివక్ష కు వ్యతిరేకంగా ఆ పోరాటం నేర్పిన అనుభవాలతో నేటి ప్రజలు దేశ సంపదలో సమాన వాటా కొరకు కుల,మతాలకు అతీతంగా,కేంద్ర రాష్ట్ర పాలకులు ఇచ్చిన వాగ్దానాల అమలుకోసం పోరాడాలని సూచించారు. ఆనాటి పోరాటం తో ఏమాత్రం సంబంధం లేని నే టీ బిజెపీ, ఆర్ ఎస్ ఎస్ సంస్థలు ముస్లిం పాలకులకు వ్యతిరేకంగా హిందువులు చేసిన పోరాటంగా చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 వతేదీ వరకు వాడవాడలా ఈ వాస్తవాలు చెప్పాలని,ఆనాటి సామాన్య ప్రజలు, కమ్యూనిస్టు పార్టీ చేసిన త్యాగాలను ఈ నాటి యువతకు తెలియజెప్పాలని కోరారు. నాటి పోరాట ఫలితంగానే తెలంగాణలో%ఇ% ఇప్పటికి అనేక ఉద్యమాలు కొనసాగుతున్నాయని అన్నారు కేంద్రంలో బిజెపి రాజకీయ ప్రయోజనాల కోసం నాటి చరిత్రను వక్రీకరిస్తూ రెండు సినిమాలు విడుదల చేసి ప్రజలను తప్పుదోవ పట్టించి ఎలక్షన్లలో ఓటర్లను దండుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 17 చరిత్రలో ఏం జరిగింది దాని ప్రాధాన్యత ఏమిటి ఎందుకు ఇంత వివాదాస్పదమవుతుందో ఇవన్నీ లోతుగా పరిశీలించాలని బిజెపి ఆర్ఎస్ఎస్ తప్పుడు ప్రచారాన్ని ఎండగడుతూనే సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 కు



వారసులు కమ్యూనిస్టులేనని సాయుధ పోరాటం లక్ష్యాలు ఇంకా నెరవేరలేదని ఆ నెరవేర్చే బాధ్యత ఈ తరం పై ఉందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మా సిపిఎం పార్టీ తోరూర్ మండల నాయకులు , డోనక దర్గయ్య, మర్కా సాంబయ్య, గుద్దేటి సాయిమల్లు, ఉమగాని యాకయ్య, కొత్త వెంకట్రెడ్డి శంకరాచారి ధరావత్ యాకన్న సతీష్, ప్రమీల, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో ఘనంగా నిర్వహించిన పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి జయంతి ఉత్సవాలు

**- ఆలయ చైర్మన్ బ్రహ్మశ్రీ తమ్మి సనాతనాచారి గారి ఆధ్వర్యంలో,**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17,( నిజం న్యూస్)మహబూబాబాద్ శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దేవస్థానంలో మహబూబాబాద్ మండల స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దేవస్థానం ప్రాంగణంలో ఆలయ చైర్మన్ బ్రహ్మశ్రీ పమ్మి సనాతన చారి జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు మోత్కూరు శంకర్ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చిట్టోజు రవీందర్ , టీఎన్జీవో రాష్ట్ర నాయకులు ప మ్మి నాగ బ్రహ్మచారి రాజు, విశ్వకర్మ జయంతి ఉత్సవ కమిటీ బాధ్యులు నేలకొండ మనీశ్వర చారి, పెండోట హరికృష్ణ , సిరికొండ హరి ఆరిపాక రాజేష్ విశ్వబ్రాహ్మణ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విరాట్ విశ్వకర్మ చిత్రపటంతో నగరంలోని పురవీధుల గుండా భారీ ప్రదర్శనతో మహబూబాబాద్ పట్టణంలో ద్విచక్ర వాహనంతో ర్యాలీ నిర్వహించి తదనంతరం శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దేవాలయంలో యజ్ఞ మహోత్సవములు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి దంపతులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి హాజరైనారు.

## కోనాపురం లో విజయవంతం గ ముగిసిన వినాయక చివరి ఘట్ట నిమజ్జన కార్యక్రమం

**- వేలంపాట లో లడ్డు ని కైవసం చేసుకున్న కీసర శివ లావణ్య**



నర్సంపేట రిపోర్టర్ సెప్టెంబర్ 17(నిజం న్యూస్ )నర్సంపేట,చెన్నారావుపేట మండల కేంద్రం కోనాపురం గ్రామంలోని పలు గల్లీ లో సిద్ధి గణపతి నవరాత్రుల, ఉత్సవాల సందర్భంగా నిమజ్జన ఘట్టం అయినందున భక్తిశ్రద్ధలతో గణనాధుని ప్రత్యేక పూజా కార్యక్రమం లో పాల్గొన్న యువకులు.ఆతరువాత ఉట్టి కార్యక్రమం ని చేపట్టారు.లడ్డు వేలం పాటలో కీసర శివ లావణ్య లు దక్కించుకున్నారు.తరువాత యువకులు గణనాథుని ఊరేగింపు అనంతరం నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు కీసరి సాంబరాజు,అన్న బోయిన నాగరాజు, సిద్దన రాజు,కోరే రవి కోరే కోటి,జూల కుమారస్వామి,మిరాల రమేష్,ముదురు సురేందర్,అన్న బోయిన స్వామి,కంచ హరినాథ్,బాబు అశ్విత్ రిత్విక్ సిద్దు తదితదురులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## జల్లిలో గోదాం నిర్మాణానికి ప్రభుత్వస్థలాన్ని కేటాయించాలి



చెన్న రావుపేట్ రిపోర్టర్ సెప్టెంబర్ 17(నిజం న్యూస్ ) చెన్నారావుపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ మండల నాయకులు తొగరు చెన్నారెడ్డిచెన్నారావుపేట మండలంలోని జల్లి గ్రామంలో గోదాం నిర్మాణానికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని సొసైటీ మాజీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ మండల నాయకులు తొగరు చెన్నారెడ్డి, చెన్నారావుపేట మాజీ ఎంపీపీ బాదావత్ విజేందర్ లు కోరారు. మంగళవారం చెన్నారావుపేట తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ రజినికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో జల్లి గ్రామంలో 250 మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణం చేపట్టడానికి సుముఖంగా ఉన్నారన్నారు. గ్రామంలోని పోచమ్మ గుడి సమీపంలో ప్రభుత్వ స్థలం 2 ఎకరాలు ఉందని ఆ స్థలం రోజురోజుకు అన్యాక్రాంతమవుతుందని చుట్టూ ఉన్న నాలుగు గ్రామాల రైతుల ప్రయోజనం దృష్ట్యా గోదాం నిర్మాణం చేపట్టడానికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వంగపండ్ల చిన్న రాజు, యాట శ్రీనివాస్, మహమ్మద్ సుభాన్, నూనె స్వామి, బోడ విజేందర్, మంద శంకర్, మహేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు

## జడ్పీహెచ్ఎస్ హై స్కూల్లో ప్రజా పరిపాలన దినోత్సవం కార్యక్రమం



వరంగల్ ప్రతినిధి సెప్టెంబర్ 17 నిజం న్యూస్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ పరిధి గాడే పెల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల యందు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము ప్రజా పరిపాలన దినోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాతీయ పతకము ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల మాజీ చైర్ పర్సన్ పసునూరి భాస్కర్ హాజరు కావడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు వెంకన్న మాట్లాడుతూ ప్రజా పరిపాలన దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను మరియు నిజం పరిపాలన నుంచి హైదరాబాదు సంస్థానము ఏ విధంగా భారతదేశంలో విలీనమైన విషయాలను తెలియజేయడం జరిగింది తెలంగాణ ప్రజా పరిపాలన దినోత్సవం గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ప్రత్యేకంగా ప్రజా పరిపాలన దినోత్సవం ఏర్పాటు చేయడం సంతోషదాయకం అని తెలియజేయడం జరిగింది ఈరోజు తెలంగాణలో ప్రతి గవర్నమెంట్ ఆఫీసుల యందు ప్రభుత్వ కార్యాలయంలో ఎందు జొన్నవిష్కరణ చేయడం చాలా మంచి విషయం అని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయ బృందం ప్రవీణ్ కుమార్ కృష్ణవేణి సంధ్యారాణి వినోద కుమారస్వామి సరళ కవిత గ్రామ పెద్దలు యూత్ సభ్యులు విద్యార్థులు హాజరు కావడం జరిగింది

## ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మంత్రి కొండ సురేఖ



వరంగల్ ప్రతినిధి సెప్టెంబర్ 17 నిజం న్యూస్ వరంగల్ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో భాగంగా కిల వరంగల్ పడమర కోటలో అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి వేడుకల్లో పాల్గొన్న వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర పర్యావరణ అటవీ దేవదయ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖ ఎంపీ కడియం కావ్య ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు మేయర్ గుండు సుధారాణి కలెక్టర్ సత్య శారద దేవి వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేటర్లు ప్రజా ప్రతినిధులు అధికారులు కాంగ్రెస్ నాయకులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం




కురవి,నిజంచెపుతాం, సెప్టెంబర్, 17: కురవి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాని ఎంపీడీవో కోట వీరబాబు ఎగురవేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆపరేషన్ పోలో అనే నినాదంతో సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలోని భారత సైన్యం హైదరాబాద్ సంస్థానంపై జాతీయ జెండాను ఎగురవేసి హైదరాబాద్ రాష్ట్రాన్ని భారత యూనియన్లో విలీనం చేశారని తెలిపారు.

## ప్రజా పాలన దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న కూడా చైర్మన్ ఇనగల వెంకట్రామ్ రెడ్డి



వరంగల్ ప్రతినిధి సెప్టెంబర్ 17 నిజం న్యూస్ వరంగల్ జిల్లాలో తెలంగాణ ప్రజా పరిపాలన దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మంత్రి కొండ సురేఖ వరంగల్ ఎంపీ కడియం కావ్య వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు వరంగల్ మేయర్ గుండు సుధారాణి వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి అధికారులు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు పాల్గొని తెలంగాణ ప్రజా పరిపాలన దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

## సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ

**- ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన,విశ్వకర్మ జయంతి సందర్బంగా శుభాకాంక్షలు తెలిపిన, మండల అధ్యక్షులు శ్రీరామోజు నాగరాజు.**



కురవి,నిజంచెపుతాం, సెప్టెంబర్, 17:మంగళవారం సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం మరియు మన ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా కురవి మండల కేంద్రములో మండల అధ్యక్షులు శ్రీరామోజు నాగరాజు జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది.అలాగే జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ మరియు విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు అందరికీ స్వీట్లు పంచడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఆపరేషన్ పోలోలో భాగంగా సైనిక చర్య తో నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ ను గద్దె దించి హైదరాబాద్ కు విమోచన జరిగింది.ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ కొణతం పెంటయ్య,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్,జిల్లా బీసీ సెల్ జిల్లా కార్యదర్శి కొణతం వెంకటేష్,బూతు అధ్యక్షులు బొమ్మ గాని నారాయణ,లావుద్య రమేష్,రాంజీ,కందిపాటి వెంకటేష్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గార్ల పూర్వ విద్యార్థికి ప్రతిష్టాత్మక మయిన అవార్డు



గార్ల, సెప్టెంబర్17, నిజం న్యూస్:- గార్ల మండలం రామాపురం గ్రామానికి చెందిన డాక్టర్ గౌళి రాఘవేందర్ రావు, తండ్రి శ్యామసుందర్ రావు కు ప్రతిష్టాత్మమయిన “ఇంజనీర్ ఆఫ్ ది ఇయర్ - 2024” అవార్డు తెలంగాణ ప్రభుత్వం మరియు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా ఇంజనీర్, తెలంగాణ సెంటర్ సంయుక్తంగా ఇంజనీర్ డే సందర్భంగా ఈ నెల 15వ తారీఖున హైదరాబాద్ ఇన్స్టిట్యూ సెంటర్, లో జరిగిన కార్యక్రమంలో బహుకరించారు. రాఘవేందర్ రావు 10 వ తరగతి వరకు గార్ల హైస్కూల్ లో చదివారు.ఆ తరువాత మెకానికల్,ఇంజనీరింగ్ లో పట్టభద్రులు అయ్యారు. ఆ తరువాత ప్రతిష్టాత్మకమయిన ఐఐటి ఖరగ్పూర్ లో మరియు పీహెచ్డీ పట్టా కూడా పొందారు. ఈ విధంగా గార్ల మండలం రాంపురం గ్రామానికి ప్రతిష్టాత్మకమైన అవార్డు పొందినందుకు పలువురు ప్రజాప్రతినిధులు పుర ప్రముఖులు మేధావులు రాఘవేంద్రరావును అభినందించారు.

## అత్యంత ధర 3,0,1116/- పలికిన శివాజీ చౌక్ - వేపచెట్టు గణేశుని లడ్డు



కల్వకుర్తి సెప్టెంబర్ 17 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):- కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలోని అత్యంత చరిత్ర కలిగిన శివాజీ చౌక్ లోని వేప చెట్టు వినాయకుడి లడ్డూని ముకురాల గ్రామానికి చెందిన కొప్పుల జయవర్ధన్ రెడ్డి ( ఎన్నారై ఆస్ట్రేలియా), తండ్రి కొప్పుల శేఖర్ రెడ్డి 3,0,1116/- మూడు లక్షల రూపాయలకు లడ్డూని వేలం పాటలో దక్కించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వేపచెట్టు గణేష్ భక్త బృందం వారు మాట్లాడుతూ కల్వకుర్తి పట్టణంలోనే మొట్టమొదటి వినాయకుడు 50 సంవత్సరాల పైబడిన చరిత్ర కలిగిన వినాయకుడు వద్ద లడ్డు తీసుకున్న కొప్పుల జయవర్ధన్ రెడ్డి కుటుంబానికి శుభం కలగాలని విఘ్నేశ్వరుని ప్రార్థిస్తున్నామని తెలియపరచడం జరిగింది.

## ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ





**తంగళ్లపల్లి, సెప్టెంబర్ 17, (నిజం చెపుతాం)** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో భాగంగా మండల కాంగ్రెస్ పార్టి నాయకులు, మహిళా కార్యకర్తలు తధితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**ఇల్లంతకుంట, సెప్టెంబర్ 17(నిజం చెపుతాం)**

ఇల్లంతకుంట మండల కేంద్రంలో మంగళవారం ఉదయం జరిగిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంలో కాంగ్రెస్ పార్టీ ఇల్లంతకుంట అధ్యక్షులు రాఘవరెడ్డి, మానకొండూర్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి, భాగ్యలక్ష్మి బాలరాజ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, ఇతర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ ముఖ్య నేతలు, కాంగ్రెస్ పార్టీ ఇల్లంతకుంట మండల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పసుల వెంకటి మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలన, పారదర్శక పాలనతో సమాజంలో అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. సోనియా గాంధీ కృషితోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణను అన్ని రంగాల్లో అగ్రభాగాన ఉంచేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అన్నింటినీ నెరవేర్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని తెలిపారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ స్ఫూర్తితో నిరంతరం ప్రజా శ్రేయసే లక్ష్యంగా అవిశ్రాంతంగా పాటుపడుతున్న తెలంగాణ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని రాఘవరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తాట్ల వీరేశం,ఐరెడ్డి సురేందర్ రెడ్డి,మచ్చ రాజేశం, సుధగోని తిరుపతి గౌడ్, కేతిరెడ్డి వెంకట్రెడ్డి,కొమ్ముల నర్సింగం,టౌన్ అధ్యక్షుడు మామిడి నరేష్,గ్రామ శాఖ అధ్యక్షులు మంద పెద్ద బాల్రెడ్డి, పర్స ఐలయ్య,నేరేళ్ళ విజయ్,ఎలుక అనిల్,జేరుపోతుల కుమార్,మచ్చ దాస్,ముజాఫర్ బత్తిని నారా గౌడ్,కాసు పాక శంకర్, కాసుపాక రమేష్,నరేష్,ముత్యం సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వనపర్తి జిల్లా ఎస్పీకి పితృవియోగం



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 17 వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్,ఐపిఎస్ గారి తండ్రి రావుల నిరంజనాచారి వయసు 84 సం. తెల్లవారుజామున మూడున్నర గంటలకు మరణించడం జరగటంతో రావుల కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది.శ్రీ రావుల నిరంజనాచారి 1941 లో జన్మించి 17 వ సంవత్సరాల వయసులో సహకార శాఖలో ఉద్యోగం పొందారు. జగిత్యాల, ఆదిలాబాద్, మంచిర్యాల్ ప్రాంతాలలో డిప్యూటీ రిజిస్ట్రార్ గా మరియు డిఆర్డిఏలో పరిపాలనాధికారిగా 41 సంవత్సరాలు సేవలందించి రిటైర్ అయ్యారు.11సార్లు ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసలు అందుకొన్నారు. కీర్తిశేషులు శ్రీ రావుల నిరంజనాచారికి ముగ్గురు సంతానం మొదటగా రావుల శశిధర్ జాయింట్ కమిషనర్ కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ ,రెండవ సంతానం మంజుల, మూడవ సంతానము రావుల గిరిధర్ ఐపీఎస్ . సూపరిడెంట్ ఆఫ్ పోలీస్ వనపర్తి శ్రీ రావుల నిరంజనచారి అద్వైత సిద్ధాంతకర్త.వారి మృతి పట్లవనపర్తి జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీ రామదాసు తేజావత్ వనపర్తి డిఎస్పి జె వెంకటేశ్వరరావు మరియు వనపర్తి పోలీసు సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.

## రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ గ్రహీత పలుస శంకర్ గౌడ్ కి గ్రామస్తుల పౌరసన్మానం:-దాడి యోగానంద రెడ్డి



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 17 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5 న,శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం సందర్భంగా,ఉత్తమ ఉపాధ్యాయులకు ఇచ్చే గౌరవ పురస్కారం,రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును,ప్రస్తుతం యాపర్ల గ్రామ గెజిటెడ్ హెడ్మాస్టర్ గా పనిచేస్తున్న,తాటిపాముల గ్రామానికి చెందిన శ్రీ పలుస శంకర్ గౌడ్ కి,తాను గత 35 సంవత్సరాలుగా విద్యార్థులకు అందించిన సేవలకు గాను దక్కింది. ఈ సందర్భంగా, గ్రామ ప్రజలు తాటిపాముల గ్రామంలోని దేవాలయంలో,ఘనంగా పౌర సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు,యువకులు,మహిళలుఅవార్డు గ్రహీత శంకర్ గౌడ్ ను ఊరేగింపుగా గ్రామ రామాలయం దగ్గరికి ఆహ్వానించి పూజా కార్యక్రమం నిర్వహించి శాలువ, పూలమాలలతో సత్కరించారు.శంకర్ గౌడ్ కు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ రావడం తమందరికి గర్వకారణంగా ఉందని ఆయనను కొనియాడారు.శంకర్ గౌడ్ కి శాలువా,పూలమాల వేసి శుభాకాంక్షలు తెలియజేసిన తాటిపాముల కాంగ్రెస్ లీడర్ దాడి యోగానంద రెడ్డి,బోయ అంకె కురుమయ్య,బ్యారం రాములు యాదవ్,దాడి వాసుదేవా రెడ్డి, మటం సిద్దయ్య,తెలుగు బాలస్వామి,బొంబాయి రాములు,తెలుగు హరికృష్ణ, పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎందుకు తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ఏర్పాటు చేయలేకపోయామని ఆత్మ పరిశీలన చేసుకోండి

**- రాపోతు అనిల్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కల్వకుర్తి నియోజకవర్గం**

**- పాడి కౌశిక్ రెడ్డి మతిస్థిమితం కోల్పోయాడు , ఆయన ఎర్రగడ్డ పిచ్చాసుపత్రిలో చేరాలి**

**- తెలంగాణ లో అల్లర్లు లేపాలనే కుట్రలకి తెరదీస్తున్న బిఆర్ఎస్ నేతలు.**



కల్వకుర్తి సెప్టెంబర్ 17 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):- పాలాభిషేకాలు చేసేముందు గడిచిన పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఎందుకు సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయలేకపోయారని ఆత్మ పరిశీలన చేసుకోవాలని తెలిపారు యువజన కాంగ్రెస్ తాలూకా అధ్యక్షులు రాపోతుఅనిల్ గౌడ్. తెలంగాణ సెంటిమెంట్ తో గద్దెనెక్కిన బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం గడచిన పదేళ్లలో దానిని మరిచి తోడేళ్లలా తెలంగాణను దోచుక తిన్నారని తెలిపారు. వారికి తెలంగాణ అనే పదాన్ని కూడా పలికే అర్హత కూడా లేదని తెలిపారు. ప్రజలు ఆ పార్టీని చీదరించుకున్న తర్వాత మళ్లీ ఇప్పుడు తెలంగాణ సెంటిమెంట్ ను రాజేసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో లోపల తెలంగాణ తల్లి విగ్రహాన్ని డిసెంబర్ 9 వరకు ఏర్పాటు చేస్తామని తెలిపారు అన్నారు. భారతరత్న , మాజీ ప్రధాని, ఈ దేశంలో కంప్యూటరైజేషన్, టెలికమ్యూనికేషన్ వ్యవస్థలను తీసుకువచ్చి ఈ దేశాన్ని నూతన టెక్నాలజీ రంగం పైపు పరుగులు పెట్టించిన నేత రాజీవ్ గాంధీ. ఈ దేశం భవిష్యత్తు కేవలం యువత చేతిలోనే ఉందని వారికి 18 సంవత్సరాలకే ఓటు హక్కును కల్పించిన గొప్ప నేత రాజీవ్ గాంధీ అలాంటి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని సచివాలయంలో ఏర్పాటు చేస్తే బిఆర్ఎస్ నేతలు అక్కసు వెళ్ళగక్కడం సిగ్గుచేటు అన్నారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మతిస్థిమితం కోల్పోయాడని, ఆయన ఎర్రగడ్డ పిచ్చి అస్పత్రి లో చేరాలని అనిల్ గౌడ్ సూచించారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పై మరొకసారి ఇష్టం వచ్చినట్లు మాట్లాడి , కాంగ్రెస్ కార్యకర్తల సహనాన్ని పరీక్షించవద్దు అని తెలిపారు.

## చట్ట వ్యతిరేకమైన పనులు ఎవరు చేసినా సహించేది లేదు.. సీఐ ఇంద్రసేనారెడ్డి



రామగుండం సెప్టెంబర్ 17, నిజం న్యూస్ పెద్దపల్లి జిల్లా: రామగుండం పారిశ్రామిక కేంద్రంలోసోమవారం నాడు గణేష్ విగ్రహ నిమర్జనం ఊరేగింపు కార్యక్రమంలో.. అడ్డగుంటపల్లి రామాంజనేయ బార్ అన్ దగ్గర జరిగిన గొడవలో..గాంధీనగర్ కు చెందిన ఐదుగురు వ్యక్తులు ఇందిరానగర్ కాలనీకి చెందిన వ్యక్తులపై,దాడి చేసి గాయంవరిచినారు. గాయపరిచిన విషయంలో వారి పైన హత్యాయత్నం కేసు నమోదు చేసి,ఈరోజు అందులో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి జైలుకు పంపడం జరుగుతున్నది. అది వ్యక్తిగతంగా.. మనసులో పెట్టుకొని, గాంధీనగర్ కు చెందిన మణికంఠ,అరుణ్, మరో ఇద్దరు వ్యక్తులు, కేసీఆర్ కాలనీకి చెందిన మహేందర్ అనే వ్యక్తితో కలిసి అడ్డగుంటపల్లిలోని రామాంజనేయ బార్ దగ్గర ఇందిరానగర్ కు చెందిన విష్ణు,మరో ఇద్దరి పైన దాడిచేసి గాయపరిచినారు. వారిని ఈరోజు అరెస్టు చేసి జైలుకు పంపడం జరుగుతుంది.చట్ట వ్యతిరేక కార్యక్రమాలు ఎవరు చేసినా తక్షణమే చట్టప్రకారం వారి పైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేసే వ్యక్తులపైన,నిరంతర నిఘా కూడా కొనసాగుతుంది.వారి పైన కఠిన శిక్షలు పడేవిధంగా పనిచేస్తామని, అందరూ..చట్ట ప్రకారం నడుచుకోవాలని సూచించనైనది.ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఎస్ఐ రమేష్ తో పాటు పోలీసులు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ గారు ఆంగొతు రాములు కుటుంబానికి వెంటనే న్యాయం చేయాలి

**- నూకల రేణుక, రాజేందర్, రవి, పాపిరెడ్డి వారితోపాటు 20 మందిపై సుమోటోగా ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్**

**- బోడ రమేష్ నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మహబూబాబాద్**



మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 17 (నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా మాదాపురం రెవిన్యూ పరిధిలో తూర్పు తండా కు చెందిన ఆంగోతు రాములు గతంలో కొంత భూమిని నూకల రేణుకకు అమ్ముకోగా మిగిలిన భూమిలో రాములు వ్యవసాయం చేసుకుంటున్నాడు. అట్టి భూమిని నిరక్షరాస్యులైన, అమాయకులైన గిరిజన కుటుంబానికి చెందిన రాములు యొక్క మిగిత భూమిని కలుపుకుని పట్టా పాస్ బుక్కులు చేయించుకున్నారు. ఈ విషయంలో గత కొన్ని రోజులుగా నూకల రేణుక మరియు వారి సంబంధికుల చుట్టు తిరిగిన ఫలితం లేదు. ఈరోజు గిరిజన లంబాడి కుటుంబానికి చెందిన రాములు మరియు వారి కుటుంబ సభ్యులు చేనులో పనిచేసుకుంటుండగా నూకల రాజేందర్ రవి పాపిరెడ్డి తో పాటు 20 మంది వచ్చి వారిని భయభ్రాంతులకు గురిచేసి వారిపై దాడి చేయడాని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. జిల్లా కలెక్టర్ వారిపై చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతాం

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

**- విశ్వకర్మ జయంతి వేడుకలు**

**- భారత ప్రధాని ప్రియతమ నేత నరేంద్ర మోదీ పుట్టినరోజు వేడుకలు.**



కల్వకుర్తి తలకొండపల్లి సెప్టెంబర్ 17 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):-కల్వకుర్తి నియోజకవర్గంలోని తలకొండపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు బస్టాండు ఆవరణలో బీజేపీ నాయకుల నెత్రుత్వంలో జాతీయ జెండా ఎగురవేసి తెలంగాణ అమరవీరులకు వందనాలు తెలుపడం జరిగింది.ప్రియతమా నేత భారత ప్రధాని నరేంద్ర మోదీ 74వ పుట్టినరోజు పురస్కరించుకొని కేక్ కట్ చేసి ,బస్టాండ్ ఆవరణలో విశ్వకర్మ జయంతి సందర్భంగా మిఠాయిలు,పళ్ళు,పంంపిని చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు, చంద్రధాన మాజీ సర్పంచ్ బక్కి కుమార్ , బీజేపీ మండల అధ్యక్షులు రవి గౌడ్ , మాజీ ఎంపీటీసీ హేమ రాజు , మాజీ ఉప సర్పంచ్ బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్, బీజేవైఎం జిల్లా నాయకులు పోతుగంటి మహేష్,శ్రీశైలం యాదవ్, శాంతకుమారి యాదయ్య, కుమార్ గౌడ్,పద్మ గణేష్,దుగ్గపురం, బాలకృష్ణ, యాదయ్య,తుమ్మ శ్రీను, బొల్ల శ్రీను,భగవంతు,ప్రహలద్,శేఖర్ గౌడ్, పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న గులాబీ పార్టీ శ్రేణులు



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 17 అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు కొత్తకోట మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన పార్టీ శ్రేణులు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహాన్ని కాకుండా తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలని కొత్తకోట మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యువ నాయకులు గాడిల ప్రశాంత్, మాజీ ఎంపీపీ గుంత మౌనిక, గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17 విలీన దినం - సిపిఎం...



కల్వకుర్తి పట్టణం సెప్టెంబర్ 17 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):- తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా సెప్టెంబర్ 17న తెలంగాణ విలీన దినోత్సవ సభ కల్వకుర్తి సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిపారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ వాయిస్ పత్రిక ఎడిటర్ కె. వెంకటేశ్వర్లు సిపిఎం జిల్లా నాయకులు ఏపీ మల్లయ్య, సదానందం గౌడ్ పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ సాయుధ రైతంగ పోరాటం 1946 నుంచి 51 వరకు ఐదు సంవత్సరాలు జరిగినదని భారతదేశం లో ఆనాడు 565 సంస్థానాలు ఉన్నాయని అందులో హైదరాబాద్ ఒకటి అన్నారు. ఒక్కో సంస్థానంలో ఒక్కో రాజు హిందువులు ఉన్నారు, ముస్లింలు ఉన్నారు. ప్రజలపై బారాలు మోపుతూ బలవంతపు పన్నులు, దౌర్జన్యాలు, మహిళలను చర్చటం లాంటి ప్రజలను హింసిస్తూ వేల ఎకరాలను దొరలు, జాగీరుదార్లు విష్ణురు రామచంద్రారెడ్డి లాంటి భూస్వాములు అనుభవిస్తూ వారి భూముల్లో పేదలతో వెట్టిచాకిరి చేయిస్తూ వారి శ్రమను దోచుకునే వారనీ హైదరాబాద్ రాజు ఏడవ నవాబు మీరు ఉస్మాన్ అలీ ఆధీనంలో ఉన్న ప్రైవేట్ గుండాల సైన్యం రజాకర్లు అని అందులో హిందువులు ఉన్నారు, ముస్లింలు ఉన్నారు వీరికి వ్యతిరేకంగా భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం ఆంధ్ర మహాసభ అదేవిధంగా కమ్యూనిస్టుల నాయకత్వంలో సాయుధ రైతాంగ పోరాటం జరిగిందని ప్రజలను చైతన్యం చేసి గుతుపలు, బరిసెలు చివరికి తుపాకులు పట్టి అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసి దొరలు భూస్వాములను గ్రామాలలో కి రానీయకుండా తరిమి కొట్టారని రాష్ట్రంలో కమ్యూనిస్టుల ప్రభావం పెరిగిపోతుందని కమ్యూనిస్టులు ప్రజలకు దగ్గరై ప్రభుత్వం కమ్యూనిస్టుల చేతుల్లోకి వెళుతుందని భయపడి చివరకు మీరు ఉస్మాన్ అలీతో నెహ్రూ మాట్లాడుకొని లొంగిపోవటానికి అన్ని ఒప్పందాలు చేసుకొని సకల సౌకర్యాలు కల్పిస్తూ రాజ మర్యాదలు చేసి హైదరాబాదు సంస్థానాన్ని ఇండియా యూనియన్ లో కలుపుకోవడం జరిగినదని అన్నారు .తెలంగాణ రైతాంగ పోరాటంలో 3000 గ్రామాలు విముక్తి అయి పది లక్షల ఎకరాల భూమి ప్రజలకు పంపిణీ జరిగినదని, అందులో దొడ్డి కొమురయ్య, బందగి లాంటి అనేకమంది అమరులైనారని నిజామ్ రాజుకు, భూస్వాములకు రక్షణగానెహ్రూ సైన్యాలు పంపడం వల్ల గ్రామాలు వదిలేసి పరారైన దొరలు, భూస్వాములు ఖద్దరు టోపీలు ధరించి నెహ్రూ సైన్యం అండ తో తిరిగి గ్రామాలకు వచ్చారని తెలంగాణ పోరాటంలో 1500 మంది చనిపోతే నెహ్రూ సైన్యాలు వచ్చాక 2500 మంది చనిపోయారని అన్నారు. స్వాతంత్ర పోరాటంలో గాని తెలంగాణ రైతాంగ పోరాటంల గాని ఎలాంటి పాత్ర లేని బిజెపి రాజకీయ లబ్ధి కోసం కులం పేరుతో మతం పేరుతో ప్రజలను రెచ్చగొడుతూ చరిత్రను వక్రీకరిస్తూ పబ్లిసిటీ చేసినంత మాత్రాన ప్రజలు నమ్మరని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు జిల్లా నాయకులు చిలుక బాలరెడ్డి, కిషోర్, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. శ్రీనివాసులు, రిటైర్డ్ ఎంఈఓ టి. కృష్ణారెడ్డి, రజక సంఘం నాయకులు మేకల కృష్ణయ్య, సిపిఎం నాయకులు సిద్దయ్య, బక్కయ్య, తిరుపతయ్య, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు మహేష్, సిఐటియు నాయకులు రాజు, యాదయ్య, ప్రభాకర్, ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ డీలక్స్ బస్సు, మోటార్ సైకిల్ ఢీ

## - ఇద్దరు మృతి విషాదంలో రంగాపురం గ్రామస్తులు



వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రంగాపురం పోగాకు కంపెనీ వద్ద జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో రంగాపురం గ్రామానికి చెందిన పెండ్లి రాముడు (60) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మసీద్ శేఖర్ (58) తీవ్రంగా గాయపడగా హైవే అంబులెన్స్ లో వనపర్తి ప్రభుత్వాసుపత్రి చికిత్స కోసం తీసుకెళుతుండగా మార్గ మధ్యలో నే చనిపోయాడు. వివరాల్లోకి వెళితే హైదరాబాద్ నుంచి కర్నూల్ ?వెళ్తున్న టీఎస్?ఆర్టీసీ సూపర్ డీలక్స్ బస్సు.. పోలం పనుల నిమిత్తం టీవీఎస్? ఎక్స్?ఎల్? వాహనంపై గ్రామానికి చెందిన పెండ్లి రాముడు, మసీద్ శేఖర్ పొగాకు కంపేని దగ్గర క్రాస్ రోడ్డు దాటుతుండగా హైదారాబాద్ నుంచి కర్నూల్ వెట్కపు వెళుతున్న టీఎస్?ఆర్టీసీ సూపర్ డీలక్స్ బస్సు వేగంగా ఢీకొట్టింది. ఒకేరోజు గ్రామంలో ఒకే కులానికి చెందిన ఇద్దరు వ్యక్తులు చనిపోవడంతో దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అంతేకాక గ్రామంలో ఇదే సెప్టెంబర్ నెలలో నలుగురు వ్యక్తులు చనిపోవడం గ్రామంలో చర్చానీయంగా మారింది

# అత్యంత ధర 3,0,1116/- పలికిన శివాజీ చౌక్ - వేపచెట్టు గణేశుని లడ్డు




కల్వకుర్తి సెప్టెంబర్ 17 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):- కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలోని అత్యంత చరిత్ర కలిగిన శివాజీ చౌక్ లోని వేప చెట్టు వినాయకుడి లడ్డూని ముకురాల గ్రామానికి చెందిన కొప్పుల జయవర్ధన్ రెడ్డి ( ఎన్నారై ఆస్ట్రేలియా), తండ్రి కొప్పుల శేఖర్ రెడ్డి 3,0,1116/- మూడు లక్షల రూపాయలకు లడ్డూని వేలం పాటలో దక్కించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వేపచెట్టు గణేష్ భక్త బృందం వారు మాట్లాడుతూ కల్వకుర్తి పట్టణంలోనే మొట్టమొదటి వినాయకుడు 50 సంవత్సరాల పైబడిన చరిత్ర కలిగిన వినాయకుడు వద్ద లడ్డు తీసుకున్న కొప్పుల జయవర్ధన్ రెడ్డి కుటుంబానికి శుభం కలగాలని విగ్నేశ్వరుని ప్రార్థిస్తున్నామని తెలియపరచడం జరిగింది.

# కుక్కల బెడదను తొలగించాలని మున్సిపల్ చైర్మన్ కు వినతి



దేవరకద్ర/కొత్తకోట సెప్టెంబర్ 17 (నిజం న్యూస్): మున్సిపల్ పట్టణ కేంద్రంలోని 15వ వార్డులో కొనసాగుతున్న కుక్కల బెడదను వార్డు ప్రజలను కాపాడాలని కౌన్సిలర్ ఖాజామనద్దీన్ తోపాటు బిఆర్ఎస్ నాయకులు మున్సిపల్ చైర్మన్ కు వినతి పత్రం అందించారు. ముఖ్యంగా వార్డుల్లోని చాలా కాలనీలో వీధి కుక్కల నుండి చిన్నారులకు పొంచి ఉన్న ప్రమాదాన్ని నివారించాలని ఈ కార్య క్రమంలో కో అప్షన్ సభ్యురాలు సుజాత అద్వాని శ్రీను,ఉద్యమ కారుడు చాంద్ పాషా, పట్టణ ప్రధాన కార్యదర్శి వికాస్, పార్టీ పట్టణ మైనారిటి అధ్యక్షులు డాక్టర్ సాజిద్ అలీలు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుల చేతిలో అధికారుల సన్నాయి నొక్కులకు.. పట్టణంలో పడకేసిన పారిశుధ్యం



## - పారిశుద్ధ్య లోపంతో ప్రబలుతున్న విష జ్వరాలు.. ప్రజల్లో భయాందోళన
## - కొత్తకోటలో పాలకుల కోసం పనిచేసే కమిషనర్లు.. ప్రజల కోసం పనిచేయరు
## - కాంగ్రెస్ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు మేస్త్రి కరేటే శ్రీనివాస్ యాదవ్

దేవరకద్ర/కొత్తకోట సెప్టెంబర్ 17 (నిజం న్యూస్): మున్సిపల్ పాలకుల చేతిలో అధికారులు సన్నాయి నొక్కులు నొక్కుతూ.. పట్టణ పారిశుధ్యంని పడకేచేశారని ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. కొత్తకోట నూతన మున్సిపాలిటీ ఏర్పాటు అనంతరం బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కొన్ని వార్డులను మాత్రమే అభివృద్ధి చేసుకుంటూ మిగతా వార్డుల అభివృద్ధిని గాలికి వదిలేయడంతో పారిశుధ్యం లోపించి ప్రజలు డెంగ్యూ మలేరియా వంటి అనారోగ్యాల బారిన పడుతున్నారని అన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న సమయంలో పాలకుల నిర్లక్ష్యానికి ప్రజలు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటూ ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారని అంటున్నారు. గత కొద్ది నెలలుగా మున్సిపల్ వైస్ చైర్మన్ మూడో వార్డులోని డ్రైనేజ్ ను శుభ్రం చేయకపోవడంతో చదరంతో మురుగు ఏర్పడి రోగాల బారిన పడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో నమ్మి ఓట్లు వేయించుకున్న నాయకులు గెలిచాక వార్డు సమస్యలపై దృష్టి సాధించింది లేదని చాలా సందర్భాల్లో డ్రైనేజ్ సమస్యపై మున్సిపల్ కమిషనర్ తో విన్నవించుకున్న మున్సిపల్ చైర్మన్ ద్వారా అధికారులకు తెలియజేయాలని సన్నాయి నొక్కులు నొక్కుతున్నట్లుగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు మేస్త్రి కరేటె శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ కొత్తకోట నూతన మున్సిపాలిటీ ఏర్పాటు నుంచి మున్సిపల్ కార్యాలయానికి వచ్చిన కమిషనర్లు కేవలం మున్సిపల్ చైర్మన్ కోసం పనిచేసే అధికారులు మాత్రమే వస్తున్నారు తప్ప.. ప్రజల కోసం పనిచేసే అధికారులు మాత్రం రావడంలేదని అందుకు ప్రజలు వాపోతున్నారని పేర్కొన్నారు. అంతే కాకుండా పట్టణంలో చాలా చోట్ల రోడ్డు పక్కన చెత్తాచెదారంతో అపారిశుద్ధ్యం నెలకొందని తద్వారా తీవ్రమైన దుర్వాసనతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని పట్టణవాసులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. పట్టణ పారిశుధ్యం కారణంగా దుర్వాసనతో పాటు దోమలు మరింత వృద్ధి చెంది వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని అన్నారు. కావున తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి పట్టణంలో పేరుకుపోయిన పారిశుద్ధ్యన్ని వెంటనే తొలగించి, భవిష్యత్తులో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నట్లు పేర్కొన్నారు.

# ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని రోగులకు పండ్లు పంపిణీ



దేవరకద్ర/కొత్తకోట సెప్టెంబర్ 17 (నిజం న్యూస్): భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రిలో భాజపా నాయకులు రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశ సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న వ్యక్తి మన భారత ప్రధాని నరేంద్ర మోడీ అని అన్నారు. దేశ ప్రజల సంక్షేమ అభివృద్ధికి తోడ్పడాలని ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. దేశంలోని ప్రతి మారుమూల గ్రామానికి బిటి రోడ్లు సిసి రోడ్లు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి గ్రామాల అభివృద్ధికి పునాదులు వేశారన్నారు. దేశంలోని ప్రతి పేద కుటుంబానికి ఉచిత రేషన్ బియ్యం అందిస్తూ ఆరోగ్య పరిరక్షణకు ఆయుష్మాన్ భారత్ ప్రవేశ పెట్టారన్నారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన భారత్ ప్రధాని పాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నట్లుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నవీన్ కుమార్ రెడ్డితోపాటు ఎండి మోయిన్ , రామకృష్ణారెడ్డి , రాజారాం యాదవ్ , కొమ్ము సురేష్ , జనసేన నాయకులు శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం...



## - ఉప్పల్ లో జెండా ఆవిష్కరించిన నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17, ( నిజం న్యూస్ఃఉప్పల్ నియోజకవర్గంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకలను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ తో పాటు పలు ప్రాంతాలలో జెండాను ఆవిష్కరించారు. సెప్టెంబర్ 17ను సీఎం రేవంత్ రెడ్డి పిలుపుమేరకు ప్రజా పాలన దినోత్సవం గా జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో, ప్రజా పాలన జరుగుతుందన్నారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధినే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రజలకు సుభిక్షంమైన పాలన అందిస్తున్నట్టుగా గుర్తు చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిది తోఫిక్ ,బొపన్న సుధాకర్ రెడ్డి,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి,బజారు జగన్నాథ్ గౌడ్ ,సూర్వి మురళి గౌడ్ కొంపల్లి బాలరాజ్ ,లింగంపల్లి రామకృష్ణ ,నాచారం ,హబ్సిగూడ ,రామంతాపూర్ ఉప్పల్ చిల్కానగర్ ,డివిజన్ అధ్యక్షులు మల్కాలపల్లి రాజేష్, బకారం లక్ష్మణ్,ఎం డి రఫిక్, విజయ్ కుమార్, శ్రీకాంత్ గౌడ్, కృష్ణ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, రాంరెడ్డి, నూతనకంటి రాజు, మహేష్ యాదవ్, రమేష్ గౌడ్, మామిడాల రాజి రెడ్డి, గుంతల శేఖర్ రెడ్డి, యూసఫ్, నర్సింగ్ రావు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీమంత్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మామిడాల సంతోష్ రెడ్డి, గురువు, టోనీ ఫ్రాన్సెస్,ఉపేందర్ రెడ్డి,శ్రీకాంత్ యాదవ్, తుమ్మల దేవి రెడ్డి,అలుగుల అనీల్ కుమార్, ఆల్వాల్ భాస్కర్, జనగాం రామకృష్ణ, అన్వార్ పాషా, ఆఫ్జల్ భాయ్, నాగూర్ బాషా, ప్రశాంత్ రెడ్డి,నర్సింగ్ రావు, షారుఫుద్దీన్,చెంద్రశేఖర్ రెడ్డి,సుక్క జీవన్,ప్రేమ్,భాస్కర్ రెడ్డి, %ఎష్ట% శ్రీనివాస్, రత్నం, ఎం సురేష్ యాదవ్, తుమ్మల రాజేందర్ రెడ్డి, వెంకటేష్ సెట్,సందీప్, భాస్కర్, జంగయ్య, ఎస్ జంగయ్య, షాగా శ్రీధర్, విజయ్, అరుణ్ సాయి, బెస్త భాస్కర్, సతీష్ గౌడ్, నాగ మల్లయ్య, శంకర్ గౌడ్,బొట్టు రాజేష్,నల్లవెల్లి మహేందర్,పల్లె రమేష్, పిట్టల సాయిలు, పాస్తం శ్రీరాములు, తూర్పటి జంగయ్య,సోను గౌడ్, సుబ్బారావు, రాజేష్, నవీన్,అంజయ్య,భాస్కర్,రాధా కృష్ణ,ధర్మ నాయక్, లక్ష్మి నారాయణ, వెంకటేష్, రవి కుమార్, రాజన్న,మురళి ముదిరాజ్, లక్ష్మా రెడ్డి, వాసు, రాఘవేంద్ర ప్రసాద్,మహిళా అధ్యక్షురాలు అమరేశ్వరి గారు, ప్రేమలత గారు, బండారు జ్యోతి గారు, విజయ గారు, శోభ రెడ్డి గారు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ ,మహిళ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పాత పింఛను పథకం సాధనే ధ్యేయం



## - ఎన్ ఓ పి ఆర్ యూ ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మాచన రఘునందన్

మహేశ్వరం, సెప్టెంబర్ 17 నిజం, న్యూస్ ప్రతినిధి:పాత పింఛను పథకమే శ్రేష్టమని, ఎన్ పీ ఎస్, యూ పి ఎస్ ఇలా ఎన్ని రకాలుగా పింఛను పథకం ను అమలు చేసినా ఉద్యోగులకు నిరుత్సాహ పరచడం ఖాయం అని నేషనల్ ఓల్డ్ పెన్షన్ రెస్టరేషన్ యునైటెడ్ ఫ్రంట్ (ఎన్ ఓ పీ ఆర్ యూ ఎఫ్) తెలంగాణ అధ్యక్షుడు మాచన రఘునందన్ అన్నారు. ఢిల్లీ ఎన్ ఓ పి ఆర్ యూ ఎఫ్ జాతీయ కార్యవర్గ సమావేశం లో ఆయన ఎన్ ఓ పి ఆర్ యు ఎఫ్ జాతీయ అధ్యక్షుడు బిపి రావత్, అఖిలభారత రైల్వే సమాఖ్య ప్రధాన కార్యదర్శి శివ గోపాల్ మిశ్రా తో కలిసి ఆయన దక్షిణ భారత ప్రతినిధి గా పాల్గొన్నారు .ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే, ఎంపీ లకు ఎలాగైతే పింఛను ఇస్తున్నారో అలాగే ఉద్యోగులకు ఇవ్వడం లో పాలకులకు ఉన్న ఇబ్బంది ఏంటో అర్థం కావడం లేదని ఆయన తెలిపారు. ఒకే దేశం ఒకే పెన్షన్ అని దేశం యావత్తు నినదించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రఘునందన్ గుర్తు చేశారు. ప్రతి రాష్ట్రం లో,అన్ని జిల్లాల్లో సీ పీ ఎస్, ఎన్ పీ ఎస్ ఉద్యోగులు పాత పెన్షన్ పునరుద్ధరణ కోసం ఉద్యమించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎన్ ఓ పీ ఆర్ యూ ఎఫ్ ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పిఎం ఆవాస్ యోజన 2.0 పథకాన్ని ప్రారంభించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

నిర్మల్ బ్యూరో సెప్టెంబర్17(నిజం చెపుతాము ప్రతినిధి )దేశవ్యాప్తంగా ఇండ్లు లేని వారికి పక్కా ఇండ్లను నిర్మించేందుకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒడిశా రాష్ట్రం లో మంగళవారం ప్రారంభించారు. సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, రెండవ దశలో ఈ పథకంలో భాగంగా ఒక కోటి మందికి పక్కా ఇండ్లను నిర్మించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. 10 లక్షల కోట్లతో ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి గాను రెండు లక్షల 30 వేల రూపాయల సహాయాన్ని అందించనున్నామని తెలిపారు. కలెక్టరేట్ నుంచి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఈ కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందేందుకు అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అనంతరం ఈ పథకము మొదటి దశ లబ్ధిదారులతో కలిసి ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పోస్టర్ లను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ సుభాష్, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ మెప్పుల కోసం సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు సరికాదు

## - బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం



దేవరకద్ర/కొత్తకోట సెప్టెంబర్ 17 (నిజం న్యూస్): తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయవలసిన స్థలంలో సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ సచివాలయం ముందు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాటును నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పాత జూనియర్ కళాశాల ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహానికి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి ఎలాంటి సంబంధం లేని నాయకుని విగ్రహం ఏర్పాటు చేయడం ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం ప్రాణ త్యాగం చేసిన ఉద్యమకారులను అవమానించడమేనని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ మెప్పుల కోసం పనిచేసి తెలంగాణ ప్రజల మనోభావాలను ఆత్మగౌరాన్ని అవమానించినట్టుగా పేర్కొన్నారు. చేసిన తప్పును సరిదిద్దుకోవాలని లేదంటే కచ్చితంగా తెలంగాణ ప్రజలు సరైన సమయంలో బుద్ధి చెప్పటం ఖాయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ , మాజీ ఎంపిపి గుంత మౌనిక మల్లేష్ , మున్సిపల్ చైర్మన్ పొగాకు సుకేసిని విశ్వేశ్వర్ , మాజీ సిడిసి చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి , అధికార ప్రతినిధి గాడీల ప్రశాంత్ , కౌన్సిలర్లు నారమాన్ పద్మ అయ్యన్న , ఎరుకలు తిరుపతయ్య , ఖాజమైనదిన్ , రాములు యాదవ్ , సంధ్యా రవీందర్ రెడ్డి , మాజీ ఎంపిటిసి సభ్యులు బాబురెడ్డి , సత్యం యాదవ్ , మాజీ సింగల్ విండో సభ్యులు బాలకృష్ణారెడ్డి , అద్వానీ శ్రీను , చాపల భాస్కర్ , టిఆర్ఎస్ యూత్ నాయకులు శీను , చాంద్ పాషా, యువ నాయకులు రవి కుమార్ , వెంకటేష్ వినోద్ కుమార్ , టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఊర్కొండ మండలంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



ఊర్కొండ న్యూస్ 17 నిజం చెబుదాం నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం మండల కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయం. ఎంపీడీవో కార్యాలయం. పోలీస్ స్టేషన్లో. వివిధ గవర్నమెంట్ ఆఫీసులలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎంపీడీవో ఎమ్మార్వో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17 వ తేదీని తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా జరపాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. మండల ఎమ్మార్వో రామకోటి స్కూల్ పిల్లలను నోట్ బుక్ పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల సంబంధించిన అధికారులు. సిబ్బంది . ప్రజా ప్రతినిధులు మండల నాయకులు. గ్రామ ప్రజలు. గ్రామ పెద్దలు. యువకులు పాల్గొన్నారు

# నేడు శివగంగ దేవాలయ ఫౌండర్ ట్రస్టు చైర్మన్ 21 వ వర్ధంతి కార్యక్రమం

## - కుటుంబ సభ్యులు సతీమణి బాలమణి, కుమారుడు ఏకలవ్య.



మహేశ్వరం, సెప్టెంబర్ 17 నిజం, న్యూస్ ప్రతినిధి:నేడు మధ్యాహ్నం 1 గంటలకు శివగంగ దేవాలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ శంకర్ సార్ కత్రి 21 వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు సతీమణి బాలమణి, కుమారుడు ఏకలవ్య తెలిపారు. శివగంగ దేవాలయానికి ఆయన చేసిన సేవలు అమోఘమని వారు పేర్కొన్నారు. ప్రతి ఏట నిర్వహించే వర్ధంతి కార్యక్రమాన్ని ఆనవాయితీగా నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన శ్రేయోభిలాషులు పాల్గొని విజయవంతం చేయాలని వారు ఒక ప్రకటనలో తెలిపారు.

# తోవ్వేశారు... మర్చిపోయారు



షేర్ లింగంపల్లి చందానగర్ డివిజన్ ఓల్డ్ హాఫిజ్ పేట్ సెప్టెంబర్ 1 మంగళవారం( నిజం చెపుతాం న్యూస్ )ఓల్డ్ హాఫిజ్ పేట్ సాయి నగర్ యూత్ కాలనీలో డ్రైనేజీ పైపుల కోసం సిసి రోడ్లను తవ్వారు డ్రైనేజీ పైపులు వేసిన తర్వాత రోడ్డును గుంటలమయంగా మార్చి వదిలేశారు కొంచెం వర్షం పడ్డ ఆ వీధిలో గుండా వెళ్లడం నరకయాతన అనుభవిస్తున్నామని కాలనీవాసులు మడిపడుతున్నారు మోటార్ వాహనాలు ఉన్న వారి పరిస్థితి మరీ ఘోరంగా మారింది గుంటల మాయంగా మారిన రోడ్డులో వాహనాలు తీసుకురావడం ఇబ్బందికరంగా ఉండడం వల్ల వేరే వాళ్ళ ఇంటి ముందు పార్కింగ్ చేస్తున్నారు ఎక్కడ స్థలం లేక, దీనివల్ల బస్తీ వాళ్లు మా ఇంటి వద్ద ఎందుకు పార్కింగ్ చేశారు అనేసి అడుగుతున్నారు యూత్ కాలనీలో ఉన్న సిసి రోడ్లన్నీ గుంటల మయంగా మహారాయి, స్కూలు వాహనాలు మరియు జిహెచ్ఎంసి చెత్త సేకరించే బండి రావడానికి కూడా వీలు లేకుండా గుంటలమయంగా మారాయి అనేసి బస్తీ ప్రజలు ప్రజలు ఆగ్రహిస్తున్నారు దయచేసి ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి రోడ్డులను బాగు చేయించాలని బస్తీ ప్రజలు కోరుకుంటున్నారు

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

## - పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు వేం. నరేందర్ రెడ్డి.



మహేశ్వరం, సెప్టెంబర్ 17 నిజం, న్యూస్ ప్రతినిధి:నిజాం సర్కారుకు వ్యతిరేకంగా పోరాటం చేసి ఎంతోమంది తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా భారత ప్రభుత్వంలో విలీనం అయ్యేలా కృషి చేశారని సీఎం సలహాదారు వేం. నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రజాపాలన దినోత్సవం లో భాగంగా రంగారెడ్డి కలెక్టరేట్ లో కలెక్టర్ శశాంక, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి తో కలిసి అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజాం నవాబు పాలనకు విముక్తి కలిగి ప్రజాస్వామ్య స్వేచ్ఛ వాయువులు పీల్చుకున్న సెప్టెంబర్ 17 రోజు అని ఆయన గుర్తు చేశారు. తెలంగాణను సాధించుకొని స్వయంపాలన దిశగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ఎంతో విజయవంతంగా కొనసాగుతుందని ఆయన తెలిపారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, నాడు నిజాం ను గద్దె దించిన తెలంగాణ, నేడు నియంత్రత్వ పాలన సాగిస్తున్న దొరలను గద్దె దించిందని ఆయన గుర్తు చేశారు. ప్రజా పాలనలో ప్రతి ఒక్కరు బాగా స్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, మల్ రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, టి యు ఎఫ్ ఐ డి సి చైర్మన్ చల్ల నర్సింహారెడ్డి, రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రామిరెడ్డి, మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, నాయకులు ఏనుగు జంగారెడ్డి , దీప భాస్కర్ రెడ్డి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జండాను ఆవిష్కరించిన డాక్టర్ వి.విజయలక్ష్మి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ



( నిజం న్యూస్ ) షాద్ నగర్ : మంగళవారం షాద్ నగర్ డివిజన్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ ఆఫీసులో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా డాక్టర్ విజయలక్ష్మి జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి సంవత్సరము . సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం జరుపుకుంటాము ఈరోజును విలీన దినోత్సవం గా కూడా పిలుస్తామని చెప్పారు. 1947 సంవత్సరం భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత కూడా కొన్ని నెలలు హైదరాబాద్ సంస్థానాన్ని నిజాం నవాబు మీరు ఉస్మాన్ అలీఖాన్ పాలిస్తుండేవారు. అప్పుడు భారత ప్రజలు మరియు టంగుటూరి ప్రకాశం పంతులుగారు భారత సైన్య సహకారంతో నవాబు పాల నుండి తెలంగాణ తెచ్చుకున్నారు. అప్పటినుండి ఇప్పటివరకు సెప్టెంబర్ 17న ప్రతి సంవత్సరము తెలంగాణ విమోచన దినోత్సవం జరుపుకుంటున్నాము అని తెలియజేశారు. ఇప్పుడు మన తెలంగాణ ప్రభుత్వము ఆ దినోత్సవంను ప్రజాపాలన దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జే శ్రీనివాసులు ఫార్మసిస్టు ఉదయ్ కుమార్ హెల్త్ సూపర్వైజర్ సువర్ణ రవికుమార్ గౌస్ పిపి యూనిట్ స్టాఫ్ నర్స్ వినీత ఆశలు పాల్గొన్నారు..

# తుక్కుగూడ లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



మహేశ్వరం, సెప్టెంబర్ 17 నిజం, న్యూస్ ప్రతినిధి: తుక్కుగూడ మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ప్రజా పాలన దినోత్సవం లో భాగంగా జాతీయ జెండాను కమిషనర్ వెంకటరాముతో కలిసి ఎగురవేసిన చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆనాడు మన జాతి విముక్తి కోసం ఎందరో త్యాగదనులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా రజాకాలతో ఎన్నో పోరాటాలు చేశారని ఆయన గుర్తు చేశారు. అమరులను స్మరించుకోవడం మనందరి కర్తవ్యం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పద్మ శివయ్య గౌడ్, బాకి విలాస్, జాపాల భావన సుధాకర్, కమిషనర్ వెంకటరామ్, మేనేజర్ పర్వతాలు, ఆర్ ఓ జంగయ్య, సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోర్త్ సిటీ పనులకు త్వరలో శ్రీకారం...

## - మహేశ్వరాన్ని మున్సిపాలిటీగా చేస్తాం.
## - సీఎం సలహాదారు వేం. నరేందర్ రెడ్డి .



మహేశ్వరం, సెప్టెంబర్ 17 నిజం, న్యూస్ ప్రతినిధి:మహేశ్వరం నియోజకవర్గం దినదినం మహానగరంగా అభివృద్ధి జరగబోతుందని పదే పదే కేఎల్ఆర్ చెప్పిన మాటలు నిజం కాబోతున్నాయని సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారంరంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి సలహాదారు వేం. నరేందర్ రెడ్డితో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఫోర్త్ సిటీలో విద్య, వైద్య, మెట్రో, రహదారుల అభివృద్ధిపై కేఎల్ఆర్ విజన్ తో వెళు న్నారని దానికి అనుగుణంగా భవిష్యత్ లో పనులను ప్రారంభిస్తామని కలెక్టర్ శశాంకశర్మ, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులకు ఆయన సూచించారు మహేశ్వరం మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా మార్చితే మరింత అభివృద్ధి చెంది మౌలిక వసతుల కల్పన పెరుగుతుందని ఆయన చెప్పారు. విదేశాల్లో ఉన్న మెరుగైన విద్య సంస్థలను ఫోర్త్ సిటీలో నెలకొల్పి మన విద్యార్థులకు నైపుణ్యాలను పెంచుతామని ఆయన అన్నారు. త్వరలో ఈ ప్రాంతం భూముల విలువ భారీగా పెరుగుతుందన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందితే ఎంతోమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి, కృష్ణానాయక్, కాకి ఈశ్వర్ ముదిరాజ్, రాజునాయక్, బంగారు గల్ల లాజర్, సుభాష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వెళ్లి రావయ్యా... మళ్లీ రావయ్యా... గణపయ్యా...





గండిపేట్, సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం): గణేష్ నిమజ్జనం పురస్కరించుకొని గణేష్ మండప నిర్వాహకులు హుస్సేన్ సాగర్ వైపు తరలించారు. మంగళవారం గణేష్ మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాథులను హుస్సేన్ సాగర్ లో నిమజ్జనం చేశారు ఈ క్రమంలో గాంధీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాథునికి నారాయణ ప్రసాద్ తివారి, మల్లికార్జున్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లంగర్ హౌస్ లో పలు ప్రాంతాల్లో స్వాగత వేదికలను ఏర్పాటు చేసి గణనాథులకు పూజలను నిర్వహించారు. స్థానిక నాయకులు పూర్ణచందర్ రావు, ఇంద్రసేనారెడ్డి, చంటిబాబు, నాగేంద్ర ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం






చేవెళ్ల, సెప్టెంబర్ 17 (నిజం న్యూస్) : ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశాల మేరకు చేవెళ్ల మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామపంచాయతీ కార్యాలయాలలో మొదటి ప్రజాపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో సాయిరాం, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీఓ కార్యాలయంలోఎంపీడీఓ హిమబిందు, ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ కిషన్, పోలీసు స్టేషన్ కార్యాలయంలో సీఐ భూపాల్ శ్రీధర్, ముడిమ్యాల పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ గోనే ప్రతాప్ రెడ్డి, అంతారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ మరియు తదితర కార్యాలయాల్లో ఆయా అధికారులు, ప్రజాప్రతినిధులు మొదట ప్రముఖుల చిత్రపటాలకు నివాళు లర్పించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముడిమ్యాల పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ గోనే ప్రతాప్ రెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేసిన అనంతరం మాట్లాడుతూ.. రాచరికపు వ్యవస్థ నుంచి ప్రజాపాలన కోసం ప్రాణాలకు తెగించి పోరిడిన అమరవీరులకు నివాళులర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు పారదర్శకమైన పాలన అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ముడిమ్యాల పీఏసీఎస్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆ పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎర్ర మల్లేష్, డైరెక్టర్లు పడల రాములు, బాలమ్మ, ప్రవీణ్ కుమార్ రెడ్డి, నరేందర్, శివరాజు, ఉపేందర్, రాఘవరెడ్డి, మాధవ రెడ్డి, మరియు మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, నాయకులు శ్రీనివాస్ గౌడ్, సత్యం గౌడ్, రమేష్ గౌడ్, సంఘ సిబ్బంది, రైతులు మరియు అంతారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ జుట్టు సుధాకర్, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఆర్ అంజయ్య గౌడ్, అంగన్వాడీ టీచర్ యాదమ్మ, ఆయా జంగమ్మ, ఆశావర్కర్ కరుణ శ్రీ, గ్రామ పంచాయతీ సిబ్బంది పద్మమ్మ, సాయమ్మ, రాములు, గ్రామస్తులు వెంకటస్వామి, బుచ్చయ్య, శ్రీశైలం, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులను ఆదుకున్న కాంగ్రెస్ నాయకులు

## - దుప్పట్లు ఆర్థిక సాయం పంపిణీ
## - రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో
## - మాజీ ఎంపిటిసి శ్రీనివాస్,బానోత్ టీక్యా నాయక్



నిజం చెబుతాం న్యూస్ సెప్టెంబర్ 17 తిరుమలాయపాలెం,,ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం ఏనుగుంట తండా గ్రామం మంత్రివర్యులు శ్రీనివాస్ రెడ్డి, ఆధ్వర్యం లో 5000 రూపాయలు ఆర్థిక సాయం ఏనుగుంట తండా కాంగ్రెస్ కార్యకర్తలు వరద బాధితులకు దుప్పట్ల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతండాలో వరద బాధితులకు ఆకాల వర్షాల వల్ల నష్టపోయిన 5000 రూపాయలు ఆర్థిక సాయం వారికి ప్రజల వద్దకు పాలన గత ప్రభుత్వం లాగా ప్రజలకు అందుబాటులో లేకుండా ప్రజా సమస్యలకు దూరంగా ఉండి పరిపాలించిన నాయకుల లాగా కాకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు తీసుకు వెళ్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని మా యందు దయవుంచి మాకు మంత్రివర్యులు ఆర్థిక సాయం చేశారని తెలుపుతూ ఈరోజు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహేష్, రవి నవీన్, శ్రీను శ్రీను మల్సూర్ రమేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# జాతీయ సమైక్యత దినం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, సెప్టెంబర్ 17 నిజం, న్యూస్ ప్రతినిధి: జాతీయ సమైక్యత దినం పురస్కరించుకొని జిల్లాల గూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహ స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడాన్ని నిరసిస్తూ చందన చెరువు కట్ట వద్ద ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహం పెట్టడం న్యాయమని ఆమె అన్నారు. సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహానికి బదులు రాజీవ్ గాంధీ విగ్రహాన్ని నెలకొల్పడం ఆమె తప్పు పట్టారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్లాల్ చౌహాన్ , డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి , టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మరచిన ప్రజా పాలన దినోత్సవం

మాడ్గుల సెప్టెంబర్ 17(నిజం చెపుతాం): తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే సెప్టెంబర్ 17 న, ప్రజా పాలన దినోత్సవమా?తెలంగాణ విమోచన దినోత్సవమా ?తెలంగాణ విలీన దినోత్సమా?రాష్ట్ర ప్రజలకు అర్థం కాక అయోమయానికి గురవుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినం నిర్వహించేది. ఈ ప్రభుత్వ హయాంలో అధికారులకు ప్రజాపాలన దినోత్సవం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినట్టు విశ్వసనీయ సమాచారం. ఏదేమైనాప్పటికీ మండలంలో మాత్రం తాహసిల్దార్ కార్యాలయం,మండల పరిషత్ కార్యాలయం,విద్యా వనరుల కేంద్రం వీటితో పాటు మండలంలోని కొన్ని ప్రభుత్వ కార్యాలయాల పైన మాత్రమే జాతీయ జెండాలను ఆవిష్కరించినట్టు కనబడుతున్నాయి. ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలో వీటితోపాటు కొన్ని శాఖల కార్యాలయాలపై జాతీయ జెండాలు ఎగురవేసిన దాఖలాలు లేవని మండలంలో ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17న జాతీయ జెండాలను ఎగురవేయని అధికారులపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటాదో వేచి చూడాల్సిందే.

# విశ్వకర్మ వేదిక ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు



భద్రాచలం సెప్టెంబర్ 17 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో విశ్వకర్మ వేదిక భద్రాచలం కమిటీ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతిని ఘనంగానిర్వహించారు. ముందుగా విశ్వకర్మచిత్రపటానికిపూలమాలవేసి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించి అనంతరం విశ్వకర్మ జెండానుతామరపల్లి చక్రపాణి చారి ఆవిష్కరించారుఅనంతరం మహాదేవ సత్యనారాయణ చారి విజ్జగిరి రామాచారి. తదితరులు మాట్లాడుతూ సృష్టికి మూలం విశ్వకర్మ అని అన్నారు. విశ్వకర్మ వారి ఐదుగురు కుమారులు ఐదువృత్తులుగా ఉండి సృష్టి నిర్మాణానికి మానవ మనుగడకు కావలసినటువంటి సంపను సృష్టించిన భగవంతుడు విశ్వకర్మ అని అన్నారు శ్రీ భగవాన్ విరాట్ విశ్వకర్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోమహి సాక్షి రామాచారి. ఆకోజు. సునీల్ కుమార్. చలపాక మధు. అనసూరి చలపతిరావు. మొబగాపు ఆనంద్ .వీరండి బ్రహ్మాచారి. తాతోలు దుర్గా చారి. పూసాల శ్రీనివాస్ చారి . దురిశెట్టి రామాచారి .రావులోజు రాజేశ్వర చారి. పొన్నాడ బ్రహ్మాచారి. గాళ్ళ బ్రహ్మాచారి. ఆకోజు పృథ్వి. బొల్లోజు జగన్మోహనా చారి మోబగాపు నవీన్. ఈశ్వర్. తిప్పర్తి అనిల్ చారి. పరంకుశం వినోద్ చారి. ఆలేటి మహేష్ చారి. పగడ సురేష్ చారి. కోటోజు రమేష్ చారి.కోకిరాల రవి కుమార్ తదితరులు ఉన్నారు.

# ప్రజా పాలన దినోత్సవం

## - ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరణ



భద్రాచలం సెప్టెంబర్ 17 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు. మాట్లాడుతూ ప్రజల వద్దకు పాలన గత ప్రభుత్వంలోప్రజలకుఅందుబాటులో లేకుండా ప్రజా సమస్యలకు దూరంగా ఉండి పరిపాలించిన నాయకుల లాగా కాకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు తీసుకు వెళ్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ని అభినందనలు తెలుపుతూ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలనాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, నర్రా రాము, చుక్కా సుధాకర్, మామిడి పుల్లారావు, భోగాల శ్రీనివాస్ రెడ్డి, భీమవరపు వెంకటరెడ్డి, చింతాడి రామకృష్ణ, చెగొండి శ్రీనివాస్,కాపుల శ్రీను, ఒగ్గె రమణ, రాయల శ్రీను,యూత్ నాయకులు గాడి విజయ్, మాచినేని భాను,పుల్లగిరి నాగేంద్ర, కల్లురి భాను, మహిళ నాయకురాలు, జాస్తి గంగాభారతీ, కెతినేని లలిత, మానే కమల, ఒగ్గె అనురాధ, శారద, రసూల్ బి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ చామంతుల కృష్ణ కుటుంబానికి చెక్కును అందజేసిన సీఎం రేవంత్ రెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ఈనెల 8వ తేదీన హైదరాబాద్ రవీంద్ర భారతి లో జరిగిన మరణించిన జర్నలిస్ట్ కుటుంబాలకు చెక్కులు పంపిణీ చేసిన కార్యక్రమంలో మణుగూరుకు చెందిన చామంచుల శారద కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం చెక్కును అందించిన సీఎం రేవంత్ రెడ్డి. ఇందుకు సహకరించిన ప్రజాజ్యోతి దినపత్రిక ప్రతినిధి మాచర్ల శ్రీనివాస్ కి, విజయం పత్రిక ఎడిటర్ అంజయ్య కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.